ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
8-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 66 పేజీలు: 12 వెల: 6.50

పెట్రో, డీజిల్‌పై రూ. 2 ఎక్సైజ్ సుంకం పెంపు

ట్రంప్ దారికొచ్చిన వియత్నాం, తైవాన్?

5లో

# అమరావతిలో మెగా మెడ్‌సిటీ


- కేన్సర్ రోగుల్లో మహిళలే అధికం
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి
- ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి
- వైద్యం, ఆరోగ్యంపై సిఎం చంద్రబాబు పవర్‌పాయింట్



సోమవారం వైద్యఆరోగ్యంపై మీడియాతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఏప్రిల్7,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో సిఎం మాట్లాడుతూ ఎపిలో వైద్యం, ఆరోగ్యంపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఎపిలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధుల వివరాలు వెల్లడించారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని.. మొత్తం 200 ఎకరాలు ఇందుకు అవసరం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది ఏర్పాటు చేస్తుందన్నారు. అమరావతిలోని హెల్త్ సిటీలో ఏర్పాటు చేస్తామన్నారు. అతి త్వరలో దీనిపైన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు.ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటుచేయబోతున్నామని చెప్పారు. 19,264 కోట్లు వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని.. ఆశించిన ఫలితాలు మాత్రం రావడం లేదన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని.. అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చెప్పారు.

అన్ని నియోజకవర్గాల్లో 100-300 పడకల ఆస్పత్రుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను పిపిపి విధానంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అవసరమైతే వయబిలిటి గ్యాప్ ఫండింగ్‌కూడాఇస్తాం. రాష్ట్రంలో ప్రభావితం చేస్తున్న 10ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అధికారులను నియమిస్తాం. ఇప్పటికే క్యాన్సర్‌కు డాక్టర్ నోరి దత్తాత్రేయుడును నియమించాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రపదేశ్ తమ ప్రభుత్వ లక్ష్యం. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు చేపట్టాలని భావిస్తున్నాం. కేంద్రం దేశ వ్యాప్తంగా 25 గ్లోబల్ మెడిసిటీలను పిపిపి విధానంలో చేపట్టాలని నిర్ణయించింది. మొత్తం 100 ఎకరాల్లో దీనిని నిర్మిస్తాం అని చంద్రబాబు అన్నారు. కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో డయాబెటీస్ ఎక్కువగా ఉందన్నారు. ప్రకాశం, కర్నూలు అనంతపురంలో రెస్పిరేటరి సంబంధిత వ్యాధులు వ్యాప్తి జరుగుతోందని సిఎం అన్నారు. ఎస్సీడీ సర్వే 2.0 జరిగిందని.. ఇప్పుడు 3.0 జరుగుతోందన్నారు. ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామన్నారు.8 లక్షల మంది బీపీ, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదన్నారు. షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తోందని తెలిపారు. ఆహారపు అలవాట్లవల్లే షుగర్ ఎక్కువగా వస్తోందన్నారు. ఆడవాళ్లలో గుండె సబంధిత వ్యాధులు తక్కువ వస్తున్నాయని తెలిపారు. క్యాన్సర్ విషయంలో ఆడవాళ్లుఎక్కువగా బాధపడుతున్నారన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు. లివర్ సంబంధిత వ్యాధులు మగవారికి ఎక్కువగా వస్తున్నాయని.. దీనికి కారణం లిక్కర్ అనిఅన్నారు. న్యూరలాజికల్ ఇష్యూలు మిడిల్ ఏజ్‌లో ఎక్కువ వస్తున్నాయని చెప్పారు. మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ అని.. ఆడవాళ్లకు ఎక్కువన్నారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటున్నారన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ >>2



సోమవారం యర్రబాలెంలో పట్టాలు అందజేస్తున్న మంత్రి లోకేష్

## అభివృద్ధికి చిరునామాగా 'మంగళగిరి'

### నా పరువును నిలిపిన మీకోసం అహర్నిశలు శ్రమిస్తా: మంత్రి లోకేష్

**మంగళగిరి,ఏప్రిల్7,ప్రభాతవార్త :** భారతదేశంలోనే మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా, మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరి సహకారం కావాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో సోమవారం మధ్యాహ్నం తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం >>2

## కుక్కదాడిలో మృతుని కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు నగరంలో వీధి కుక్క దాడిలో మృతి చెందిన నాలుగేళ్ల బాలుడు కె ఇజక్ కుటుంబానికి సిఎం చంద్రబాబు నాయుడు రూ.5 లక్షల పరిహారం ప్రకటిం చారు. సిఎం ఆదేశాలతో బాలుడి కుటుంబానికి సోమవారం పరిహారం అందించారు. బాలుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కల సంతాన నియంత్రణ కోసం 4 నెలల్లో స్టెరిలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3.43 లక్షల వీధి కుక్కలు ఉండగా, అందులో 2.03 లక్షల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తయిందని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. వీధికుక్కల సంఖ్య పెరగకుండా అదుపు చేసేందుకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల ఖాళీల భర్తీని తక్షణం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

# ఆక్వారంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం

### అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి

### వ్యవసాయ మత్స్యశాఖల మంత్రి అచ్చన్నాయుడు





సోమవారం రైతులు, ఆక్వారంగ నిపుణులు, మత్స్యశాఖ సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశుసంరక్షణ, డెయిరీ డెవలప్ మెంట్, ఫిషరీస్ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. అమెరికా దిగుమతి సుంకాలను పెంచిన నేపథ్యంలో రైతులు, ఆక్వారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణ రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కేవలం విదేశీ ఎగుమతులపైనే ఆధారపడకుండా, స్వదేశీ వినియోగం పెంచేలా పౌల్ట్రీలో నెక్ తరహాలో ఆక్వా రంగంలోనూ రొయ్యి ఉత్పత్తుదారులతో ఓ కమిటీ వేసేందుకు ఆలోచన చేస్తున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అమెరికా సుంకాల కారణంగా తీవ్ర భయాందోళనలు చెందుతున్న ఆక్వా రైతులు ఎగుమతిదారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇతరమార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతోపాటు, ఎక్కువ మంది ఆధారపడిన ఈ రంగానికి అండగా నిలుస్తామన్నారు. ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచేందుకు వీలుగా ఇప్పటికే విద్యుత్తు సబ్సిడీ ప్రకటించిందని, ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50 పైసలకే అందించనున్నట్లు తెలిపారు. ఆక్వా రైతులు ప్రభుత్వం ద్వారా ఎలాంటి ప్రయోజనం పొందాలన్నా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే నిబంధన విధించిందని తెలిపారు. జోన్ నాన్ జోన్ అనే తేడా లేకుండా రిజిస్ట్రేషన్‌లు చేయనున్నట్లు వివరించారు. దాణా ధర తగ్గింపు విషయంలోనూ తయారీదారులతో చర్చిస్తున్నామన్నారు. అమెరికా విధించిన సుంకాల ఉపద్రవాన్ని అవకాశంగా మలచుకుని ఎవరికీ ఎలాంటి నష్టం లేకుండా పరస్పర సహకారంతో ముందుకు వెళ్తామని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్యానికి రొయ్యల వల్ల కలిగే మేలు గురించి విస్తృతంగా ప్రచారం చేయడంతోపాటు ప్రతి ఒక్కరూ రొయ్యల వినియోగం పెంచేలా చేస్తే ఎగుమతులపై ఆధారపడాల్సిన అవసరం రాదన్నారు.

రాష్ట్రంలోని ఎగుమతిదారులు ఇతర రాష్ట్రాల అసోయేషన్ ప్రతినిధులతో కలిసి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని తెలిపారు.మత్స్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ క్రైసిస్ ను ఆపర్చునిటీగా మార్చుకున్నప్పుడే జీవితంలో ఉన్నతంగా రాణించగలమని, అలాగే అమెరికా విధించిన సుంకాల విధింపు అనే క్రైసిస్ ను తట్టుకుని నిలబడటానికి దేశీయ వినియోగం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ రొయ్యల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందని, ప్రోటీన్ ఫుడ్ ఆరోగ్యానికి మంచి చేస్తుందని, ఈ విషయంపై వినియోగదారుల్లో అవగాహన కల్పిస్తే రొయ్య దేశీయ వినియోగం పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆక్వా రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ అని ఈ రంగాన్ని ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్రవర్మ రాజు మాట్లాడుతూ ప్రాసెసింగ్, ఎక్స్‌ఫోర్ట్ వ్యాపారులు, హెచరీస్, ఫీడ్ వ్యాపారులు ఫండ్ ఏర్పాటు చేసుకుని ఎన్ఈసిసి వలే ఎన్‌పిసిసి ఏర్పాటు చేయడంవల్ల భవిష్యత్ బాగుందన్నారు. రొయ్యలు తినటం వలన కలిగే లాభాలు నిపుణులు, వైద్యుల అభిప్రాయాలను సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారుఅమెరికా తీరుతో ఆక్వారంగం కుదేలయ్యిందని, రైతులు, వ్యాపారులు ఈ నాలుగు రోజుల్లోనే వందల కోట్లు నష్టపోయారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ ఉపద్రవం నుంచి బయటపడే మార్గాలను ప్రభుత్వం కల్పించాలని పలువురు రైతులు కోరారు.

## రాష్ట్ర జిఎస్‌డిపి వృద్ధిరేటు 17.11%

### రాష్ట్ర గణాంకాలు విడుదల చేసిన సర్కారు

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఆర్థిక అంచనాలను, జిఎస్‌డిపి గణాంకాలు ప్రభుత్వం ప్రకటించింది.రాష్ట్రంలో వృద్ధి రేటు పెంచే దిశలో ఈ అంచనాలు రూపొందించారు. అంచనాలకు అనుగుణంగా కార్యచరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, అనుబంధ రంగాల ఆదాయం రూ.6,02,728 కోట్లుగా అంచనా వేశారు. ఇది మొత్తం జిఎస్‌డిపిలో 35.19 శాతంగా ఉంది. పరిశ్రమల రంగానికి వచ్చేసరికి ఆదాయం రూ.3,99,358 కోట్లు (23.32), సేవల రంగానికి రూ. 7,10,714 కోట్లు (41.49 ) ఆదాయం అంచనా వేయగా... మొత్తం జిఎస్‌డిపి రూ. 18,65,704 కోట్లు ఆర్జించే అవకాశం ఉంది. ఈ ఏడాదికి జిఎస్‌డిపి వృద్ధి రేటు 17.11 శాతం సాధించాలనేది లక్ష్యం.. తలసరి ఆదాయంలో 16.81శాతం వృద్ధి సాధించి రూ.3,47,871కు చేరుకోవాలని అంచనా వేశారు. 2028-29 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, అనుబంధ రంగాల ఆదాయం రూ. 8,91,331 కోట్లుగా అంచనా వేశారు. ఇది మొత్తం జిఎస్‌డిపిలో 33.09 శాతంగా ఉంది. >>2





## వారంలోనే 18వేల మందికిపైగా అరెస్టు

### అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపిస్తున్న సౌదీ

**దుబాయి, ఏప్రిల్ 7:** సౌదీ అరేబియా ప్రభుత్వం అక్రమ వలసదారులపై కొరడాఝుళిపించింది. వారంరోజుల్లోనే సుమారు 18,407మంది అక్రమ వసలదారులను అరెస్టుచేసింది. వీరంతా రెసిడెన్సీ లేబర్ సరిహద్దు భద్రతా నియమాలను ఉల్లంఘించినట్లు అక్కడిప్రభుత్వం పేర్కొంది. మార్చి 27నుంచి ఏప్రిల్ రెండు వరకూ పలు ప్రభుత్వ ఏజెన్సీలు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో వీరిని అదుపులోని తీసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా నివాసం ఉంటున్నారు. సరిహద్దులు దాటి దేశంలోకి చొరబడిన వారిని టార్గెట్‌చేసి ఈ కార్యక్రమం చేపట్టారు. వీరిలో 12,995 మంది అకనకడి నివాస చట్టాలను, 3512 మంది సరిహద్దు భద్రతా చట్టాలను 1900మంది కార్మిక చట్టాలను ఉల్లంఘించినట్లు ఇంటీరియర్ మినిస్ట్రీ వెల్లడించింది. అరెస్టు అయిన వారిలో అత్యధికంగా 66శాతం మంది ఇథోపియానుంచి వచ్చారు. ఆ తర్వాత 28శాతంమంది యెమెన్ వాసులు అనితేల్చారు. నిబంధనలు ఉల్లంఘించిన మొత్తం 27,288 మందిపై ఆయా దేశాల దౌత్య కార్యాలయాలకు సమాచారం అందించారు. వీరిలో 7523 మందిని నేరుగా డిపోర్టు చేసారు. ఇక అక్రమ వలసదారులకు సాయం చేసేవారిపైనా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కోవలోనే 21 మందిని అరెస్టుచేసారు. వీరు ఆశ్రయం కల్పించడం, రవాణాకు సహకరించడం వంటివిచేసారు. అక్రమ వలసదారులకు ఎవరుసాయంచేసినా 15 ఏళ్ల జైలు మిలియన్‌సౌదీ రియాల్స్ జరిమానా, ఆస్తులు, వాహనాలు సీజ్ ఎదుర్కొనాల్సి ఉంటుందని వెల్లడించింది.

# 54 మంది న్యాయమూర్తుల బదలీ

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలలో 54 మంది జిల్లా జడ్జిలను అదుపు జిల్లా జడ్జిలను బదలీజేస్తూ రాష్ట్ర హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ బదలీలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రర్ విజిలెన్స్ సోమవారం రాష్ట్రంలోని జిల్లాలకు విడుదల చేసారు. బదలీ అయిన న్యాయమూర్తులు ఏప్రిల్ 21 తేదీ లోపు చార్జ్ తీసుకోవాలని తీసుకోవాలని ఆదేశాలలో వివరించారు.కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికను చిత్తూరు జిల్లా జడ్జిగా బదలీ చేశారు. మచిలీపట్నం మొదటి అదనపు జిల్లా చిన్నంశెట్టి రాజును విశాఖపట్నం జిల్లా జడ్జిగా బదలీ చేశారు. మచిలీపట్నం ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి ఎస్. చిన్న బాబును అనంతపురం పోక్సో కోర్టుకు బదలీ చేశారు. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా ఉన్న ఎం.భబితను విజయనగరం జిల్లా జడ్జిగా బదలీ చేశారు. అనంతపురం జిల్లా జి.శ్రీనివాసును నెల్లూరు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. అనంతపురం పోక్సో కోర్టు జడ్జి టి. రాజ్యలక్ష్మిని ఒంగోలు మొదటి అదనపు జిల్లా జడ్జిగా బదలీ చేశారు. చిత్తూరు జిల్లా జడ్జి ఇ. భీమారావును అనంతపురం జిల్లా జడ్జిగా బదలీ చేశారు. చిత్తూరు పోక్సోకోర్టు ఎన్.శాంతిని కడప ఆరవ అదనపు జిల్లా బదలీ చేశారు. రాజమండ్రి ఐదవ అదనపు జిల్లా డి.విజయ్ గౌతమను విశాఖపట్నం 12వ అదనపు జిల్లా జడ్జిగా బదలీ చేశారు.

పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి ఎం. వాసంతిని పశ్చిమగోదావరి జిల్లా నర్సాపూర్ పదవ అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. కాకినాడ జిల్లా మూడవ అదనపు జడ్జి వి కమలాదేవిని కర్నూలు మొదటి జిల్లా జడ్జిగా బదలీ చేశారు. తూర్పుగోదావరి జిల్లా అమలాపురం రెండవ వాదనపు జిల్లా జడ్జి వి. నరేష్‌ను అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జిగా బదలీ చేశారు. అనకాపల్లి పదవ అదనపు జిల్లాజడ్జి ఎన్. శ్రీవిద్యను కర్నూలు ఎసిబి కోర్టు జిల్లా జడ్జిగా బదలీ చేశారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడ 6 వ అదనపు జిల్లా నికిత ఆర్ ఓరను నెల్లూరు 6వ అదనపు జిల్లా జడ్జిగా ఫ్యామిలీ కోర్టుకు బదలీ చేశారు. గుంటూరు పోక్సో కోర్ట్ న్యాయమూర్తి ఏ అనితను విజయవాడ ఎంపీ ఎమ్మెల్యేలను విచారణ చేసే కోర్టుకు ప్రత్యేక నియమించారు. ప్రస్తుతం ఆ పోస్టులో ఉన్న ఎస్ శ్రీదేవిని ఏలూరు జిల్లా జడ్జిగా బదలీ చేశారు. కడప ఆరవ అదనపు జిల్లా జడ్జి షేక్ ఇంతియాజ్ అహ్మద్‌ను విజయవాడ 14 వ జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. విశాఖపట్నం జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్‌ను విశాఖపట్నంలో వ్యాట్ టాక్స్ అప్పలెట్ ట్రిబ్యునల్ జడ్జిగా బదలీ చేశారు.

విశాఖపట్నం జిల్లా వ్యాట్ కోర్ట్ అప్పలెట్ జడ్జిగా ఉన్న జి గోపిని కృష్ణాజిల్లా జడ్జిగా బదిలీ చేశారు. మచిలీపట్నం ఎస్సీ ఎస్టి కేసులు విచారించే పదవ అదనపు జిల్లా జడ్జి ఎస్.చిన్న బాబును అనంతపురం పోక్సో కోర్టు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. కృష్ణా జిల్లా విజయవాడ 12వ అదనపు జిల్లా జడ్జి పి. భాస్కరరావును తూర్పుగోదావరి జిల్లా ఏలూరు మొదటి అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. విజయవాడ 14వ అదనపు జిల్లాజడ్జి యు ఇందిరా ప్రియదర్శిని ఏలూరు ల్యాండ్ రిఫార్మ్స్ అప్పలేట్ మరియు రెండవ అదనపు జిల్లాగా బదిలీ చేశారు. విజయవాడ 7వ అదనపు జిల్లా జడ్జి ఎస్. నాగేశ్వరరావును విశాఖపట్నంలో ఖాళీగా ఉన్న ఇండస్ట్రియల్ ట్రిపునల్ చైర్మన్‌గా >>2



## నేడు పాపిరెడ్డి పల్లికి వైఎస్ జగన్

### బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో రాక

### హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్

**అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి నేత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రాతినిధ్యం వహిస్తున్న రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామానికి వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం వస్తున్నారు. ఉదయం 9 గంటలకు బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చేరుకుని అక్కడి నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాపిరెడ్డిపల్లికి రోడ్డు మార్గాన వెళ్లనున్నారు. పాపిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల ఎంపిపి ఎన్నికల సమయంలో హత్యకు గురైన వైసిపి కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించనున్నారు.

లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిం చిన తర్వాత అక్కడే మీడియాతో జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల ఎంపిపి ఎన్నికలు జరిగాయి. చనిపోయిన ఎంపిపిల స్థానంలో వివిధ కారణాలవల్ల ఎంపిపి పోస్టులకు ఎన్నికలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాప్తాడు నియోజకవర్గం రామగిరి ఎంపిపి ఎన్నిక కోరం లేక వాయిదా పడింది. రెండు సార్లు ఎన్నికలు నిర్వహించిన అందరు సభ్యులు హాజరు కాకపోవడంతో ఇప్పటికీ ఎన్నికలు పూర్తిగా వాయిదా పడ్డాయి. రామగిరి మండలంలో 8 ఎంపిటిసిలకు గాను 7 మంది వైసిపి వారు ఎన్నిక కాగా ఒకరు టిడిపి వారు ఎన్నికయ్యారు. ఎంపిపి ఎన్నిక సమయంలో వైసిపి వారు క్యాంపు రాజకీయాలు నిర్వహించాల్సి వచ్చింది. ఎన్నిక రోజు, ముందు రోజు టిడిపి, వైసిపి వర్గాల మధ్య గొడవలు, వాహనాల ధ్వంసం జరిగాయి. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి వైసిపి ఎంపిటిసిలను అడ్డుకున్నారని పోలీసులే వీడియో కాల్స్ ద్వారా వైసిపి ఎంపిటిసిలతో మాట్లాడించి బెదిరింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. వైసిపి ఎంపిటిసిలను క్యాంపుకు తీసుకెళ్లిన పాపిరెడ్డిపల్లిలోని ఓ వైసిపి నాయకుని ఇంటిపై టిడిపి వారు రెండు రోజులురాళ్లు, కర్రలతోదాడి చేశారని, ఆ సమయంలో అడ్డు చెప్పాడన్న కారణంతో వైసిపి కార్యకర్త కురుబ లింగమయ్యను టిడిపి వారు హత్య చేశారని, మాజీఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చెబుతున్నారు. అయితే ఇది క్షణికావేశంతో అనుకోని హత్య అని ఇది రాజకీయాలతో సంబంధం లేదని, ఎమ్మెల్యే పరిటాల సునీత చెబుతున్నారు.

ఈ పరిస్థితుల్లో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సారి ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు వస్తుండటం పాపిరెడ్డిపల్లిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడం రాజకీయాలు వేడెక్కాయి. వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలసీల రఘురామ్, రాయలసీమ వైసిపి కోఆర్డినేటర్ వేంపల్లి సతీష్‌రెడ్డి తదితర వైసిపి నేతలు జగన్ పర్యటనకు సంబంధించి హెలీప్యాడ్ ఏర్పాట్లను సోమవారం >>2

# దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం!

### నాలుగు రోజులపాటు ఒక మోస్తరు వర్షాలు

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ బంగాళాఖాతంలో ఉపరితర ఆవర్తనం ప్రభావంతో మంగళవారం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. ఇది తీరానికి సమాంతరంగా కదులుతూ బంగ్లాదేశ్ లేదా మయన్మార్ వైపు పయనిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావం రాష్ట్రంపై పెద్దగా ఉండకపోవచ్చుని, అల్పపీడనం ఏర్పడిన తర్వాత దీనిపై స్పష్టత వస్తుందని చెబుతున్నారు. రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎమ్‌డి. తెలిపింది. మంగల రాయలసీమలో 40 నుంచి 42 డిగ్రీలు, ఉత్తరాంధ్రలో 39 నుంచి 41 డిగ్రీలవరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నట్లు విపత్త నిర్వహణ సంస్థ వెల్లడించింది.ఏప్రిల్ నుంచి జూన్ వరకు రాష్ట్రంలో అనంతపురం, వైఎస్సార్ మినహా మిగిలిన అన్ని జిల్లాల్లోనూ వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని సీజనల్ అవుట్‌లుక్‌లో ఐఎండి ప్రకటించింది. ప్రస్తుత వేసవిలో ఏప్రిల్‌జూన్ మధ్య ఎండలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ విభాగం (ఐఎండి) అంచనా వేస్తోంది. మధ్య, తూర్పు ప్రాంతాల్లో, వాయవ్య రాష్ట్రాల్లో ఎక్కువరోజులు వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఎక్కువ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లో స్వాగతం పలుకుతున్న ఆదేశ ప్రతినిధులు

## పోటాపోటీ మ్యాచ్‌లో
# ఆర్సీబీదే విజయం

### 12పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

**ముంబయి, ఏప్రిల్ 7:** ఐపిఎల్ 2025 సీజన్‌లో పోటాపోటీగా జరిగిన 20వ మ్యాచ్‌లో గెలుస్తారనుకున్న ముంబయి ఇండియన్స్‌పై ఆర్సీబీ 12 పరుగుల తేడాతో గెలిచింది.సోమవారం వాంఖడేస్టేడియంలో ముంబయి ఇండియన్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుమధ్య జరిగిన మ్యాచ్‌లో 222 పరుగుల లక్ష్యాన్ని ముంబయి ఇండియన్స్ ఛేదించలేకపోయింది. 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 209 పరుగులుమాత్రమే ఛేదించింది. దీంతో 12 పరుగుల తేడాతోముంబయి ఇండియన్స్ ఓటమి చవిచూసింది. మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబయి కెప్టెన్ హార్ధిక్ ఆర్సీబీని బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. దేవ్‌దత్‌పడిక్కల్ (22 బంతుల్లో 37 పరుగులు) విరాట్‌కోహ్లీ 42 బంతుల్లో 67 పరుగులు, కెప్టెన్‌రజత్‌పటీదార్ 32 బంతుల్లో 64 పరుగులు, జితేశ్‌శర్మ 19 బంతుల్లో 40 పరుగులుచేయడంతో ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 221 పరుగులు స్కోరుచేసింది. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో ట్రెంట్‌బౌల్ట్ రెండు, హార్ధిక్ పాండ్యా 2, విగ్నేష్ పథుర్ ఒక వికెట్‌తీసారు. తర్వాత భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబయి ఇండియన్స్ ధాటిగా ఇన్నింగ్స్ ప్రారంభించింది. ఉన్నంతసేపు అలరించిన రోహిత్‌శర్మ తొమ్మిది బంతుల్లో రెండుఫోర్లు ఒకసిక్స్‌తో 17 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. విల్‌జాక్స్ 18 బంతుల్లో 22 పరుగులు, సూర్యకుమార్ యాదవ్ 26 బంతుల్లో 28 పరుగులుచేసినా తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. దీనితో ముంబయి పరుగులు పెంచడంలో ఇబ్బందులు పడింది. ఈదశలో తిలక్‌వర్మ 29 బంతుల్లో 56 పరుగులు, హార్ధిక్‌పాండ్యా 15 బంతుల్లో 42 పరుగులు మ్యాచ్‌ను మలుపు తిప్పారు. మ్యాచ్‌ను చివరి ఓవర్‌వరకూ తీసుకెళ్లారు. చివరి రెండు ఓవర్లలో 28 పరుగులు అవసరమైన దశలో హేజిల్‌వుడ్ అదరగొట్టాడు. 19వ ఓవర్‌లో హార్ధిక్ పాండ్యానౌట్‌చేయడంతోపాటు 9 పరుగులుమాత్రమేఇచ్చాడు. చివరి ఓవర్‌లో కృనాల్‌పాండ్యా మూడు వికెట్లు తీసి ఆరు పరుగులుమాత్రమేచేసాడు. దీనితో ఆర్సీబీ 12 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నీలో మూడో విజయం రాబట్టింది.

### క్షమించాలి అబ్బాయిలూ మీకు
# సాయం చేయలేకపోతున్నా

### 'ఎక్స్'లో మంత్రి లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** గంజాయి, మద్యం మత్తులో అసాంఘిక కార్యకలాపాలకు దిగే ఆకతాయిల ఆట కట్టించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు డ్రోనులు వినియోగిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న యువకులను డ్రోన్ ద్వారా గుర్తించి కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వీడియోను పోలీసులు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆపోస్ట్‌ను మంత్రి లోకేశ్ రీపోస్ట్ చేస్తూ ఆసక్తికర కామెంట్స్ జత చేశారు. 'క్షమించాలి. అబ్బాయిలు,నేను మీకు ఏమీ సహాయం చేయలేకపోతున్నా'నంటూ ఆయన తన వ్యాఖ్యానంలో పేర్కొన్నారు. ఇటీవల గుడివాడ పరిధిలోని ఓ ఇంజినీరింగ్ కళాశాల వెనక మద్యం సేవిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు గుర్తించారు. బహిరంగ ప్రదేశంలో లిక్కర్ సేవిస్తున్నారంటూ వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. యువకులు మద్యం తాగుతున్న దృశ్యాలను కృష్ణా పోలీసులు డ్రోన్ ద్వారా చిత్రీకరించారు. ఆ వీడియోకి మన్మథుడు సినిమాలోని బ్యాగ్రౌండ్ మ్యూజిక్ జోడించి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దానిపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ రీపోస్ట్ చేశారు. 'సారీ గాయ్స్ నేను మీకు ఎలాంటి హెల్ప్ చేయలేకపోతున్నా. ఎందుకంటే ఎపి పోలీసులు వారి విధులు నిర్వర్తిస్తున్నారు' అని మంత్రి తెలిపారు. ఎపిలో డ్రోన్లు ఎక్కడ కనిపించిన మందుబాబులు పరుగులు తీస్తున్నారు. వాటి కంటపడకుండా వాగులు, వంకలు, ఏటి గట్లు, రైల్వే ట్రాక్ లపై మత్తుదిగేదాక పరుగెత్తుతున్నారు. ఇంతకి డ్రోన్లంటే మందుబాబులకు ఎందుకు అంత భయం అనుకుంటున్నారా? రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నేరాల నియంత్రణతో పాటు గంజాయి, మాదక ద్రవ్యాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటిని నివారించేం దుకు వీటిని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చింది. దీంతో పోలీసులు సైతం డ్రోన్ల పర్యవేక్షణతో శివారు ప్రాంతాల్లో గాలిస్తున్నారు.ఈ క్రమంలోనే కృష్ణా జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణకు పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు.

# అనుమానంతో భార్య హత్య

### జగ్గయ్యపేట మండలం తిరుమలగిరిలో దారుణం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ప్రేమించుకున్నారు. పెళ్ళిచేసుకున్నారు. పన్నెండేండ్లుగా కలిసి కాపురం చేస్తున్నారు. భార్యపై అనుమానం కలిగి ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. మూడు నెలల తర్వాత వచ్చాడు. తెల్లవారుఝామున రోకలిబండతో నిద్రిస్తున్న భార్యపై దాడిచేశాడు. అంతే ఏమి జరుగుతుందో గ్రహించేలోపు రక్తసిక్తమై ప్రాణంవిడిచింది. ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేటమండలం తిరుమల గిరిలో ఈ దారుణంజరిగింది. ఆంధ్రాకు సరిహద్దులోగల తెలంగాణాలోని మధిర సమీపంలోగల ఒక పల్లెలో మురళీకృష్ణ ఎలక్ట్రీషియన్‌గా జీవిస్తున్నాడు. సమీప బంధువులు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తిరుమలగిరిలో ఉండటంతో అప్పుడప్పుడు వస్తున్న మురళీకృష్ణకు ఆ గ్రామంలోని మంగమ్మ పరిచయం అయ్యింది. అప్పటికే ఇరువురికి పెళ్లి కాగా ఇద్దరూ రెండో పెళ్లి చేసుకున్నారు. మంగమ్మకు ఇరువురు కుమారులు ఉన్నారు. వీరి కాపురం 12 సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఈనేపథ్యంలో భార్య ప్రవర్తనపై మురళీకృష్ణకు అనుమానం కలి గింది. తరచూ గొడవలు పడుతున్నారు. ఇంటిలో చెప్పకుండా మూడు నెలల క్రితం మురళీకృష్ణ ఎటో వెళ్లిపోయాడు. ఐదు రోజుల క్రితం తిరిగి వచ్చాడు. సోమవారం తెల్లవారుఝామున రోకలిబండతో భార్యపై దాడిచేసి తలపై బలంగా కొట్టటంతో ఆమె అక్కడికక్కడే మంచంలో మృతి చెందింది. నందిగామ ఎసిపి తిలక్ పర్యవేక్షణలో సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చిల్లకల్లు ఎస్ఐ టి సూర్య శ్రీనివాస్ కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.




బీహార్ బెగుసరాయ్ జిల్లాలో జరిగిన ఎన్ఎస్‌యుఐ ర్యాలీలో పాల్గొన్న ఎంపి రాహుల్ గాంధీ

# చిరునామాగా 'మంగళగిరి'

>>ప్రజలకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... నివసిస్తున్న ప్రాంతంలోనే పట్టాలు ఇవ్వాలన్నది దశాబ్దాలుగా మీ అందరి కల,ఇవన్నీ చూసి మీకు పట్టాలిప్పిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాఅన్నారు.ఇక్కడ మూడురకాల భూములున్నాయి. తొలివిడతలో 3వేలమంది పట్టాలిస్తున్నామని, 2వ విడతలో ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివసించేవారికి పట్టాలిస్తామన్నారు.అలాగే అటవీ, ఇరిగేషన్ భూములకు కొంత టైం పడుతుందన్నారు. 3వవిడతలో పట్టాలు అందజేస్తాం. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే గౌరవంగా మీకు ఇంటిపట్టాలు అందజేస్తున్నా మన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 3వేలమందికి బట్టలుపెట్టి మరీ పట్టాలను అయిదురోజులపాటు నిలబడి ఇస్తున్నా, అది మీపై నాకున్న చిత్తశుద్ధి, కమిట్ మెంట్ అని చెప్పారు.

**ఆ నిర్ణయమే నా జీవితాన్ని మార్చేసింది..**

ఒక నిర్ణయం జీవితాన్ని మార్చేస్తుందని పెద్దలు అంటారు, నా జీవితాన్ని కూడా ఒక నిర్ణయం మార్చేసింది. ఆ నిర్ణయమే మంగళగిరిలో పోటీచేయడం. 2019 ఎన్నికల్లో 21రోజుల ముందు టిడిపి అభ్యర్థిగా మీ ముందునిలబడ్డా... ఒకరినొకరు అర్థం చేసుకునేలోపే ఎన్నికలైపోయాయి, 5300 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యా... మొదటిరోజు బాధ కలిగింది. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది. మంగళగిరి ప్రజలకు సేవచేయాలి, మంగళగిరి ప్రజల మనసు గెల్చుకోవాలన్న లక్ష్యంతో ఆనాటి నుంచి పనిచేశా, మంగళగిరి లో 26 సంక్షేమ కార్యక్రమాలు చేశానన్నారు.

**భారీ మెజారిటీ వల్లే చర్చ లేకుండా ఆమోదం..**

రచ్చబండలో మీ అందరికీ చెప్పా, నేను ఓడిపోయిన సంఖ్యలో పదిరెట్ల మెజారిటీ 53వేలతో గెలిపించండి, మీ కోసం పోరాడతాను, మీరిచ్చే మెజారిటీ కొండంత బలం ఇస్తుందని చెప్పా. మంగళగిరి అభివృద్ధి కోసం బాబు, పవనన్న తో పోరాడతానని హామీ ఇచ్చా. భారీ మెజారిటీతో గెలిపించబట్టే ఈరోజు నేను తీసుకెళ్లే ప్రతిపాదనలకు ఎటువంటి చర్చలేకుండా ఆమోదం తెలుపుతున్నారు. 2వ కేబినెట్ మీటింగ్ లోనే వందపడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి అప్రూవల్ వచ్చింది, ఈనెల 13వతేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు.

**నెం.1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలి..**

స్వచ్ఛ మంగళగిరి పేరుతో కార్యక్రమం చేపట్టాం. ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు ప్రతిగడపకు వచ్చి చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఎంటిఎంసి పరిధిలో వెయ్యిటన్నుల చెత్త బయటకువచ్చింది. చెత్త రోడ్లపై వేయొద్దని ప్రజలను కోరుతున్నా. స్వచ్ఛతలో మంగళగిరి నెం.1 కావాలి. ఒక ఏడాది ఓపికపడతా., ఆ తర్వాత నేను చెత్తవేసినవారిని ఇంటికివెళ్లి చెత్తఎత్తుతా. అన్నిరంగాల్లో మంగళగిరిని నెం.1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలి. మీకోసం అహర్నిశలు కష్టపడతా, ఆదర్శంగా తీర్చిదిద్దుతా. నా గౌరవం నిలబెట్టారు, పరువు కాపాడారు. అందుకే మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా, మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# 54 మంది న్యాయమూర్తుల బదలీ

>> లేబర్ కోర్టుకు నియమించారు. విజయవాడ ఐదవ అదరపు జిల్లా జడ్జి పి. రాజ రామ్ ని విశాఖపట్నం ఫ్యామిలీ కోర్టు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. కర్నూలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి జి. భూపాల్ రెడ్డి ని విజయవాడ ఎసిబి కోర్టుకు బదలీ చేశారు. విజయవాడ ఎసిబి కోర్టు జిల్లా జడ్జి బి.సత్య వెంకట హిమబిందును అమరావతి రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా బదలీ చేశారు. కర్నూలు జిల్లా నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి పి వాసును కర్నూలు ఎస్సీ ఎస్టీ కేసులువిచారించే ఆరోఅదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. కర్నూలు ఎస్సీఎస్టీ కేసు విచారించే ఆరో అదనపు జిల్లా పి. పాండురంగా రెడ్డిని కృష్ణాజిల్లా 10వ అదనపు జిల్లా జడ్జిగా మచిలీపట్నం బదలీ చేశారు. నెల్లూరు జిల్లా జడ్జి సి. యామినీని కడప జిల్లా బదలీ చేశారు. కడప జిల్లా జడ్జి జి. శ్రీదేవిని అనంతపురం ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ లేబర్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా ఆరోఅదనపు జిల్లా జడ్జి కె వెంకట నాగ పవన్‌ను నెల్లూరు జిల్లా గూడూరులో అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా గూడూరులోని ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగంను గుంటూరు పోక్సో జడ్జిగా బదిలీ చేశారు. ఒంగోలు మొదటి అదనపు జిల్లా జడ్జ్ దోవారి అమ్మనరాజాను కర్నూలు 2వ జిల్లా జడ్జిగా నంద్యాల బదిలీ చేశారు విశాఖపట్నం ఫ్యామిలీ కోర్టు జడ్జ్ కే వాణిశ్రీ ని ఏలూరు మోక్షకోర్టు జడ్జిగా బదిలీది చేశారు విశాఖపట్నం 12 జిల్లా పి గోవర్ధన్ ను కాకినాడ ఆరో వాదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు.

విశాఖపట్నం మోక్షకోర్టు జడ్జి అన్నా నిధిని కాకినాడ రెండో వాదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు విజయనగరం జిల్లా జడ్జి బి సాయి కళ్యాణ్ చక్రవర్తిని గుంటూరు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు ఏలూరు బాక్సా కోడ్ జడ్జ్ ఎస్ ఉమా సునందను రాజమండ్రి ఎస్సీ ఎస్టీ కేసు విచారించే పదవ జిల్లా అధ్యక్షుడిగా బదిలీ చేశారు రాజమండ్రి ఎస్సీ ఎస్టీ కేసు విచారించే పదవ వదనపు జిల్లా శ్రీలతను ఖాళీగా ఉన్నావ్ చిత్తూరు జిల్లా మదనపల్లి 7 అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు ఏలూరు ల్యాండ్ రిఫార్మ్స్ అప్లోడ్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా ఉన్న పి. మంగ కుమారిని విశాఖపట్నం మోక్ష కోర్టు జడ్జిగా బదిలీ చేశారు ఏలూరు ఐదవ అదనపు జిల్లా జడ్జిజి రాజేశ్వరుని విజయవాడ ఐదవ జిల్లా బదిలీ చేశారు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పదవ జిల్లా పి విజయ దుర్గను ఖాళీగా ఉన్న విశాఖపట్నం సిబిఐ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు ప్రకాశం జిల్లా ఒంగోలు మూడో అదనపు జిల్లా జడ్జి బి.రాములను గుంటూరు ఇండస్ట్రియల్ క్రిమినల్ చైర్మన్‌గా బదిలీ చేశారు గుంటూరు ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ చైర్మన్ డి తిరుమలరావును శ్రీకాకుళం జిల్లా లక్ష్మీపేట ఐదవ అదోక జిల్లా జడ్జిగా బదిలీ చేశారు కృష్ణాజిల్లా విజయవాడ కోపరేటివ్ ట్రిబ్యునల్ చైర్మన్ టి వెంకటేశ్వర్లను విజయవాడ 4వ వదినకు జిల్లా జడ్జిగా ఫ్యామిలీ కోర్టుకు బదిలీ చేశారు విజయవాడ 4వ అదనపు జిల్లా జడ్జి కే సునీతను విజయవాడ కోపరేటివ్ ట్రిబ్యునల్ చైర్మన్గా బదిలీ చేశారు అనంతపురంజిల్లా గూటిలోని ఆరవదనపు జిల్లా జడ్జ్ఎం శ్రీహరిని తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం 12వ అదనపుజిల్లా జడ్జిగా బదలీ చేశారు అనంతపురం నాలుగవ అదనపు జిల్లా అధ్యక్షుడు ఎం శోభారాణిని ఖాళీగా ఉన్న కర్నూలు సిబిఐ కోర్టుకు బదిలీ చేశారు చిత్తూరు జిల్లా మదనపల్లి జిల్లా జడ్జ్ బండెల అబ్రహంను విజయవాడ ఏడవ వదినకు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు చిత్తూరు ఆరవ అదనపు జిల్లా బి బాబు నాయుడు మచిలీపట్నంలో ఎస్సీ ఎస్టీ కేసును విచారం చేసే పదవ అదనపు జిల్లాజడ్జిగా బదిలీచేశారు రాజమండ్రి ఎసిబికోర్టు జడ్జి పివిఎస్ సూర్యనారాయణ మూర్తి చిత్తూరు జిల్లా మదనపల్లి 2 అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం అదనపు జిల్లా జడ్జి ఎం శంకర్రావును చిత్తూరు మోక్షకుడిగా బదిలీ చేశారు మచిలీపట్నం ఆరవ అదనపుజిల్లా అధ్య క్షుడు ఏ పూర్ణిమాను ప్రకాశం జిల్లా ఒంగోలు మూడవ అదనపు జిల్లా జడ్జిగా బదలీ చేశారు కర్నూలు ఐదవ అదనపు జిల్లా జడ్జి ఆర్ వి వి ఎస్ మురళీకృష్ణను ఏలూరు మహిళా మహిళా కోర్టు ఐదవ జిల్లా బదిలీ చేశారు ఏలూరు మొదటి అదనపు జిల్లా జడ్జ్ ఎం సునీల్ కుమార్ ను విజయవాడ 12 జిల్లా జడ్జిగా బదిలీ చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 08-04-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల ఏకాదశి రా.9.16
ఆశ్లేష ఉ.7.56
వర్జ్యం రా.8.57-రా.10.41
దు.ఉ.8.27-9.17, రా.11.20-రా.12.10
శుభసమయం : ఉ.6.15-6.45
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**వృషభం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు వుంటాయి.

**మిథునం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**సింహం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం పొందుతారు.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. కొత్త ఉద్యోగాలు లభిస్తాయి.

**తుల :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి, వస్తు లాభం.

**ధనుస్సు:** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**మకరం:** సంఘంలో ఆదరణ పొందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తులాభం.

**కుంభం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఖర్చులు పెరుగుతాయి.

**మీనం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్ర జిఎస్‌డిపి వృద్ధిరేటు 17.11%

>> పరిశ్రమల రంగానికి వచ్చేసరికి ఆదాయం రూ.6,32,748 కోట్లు (23.49), సేవల రంగానికి రూ. 11,69,728 కోట్లు (43.42) ఆదాయం అంచనా వేయగా... మొత్తం జిఎస్‌డిపి రూ. 29,29,402 కోట్లు ఆర్జించే అవకాశం ఉంది. 2028-2029 నాటికి జిఎస్‌డిపి వృద్ధి రేటు 16.28 శాతం సాధించాలనేది లక్ష్యం. అలాగే తలసరి ఆదాయం రూ. 5,42,985గా అంచనా వేశారు.

**2047-48 ఆర్థిక సంవత్సరం అంచనాలు**

2047-48 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, అనుబంధ రంగాల ఆదాయం రూ. 52,56,052 కోట్లుగా అంచనా వేశారు. ఇది మొత్తం జిఎస్‌డిపిలో 18.61 శాతంగా ఉంది. పరిశ్రమల రంగానికి వచ్చేసరికి ఆదాయం రూ. 74,00,83 కోట్లు (26.20 ), సేవల రంగానికి రూ. 155,88,891 కోట్లు (55.19 ) ఆదాయం అంచనా వేయగా... మొత్తం జీఎస్‌డీపీ రూ. 308,11,722 కోట్లు ఆర్జించే అవకాశం ఉంది. 204748 నాటికి జిఎస్‌డిపి 2014 నుంచి 2019 వరకు జిఎస్‌డిపిలో అనూహ్య వృద్ధి రేటు నమోదు చేశాం. 13.49 శాతం వృద్ధితో జిఎస్‌డిపిని 8.74 లక్షల కోట్లకు తీసుకువెళ్లాం. అదే సమయంలో జాతీయ జిడిపి వృద్ధి రేటు కేవలం 10.98 శాతం మాత్రమే ఉండేది. 2019లో అధికార మార్పిడి తర్వాత... ఆ ఐదేళ్ల అసంబద్ధ పాలన వల్ల 10.32 మాత్రమే జిఎస్‌డిపిలో వృద్ధి కనపడింది. 201419తో పోలిస్తే వృద్ధి రేటు పడిపోవడం వల్ల ఆ ఐదేళ్ల సుమారు రూ. 7లక్షల కోట్ల జిఎస్‌డిపి నష్ట పోయాం. అలాగే రాష్ట్రానికి రూ.76,195 కోట్ల రెవెన్యూ నష్టం జరిగింది. వృద్ధి రేటు 11.97 శాతం సాధించాలనేది లక్ష్యం, తలసరి ఆదాయం రూ. 54,60,748గా అంచనా వేశారు.

**గత ప్రభుత్వంలో పడిపోయిన జిఎస్‌డిపి వృద్ధి**

2014 నుంచి 2019 వరకు జిఎస్‌డిపిలో అనూహ్య వృద్ధి రేటు నమోదు చేశాం. 13.49 శాతం వృద్ధితో జిఎస్‌డిపిని 8.74 లక్షల కోట్లకు తీసుకువెళ్లాం. అదే సమయంలో జాతీయ జిడిపి వృద్ధి రేటు కేవలం 10.98 శాతం మాత్రమే ఉండేది. 2019లో అధికార మార్పిడి తర్వాత... ఆ ఐదేళ్ల అసంబద్ధ పాలన వల్ల 10.32 మాత్రమే జిఎస్‌డిపిలో వృద్ధి కనపడింది. 2014-19తో పోలిస్తే వృద్ధి రేటు పడిపోవడం వల్ల ఆ ఐదేళ్ల సుమారు రూ. 7 లక్షల కోట్ల జిఎస్‌డిపి నష్ట పోయాం. అలాగే రాష్ట్రానికి రూ.76,195 కోట్ల రెవెన్యూ నష్టం జరిగింది. 2014-2019 మధ్య తలసరి ఆదాయం వృద్ధి ఆంధ్రప్రదేశ్‌లో 13.21 శాతం ఉంటే... జాతీయ వృద్ధి 9.74 శాతమే ఉండేది. అదే గత పభుత్వ హయాంలో 2019-2024 మధ్య వృద్ధి 9.18 శాతానికి తగ్గింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తలసరి ఆదాయం వృద్ధిలో పెరుగుదల కనిపించింది.

# అమరావతిలో మెగా మెడ్‌సిటీ

>> ఉందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో దయాబెటిక్ తక్కువగా ఉందని తెలిపారు. ఎపిలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం, సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పుకొచ్చారు.

టాప్ టెన్ డిసీజెస్ కంట్రోల్‌కు ప్రపంచం ఏం చేస్తుందో చూశామన్నారు. నలుగురు ఉన్న ఫ్యామిలీ 600 మిల్లీ గ్రాములు సాల్ట్.. 3 కిలోల పంచదార వాడాల్సి ఉంటుందన్నారు. రోజుకు ఆరు, ఏడు సార్లు స్మాల్ మీల్ ప్రాక్టీస్ బావుంటుందన్నారు. స్వీడన్‌లో 25 తక్కువ ఉప్పు వేస్తే హార్ట్‌ఎటాక్స్ 40 తగ్గుతోందని తెలిపారు.నలుగురు ఉన్న కుటుంబంలో నెలకు 600 గ్రాముల ఉప్పు వాడితే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. వంటనూనె నెలకు 2 లీటర్లు, చక్కెర 3 కేజీల కన్నా ఎక్కువ వినియోగించకుండా చూసుకోవాలి. వీటిని అధిక మొత్తంలో తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతి ఒక్కరూ తక్కువ ఆహారం ఎక్కువ సార్లు తీసుకోవడానికి ప్రయత్నించాలి. ఉప్పు వినియోగం తగ్గిస్తే 40 శాతం మేర గుండెపోట్లు తగ్గుతాయి. కేరళ ప్రభుత్వం షుగర్ ఫ్రీ స్కూల్ మీల్స్ ప్రకటించింది. తమిళనాడులో రేషన్ షాపుల్లో గ్లూకోజ్ టెస్టులకు స్ట్రిప్స్ ఉచితంగా ఇస్తున్నారు. ఏపీలో క్లీన్ కుక్ స్టవ్ పంపిణీ కింద అంగన్వాడీలకు గ్యాస్ స్టవ్ ఇచ్చాం. డెంగ్యూ ప్రూఫ్ హౌసింగ్ మోడల్ కింద సింగపూర్‌లో అక్కడి ప్రభుత్వం ఇళ్లకు ప్రత్యేక పెయింట్ వేసి దోమల బెడద లేకుండా చేస్తోంది. దోమలను నివారిస్తే వ్యాధులను నియంత్రించవచ్చు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రిఫుల్ యాప్ డెవలప్ చేశాం. దీనికి స్కాచ్ అవార్డు కూడా వచ్చింది. ప్రస్తుతం 4 లక్షల మంది ఈ యాప్‌ను అనుసరిస్తున్నారు. క్యాన్సర్ విషయంలో స్కూల్ స్టేజ్‌లో 90 కవర్ చేశారన్నారు. సాల్ట్, షుగర్, ఆయిల్ కంట్రోల్ చేస్తే మంచిదన్నారు. రోజుకు అరగంట వాకింగ్ చేయాలని సూచించారు. ఇటీవలే ఏఐతో కూడిన న్యూట్రిషనల్ యాప్ తయారు చేశామని.. యాప్‌కు స్కోచ్ అవార్డు కూడా వచ్చిందని తలెపారు. ఇప్పటి వరకు 4 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారన్నారు.

పొగాకు, ఆల్కహాల్, డ్రగ్స్ దూరంగా ఉంటే మంచిదన్నారు. మిల్లెట్స్, బ్రౌన్ రైస్ ఎక్కువగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. పంజాబ్ క్యాన్సర్ క్యాపిటల్ అయిందని.. దీని కౌంటర్ కోసం నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు. ఫుడ్ యాజ్ ఏ మెడిసిన్.. కిచెన్ యాజ్ ఏ ఫార్మసీ అని.. దీని వల్ల ప్రభుత్వ బడ్జెట్ కూడా తగ్గుతుందన్నారు. హ్యాపీగా ఉండాలంటే మంచి అలవాట్లు అవసరమన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ నుంచే పిల్లలకు ఫుడ్ హ్యాబిట్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు.ఆహారం ఔషధం, వంటగదే ఔషధశాల అనే సూత్రాన్ని నేను బలంగా నమ్ముతాను. అప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. తద్వారా ప్రభుత్వాలు హెల్త్‌పై చేసే వ్యయం తగ్గుతుంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నది వాస్తవం. త్వరలోనే ఏపీ వ్యాప్తంగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తాం. ప్రస్తుతం పైలట్‌గా కుప్పంలో డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లాలో చేయబోతున్నాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తాం. అదేవిధంగా త్వరలో పిల్లల హెల్త్ రికార్డులను కూడా డిజిటల్ లాకర్‌లో పెడతామని చంద్రబాబు అన్నారు. ఎపిలో అందరికీ ఆభా (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) ఐడీ కార్డులు జారీ చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. రియల్ టైంలోనే ప్రజల ఆరోగ్యం పర్యవేక్షించాలని భావిస్తున్నామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో మొబైల్ వ్యాన్ ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు చేస్తుందని తెలిపారు. మొత్తం 27 పరీక్షలు దీని ద్వారా నిర్వహించేందుకు ఇప్పటికే కార్యాచరణ చేశామన్నారు. ఈ వ్యవస్థల రూపకల్పనకు టాటా సంస్థతో పాటు, బిల్‌గేట్స్ ఫౌండేషన్, ఏపీ మెడ్‌టెక్ పార్క్ సహకరిస్తాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ క్రమంలోనే ఏపీ ఆర్థిక అభివృద్ధి అంచనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. వృద్ధి రేటు సాధనలో కృషి చేసిన పీయూష్ కుమార్ సహా ప్రణాళికా విభాగం అధికారులను సీఎం అభినందించారు. వారికి అరకు కాఫీ ఇచ్చి సత్కరించారు. 2025 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.3,11,004 లక్షల తలసరి ఆదాయం పెరుగుతుందని అంచనా వేశారు. వ్యవసాయం 16.47 శాతం,పరిశ్రమలు 17.32, సేవల రంగం 16 శాతం మేర పెరుగనున్నట్లు చెప్పారు. మొత్తంగా రూ.18.35 లక్షల కోట్ల జీఎస్డీపీ నమోదవుతుందని సీఎం అంచనా వేశారు. కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫేజ్ 2లో చిత్తూరులో 30 మండలాల్లో అమలు చేస్తామన్నారు. తరువాత స్టేట్ మొత్తం అమలు చేస్తామని తెలిపారు. హెల్త్ రికార్డులను డిజిటల్ లాకర్‌లో ఉంచుతామన్నారు. గ్లోబల్ నాలెడ్జ్ అంతా టైం టూ టైం అందుబాటులో ఉంటుందన్నారు. మానిటరింగ్, అలెర్ట్‌లు ఎప్పటికప్పుడు ఇచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. జూన్ 15కు కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించి.. అనంతరం ఏపీ వ్యాప్తంగా విస్తరిస్తామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో కలిపి 70 చోట్ల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయన్నారు. మిగిలిన చోట్ల పిపిపి మోడ్‌లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతులు పంటలకు పురుగు మందుల వినియోగం తగ్గించాలి. వీటి వాడకం వల్ల పంజాబ్ రాష్ట్రం క్యాన్సర్ కేపిటల్ అయింది. దేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం నేడు పురుగు మందుల వినియోగంతో అనారోగ్యంపాలైంది. అందుకే మన రాష్ట్రంలోని రైతుల్లో చైతన్యం తెచ్చి ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. పాఠశాల విద్య నుంచే ఆహారపు అలవాట్లపై చైతన్యం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం.

# నేడు పాపిరెడ్డి పల్లికి వైఎస్ జగన్

>> కుంటిమద్దిలో పరిశీలించారు. కుంటిమద్ది గ్రామం నుంచి పాపిరెడ్డిపల్లి 3 కిలోమీటర్ల దూరంలో ఉంది, ఇందులో భాగంగా కుంటిమద్ది నుంచి పాపిరెడ్డిపల్లికి భారీ జన సమూహంతో తరలి వెళ్లాలని వైసిపి నాయకుల ఆలోచన. ఇదే సమయంలో అన్ని ప్రాంతాల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇదే సమయంలో రాప్తాడు నియోజకవర్గం సికెపల్లి మండల కేంద్రంలో హెలీప్యాడ్‌కు వైసిపి నాయకులు అనుమతి కోరారు. అయితే సికెపల్లి నుంచి రామగిరి మండలం దూరంగా ఉండడంతో సికెపల్లి నుంచి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రోడ్డు మార్గాన వస్తే ఆ జన సమూహాన్ని కంట్రోల్ చేయడం కష్టం అనే భావనతో సికెపల్లిలో హెలీప్యాడ్‌కు అనుమతి ఇవ్వలేదని తెలియవచ్చింది. కుంటిమద్ది నుంచి భారీ జన సమూహం మధ్య పాపిరెడ్డిపల్లికి చేరుకోవాలని పిలుపునివ్వడం చర్చనీయాంశంగా మారింది. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రామగిరి మండలానికి వస్తున్న నేపథ్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే పరిటాల సునీత సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం గమనించ దగ్గ విషయం. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తాము అడ్డుకుంటామని వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని అది వాస్తవం కాదని, తమ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమకు ఆ సంస్కృతి నేర్పలేదని స్పష్టం చేశారు. అనుకోకుండా క్షణికావేశంలో జరిగిన హత్య సంఘటనను రాజకీయంగా మల్చుకునేందుకు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇక్కడికి వస్తుండటం దురదృష్టకరమన్నారు. పాపిరెడ్డిపల్లిలో చనిపోయిన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి ఏదైనా సాయం చేసి వెళ్లాలని అంతేకాని రాజకీయం చేయడం మానుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం!

>> సాధారణ స్థాయికి మించి నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలుచోట్ల సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని ఐఎండి అధిపతి మృత్యుంజయ్ మహాపాత్ర సోమవారం ఆన్‌లైన్‌లో విలేకరుల సమావేశంలో తెలిపారు. రాబోయే మూడు నెలలపాటు అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు రోజులు ఎక్కువగా వడగాలులు వీస్తాయన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, హర్యానా, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువగా వడగాలుల రోజులు కొనసాగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఏప్రిల్‌లో దేశంలో చాలా ప్రాంతాల్లో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వివరించారు. ఇక మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లాలో 10 మండలాలు, విజయనగరంలో 6, శ్రీకాకుళంలో 6, అల్లూరి సీతారామరాజులో 3, తూర్పుగోదావరిలో ఒక మండలంలో వడగాలులు వీచే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. సోమవారం నంద్యాల జిల్లా గోస్పాడులో 40.3, కర్నూలు జిల్లా కమ్మరచేడులో 40.2, అనంతపురం జిల్లా నాగసముద్రంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# 11న ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణం


కోదండరాముని సన్నిధిలో మంత్రులు

## - శ్రీరామ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు రామ్ నారాయణ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, సవిత

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** అత్యంత ప్రాచీన విశిష్టత ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి ఎస్. సవిత లు సంయుక్తంగా పేర్కొన్నారు.సోమవారం ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన సమావేశ మందిరంలో... జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకురి, ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మాం, టిటిడి విజిలెన్స్ ఎస్పీ విష్ణువర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్ డిఆర్వో విశ్వేశ్వర నాయుదులతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుందని, అందుకు సంబంధించి ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రులు కోరారు. 121 గ్యాలరీలలోకి వచ్చే దాదాపు 80 వేల మంది భక్తులకు సంతృప్తికరంగా 47,770 ప్యాకెట్ల అన్న ప్రసాదాలు అందజేసేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజా భద్రత కోసం సుమారు 150 కి పైగా సిసి కెమెరాల నిఘా, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాల నుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.మంత్రి సవిత మాట్లాడుతూ... ముఖ్యంగా కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించామన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు గ్యాలరీలను క్రమబద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరికీ తాగునీరు, అన్న ప్రసాదం కొరత లేకుండా అందేలా చర్యలు చేపట్టామన్నారు. కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా, ఒక మధుర స్మృతిగా భక్తులు గుర్తుంచుకునేలా కల్యాణ వేదిక ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. టీటీడీ జెఈవో వీరబ్రహ్మాం మాట్లాడుతూ టిటిడిలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద శ్రీవారి సేవకులను నియమిస్తామన్నారు. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి తరపున సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు.అంతకు మునుపు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,

జిల్లా ఇంచార్జి మంత్రి సవితా, రాష్ట్ర రవాణా శాఖామంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు.. ఒంటిమిట్ట కోదండరామస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి.. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదికను వారు పరిశీలించారు.

# తిరుమల సమాచారం

## వేడుకగా శ్రీరామపట్టాభిషేకం

**తిరుమల,ఏప్రిల్ 7 ప్రభాతవార్తప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా అవతరించడంతో తిరుమల ఆలయంలో సోమవారం రాత్రి వేడుకగా శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయ అర్చకులు శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లను ఆనంద నిలయంలోని బంగారువాకిలిచెంత కొలువు దీర్చారు. రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక ఆస్థాన మహోత్సవం శాస్త్రోక్తంగా జరిపించారు. ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి, అర్చకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల పట్ల ప్రజల్లో బలపడిన సానుకూలత

## తాజా సర్వేలో వెల్లడి : సీఎం చంద్రబాబు


సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలుగత మూడు నెలల్లో ప్రభుత్వాసుపత్రుల పట్ల పలు అంశాల్లో ప్రజల్లో సానుకూలత మరింతగా బలపడినట్లు తాజా ఐ.వి.ఆర్.యస్ సర్వే వెల్లడించిందని.ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది జనవరి 27,ఫిబ్రవరి 7, మార్చి5, తాజాగా ఏప్రిల్ 7న ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రభుత్వాసుపత్రుల పట్ల ప్రజాభిప్రాయంపై ఐ.వి.ఆర్.యస్ సర్వేఫలితాలను ఆర్టీజీఎస్, పర్సెప్షన్ పై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్షించారు.డి.యమ్.ఇ పర్యవేక్షణలో ఉన్న 32, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలో ఉన్న 242 ప్రభుత్వాసుపత్రులకు సంబంధించి జనవరి నుంచి ఐ.వి.ఆర్.యస్ ద్వారా నాలుగు సార్లు ప్రజాభిప్రాయసేకరణ జరిగింది.డి.యమ్.ఇ ఆసుపత్రిలలో జనవరి సర్వేలో 66 శాతం ప్రజలు డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలపగా తాజా సర్వే నాటికి ఈ విషయంలో ప్రజాభిప్రాయం 12.33 శాతం అదనంగా బలపడి సానుకూలత 74.14 శాతానికి పెరిగింది. డాక్టర్ వ్రాసిన మందులు ఇచ్చే అంశంపై సానుకూలత 57 శాతం నుండి 18.65 శాతం పెరిగి తాజాగా 67.63 శాతంగా నమోదు అయింది. జనవరి సర్వేలో ఆసుపత్రులలో అవినీతి ఉందన్న ప్రజలు 63 శాతం నుండి 34 శాతానికి పైగా తగ్గగా తాజా సర్వేలో 41.17 శాతం మాత్రమే అవినీతిని గమనించామని వెల్లడించారు.సెకండరీ ఆసుపత్రులకు సంబంధించి కూడా పై విషయాల్లో సానుకూలత పెరిగింది. డాక్టర్, సిబ్బంది అందుబాటుపై జనవరి సర్వేలో 58 శాతం మాత్రమేసానుకూలంగా స్పందించగా తాజా సర్వే నాటికి అది 27 శాతం పెరిగి 74 శాతం ప్రజలు సానుకూలంగా స్పందించారు. అవినీతిని గమనించమన్నవారి సంఖ్య 61 శాతంనుండి 41 శాతానికి పడిపోయింది. డాక్టర్ వ్రాసిన మందులు ఇస్తున్నరన్నా వారి సంఖ్య 59 శాతం నుండి తాజాగా 79 శాతానికి పెరిగింది.అయితే డి.యమ్.ఇ మరియు సెకండరీ ఆసుపత్రులలో పారిశుధ్యంపై ప్రజలు పెదవి విరిచారు. డి.యమ్.ఇ ఆసుపత్రులలో పరిశుభ్రత బాగానే ఉందన్నవారు జనవరి సర్వేలో 60 శాతం ఉండగా తాజాగా అది 49 శాతానికి పడిపోయింది. సెకండరీ ఆసుపత్రులకు సంబంధించి ఇది 67 శాతం నుండి 50 శాతానికి పడిపోయింది.



## మద్యం కొనుగోళ్ల కేసులో వైఎస్సార్సీ ఎంపి మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కొనుగోళ్ల కేసులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపి మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ సిఐడి ఎంపి మిథున్‌రెడ్డిపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఇటీవల మిథున్‌రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్టు చేయవద్దని ఎపి పోలీసులకు ఆదేశాలిచ్చింది. ఇక మిథున్‌రెడ్డికి మధ్యంతర రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చింది. కోర్టులో మిథున్‌రెడ్డివైపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. గతంలో మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారణ సమయంలో.. సిఐడి తరపు న్యాయవాది ఈ కేసు దర్యాప్తు తొలి దశలోనే ఉందని.. దీంతో మిథున్‌రెడ్డినే నిందితుడిగా పేర్కొనలేమని కోర్టుకు తెలిపారు. దీంతో హైకోర్టు అతని బెయిల్‌ను రద్దు చేసింది.

# గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రూ. 1005 కోట్లతో 1069 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం - పర్యాటక పరంగా యువత ఉపాది పొందాలి: డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

**డుంబ్రిగుడ,రూరల్, ఏప్రిల్ 07ప్రభాత వార్త :** ఏజెన్సీ ప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు పడకపోయినా గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి చిత్తశుద్ధితో పనిచేస్తుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. మండలంలో ఆయన సోమవారం పర్యటించారు. ముందుగా పెదపాడు పీవీటి జి గ్రామంలో సందర్శించారు. ఆ గ్రామస్తులు ఆయనకు దింసా నృత్యం ప్రదర్శిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామంలోని గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు.ఆ గ్రామస్తులతో ముఖాముఖి ద్వారా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనం ,అంగన్వాడి భవనం, డ్రైనేజీ, తాగునీరు, వంతెన, సామాజిక భవనం, రచ్చబండ తోపాటు పని సమస్యలను విన్నవించగా సమస్యలను పరిష్కరిస్తానని హామీని ఇచ్చారు. ఆ గ్రామస్తులు పండించిన చిరుధాన్యాల తో పాటు ఉత్పత్తులను స్టాల్స్ గా ఏర్పాటు చేసి డిప్యూటీ సీఎంకు వివరించారు. అనంతరం అక్కడినుంచి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సందర్శించి అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా పీఎం జన్మన్ పి ఎం జి ఎస్ వై ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పి ఆర్ ఆర్ టిఎస్పి పథకాల ద్వారా రూ 1005 కోట్లతో 1069 కిలోమీటర్లు మారుమూల గ్రామాల్లో రోడ్ల నిర్మాణం కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గిరిజన మారుమూల గ్రామంలో రోడ్లు లేక ఆదివాసి గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్యాలకు గురైన గర్భిణీలు ప్రసవాలు చేయించుకోవాలన్నా డోలిమోతలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కష్టాలను తీర్చడానికి మారుమూల గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పచ్చటి అడవి తల్లికి నమ్ముకుంటే బువ్వ పెడతాదని గిరిజన ప్రాంత అభివృద్ధికి "అడవి తల్లి బాట"పేరుతో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గిరిజనుల జీవనశైలి మారాలి అంటే రోడ్డు లేని గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కచ్చితంగా కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో కేవలం రూ 99 కోట్లు మాత్రమే రోడ్లకు ఖర్చు పెట్టారని విమర్శించారు. మన్యం ప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు పడకపోయినా పార్టీలకు సంబంధం లేకుండా రోడ్డు నిర్మించడంతోపాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ మన్యం వ్యాప్తంగా సుమారు 1170 గ్రామాలకు ప్రస్తుతం రోడ్లు లేవని దశలవారీగా ఆ గ్రామాలన్నింటికీ రోడ్లు నిర్మిస్తామన్నారు. గిరిజనుల నమ్మకాన్ని కొమ్ముచేయమని, మీకు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని చెప్పారు.

అరుకు ప్రాంతంలో టూరిజం బాగా అభివృద్ధి చెందాలి గిరి యువత కూడా టూరిజం పరంగా పెట్టుబడులు పెట్టి ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని యువతకు సూచించారు. యువత గంజాయి వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయిని సామాజిక ఆర్థిక సమస్యగా చూస్తామన్నారు. ఈ జోలికి యువత వెళ్లకుండా ఉండేందుకుగాను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వికాస్ కార్యక్రమం పేరిట అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా లక్ష ఎకరాల్లో కాఫీ పంట సాగు చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని చెప్పారు. కాఫీ పంట సాగుతో కూడా నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందన్నారు.

# వేసవి సాగుకు ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం :ఢిల్లీ రావు

**విజయవాడ,ఏప్రిల్ 7,ప్రభాత వార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు కొన్ని ప్రాంతాలలో రబీ తరుణంలో వేసవి పంటల సాగుకు ప్రత్యామ్నయ పంటలను ప్రోత్సాహిస్తామని వ్యవసాయశాఖ సంచాలకులు డిల్లీ రావు తెలిపారు. వేసవిసాగు ద్వారా నేలలోని తేమ ,పోషకాలను పూర్తి స్థాయిలో వినియోగంపై రైతులకు అవగాహనకల్పించాలన్నారు.వేసవి అపరాల సాగులో మినుము,పెసర , పిల్లిపెసర లో వాటి వేర్ల ద్వారా ,రాలిపోయిన ఆకులు నేలలో కుళ్ళటం ద్వారా మరింత సేంద్రీయ పదార్థం నేలకు అందే అవకాశం ఉందన్నారు.వేసవి పంట సాగుకు అనువైన స్వల్పకాలిక అపరాలు గా మినుము ,పెసర ; పచ్చిరొట్ట పైర్లుగా జనుము పిల్లిపెసర; గడ్డి కోసం నేపియర్ గడ్డి ,కాకి జొన్న మరియు నూనె గింజలలో నువ్వులు అనుకూలమైనవి , అంతే కాకుండా నేలబారు పంటలుగా నేలలను కప్పివుంచి ,సూర్యరశ్మి ,ఎండ ప్రత్యక్షముగా నేలలకు తగలకుండా ,నేలలోని తేమ ఆవిరి అవ్వకుండా భూములను రక్షిస్తుంటాయని తెలిపారు ఆదునీకరించిన కొత్త వెర్షన్ 4 ఈ పంట అప్లికేషన్ ద్వారా ఈ నెల 3 వ తారీకు నుండి అమలులోఉన్న వేసవి పంటల ఈ పంట నమోదులో కొత్తగా ప్రకృతి వ్యవసాయం లోని పి యం డి యస్ శిలీదీళీ తొలకరి ఋతుపవనాలకు ముందే విత్తే పంటలను కూడా చేర్చడం జరిగిందని తెలిపారు . వ్యవసాయ మరియు రెవెన్యూ జాయింట్ యాజమాయిషీ లో నమోదవుతున్న ఈ పంట కు మార్గదర్శకాలు గత రబీ సీజన్ కు సంబంధించిన వాటిని అనుసరించ వలసినదిగా తెలిపారు . మార్చి నెల నుండి ఏప్రిల్ మొదటి వారంలో విత్తుకుని ,

ఈ వేసవిలోనే పంట కాలం ముగించుకునే పంటలను మాత్రమే ఈ విధానములో నమోదు చేయాలని, మరియు ఈ నెలాఖరుకు నమోదు ప్రక్రియ ముగించాలని ఆదేశించారు .వేసవి పంట సాగు లో ఈ పంట నమోదు ద్వారా వాటి సాగు విస్తీర్ణం ,దిగుబడి అంచనాలు పంటల సాగు విధానములో వరుస పంటల సరళి పై అధ్యయనానికి ,గణాంకముల సేకరణకు దోహద పడుతుందని తెలిపారు.

# ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా?: మాజీ సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:**ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా? అమెరికా టారిఫ్‌ల దెబ్బ ఒకవైతే, ఆపేరు చెప్పి మీ పార్టీకి చెందిన వ్యాపారులంతా సిండికేట్ అయి రైతులను దోచుకుతింటుంటే ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? అని వైకాంగ్రెస్‌పార్టీనేత,మాజీసీఎం వైఎస్ జగన్ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని ప్రశ్నించారు.ఎక్స్ వేదికగా ఆయన ఏపీ సీఎం చంద్రబాబుపై పలు ఆరోపణలు చేసారు.రోజు రోజుకూ ధరలు పతనం అవుతున్నా ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు? ప్రభుత్వ స్థాయిలో ఒక రివ్యూ చేసి, గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? రైతులంతా గగ్గోలు పెడితే, మీడియా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తే కేంద్రానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం? ఇక ప్రభుత్వం ఉండీ ఏం లాభం? 100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200కి పడిపోయింది. ఈ ధరలు ఇంకా తగ్గుతున్నా, క్రాప్ హాలిడే తప్ప వేరే మార్గం లేదని రైతులు కన్నీళ్లు పెడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?2.చంద్రబాబుగారూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ధాన్యం, పత్తి, పొగాకు, మిర్చి, కంది, పెసలు, మినుము, అరటి, టమోటా ఇలా ప్రతి పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయింది. దళారులు రైతుల కష్టాన్ని దోచుకుతింటున్నా ప్రభుత్వం పట్టిం చు కోవడం లేదు. సమస్య లను ప్రస్తావిస్తే మీ ప్రభుత్వం ఎదురుదాడి చేసి తప్పించు కుం టోంది తప్ప ఎక్కడా బాధ్యత తీసుకోవడంలేదు. ఇప్పుడు ఆక్వా విషయంలోనూ అంతే. 3.ఎగుమతుల్లోనూ, అలాగే విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలోనూ రాష్ట్ర ఆక్వారంగం దేశంలోనే నంబర్ వన్. అలాంటి రంగాన్ని మరింతగా ఆదుకోవడానికి ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీని మా హయాంలో ఏర్పాటు చేశాం. ఆక్వా సీడ్, ఫీడ్ ధరలను నియంత్రించడంతోపాటు నాణ్యత పాటించేలా ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చాం. సిండికేట్‌గా మారి దోపిడీచేసే విధానాలకు చెక్ పెడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రొయ్యలకు ధరలు నిర్ణయించాం. కోవిడ్ సమయంలో దాదాపు ఐదేళ్ల క్రితం 100 కౌంట్‌కు, ఆ రోజుల్లో కనీస ధరగా రూ.210లు నిర్ణయించి రైతులకు బాసటగా నిలిచాం. మూడుసార్లు ఫీడ్ ధరలు తగ్గించాం. ఇప్పుడు ఫిష్ ఆయిల్, సోయాబీన్ సహా ముడిసరుకుల దిగుమతులపై సుంకం దాదాపు 15 నుంచి 5 తగ్గినా ఈ కూటమి ప్రభుత్వంలో ఫీడ్ ధరలు ఒక్కపైసా కూడా తగ్గలేదు. మేం ఏర్పాటు చేసిన నియంత్రణ బోర్డు అందుబాటులో ఉన్నాసరే రేట్లు తగ్గడంలేదు. 4.గతంలో చంద్రబాబు హయాంలో ఆక్వాజోన్ పరిధిలో కేవలం 80 90వేల ఎకరాలు ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ జోన్ పరిధిలోకి 4.22 లక్షల ఎకరాలు తీసుకువచ్చాం. ఆక్వా రంగంలో మొత్తం 64వేల విద్యుత్ కనెక్షన్లు ఉంటే అందులో జోన్ పరిధిలో ఉన్న 54వేల కనెక్షన్లకు రూ.1.50కే యూనిట్ కరెంటు అందించాం.

## రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసింది

### - ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆరోగ్యశ్రీని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపణ చేసారు సోమవారం నుంచి ఆరోగ్యశ్రీపరిధిలోని కొన్ని నెట్వర్క్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు నిలిచిపోవడంపై ఆమె స్పందించారు. ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ బకాయిలు విడుదల చేయకుండా వైద్య సేవలు ఆపేదాకా చూశారని ఫైర్ అయ్యారు. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యిందని, ఆరోగ్య శ్రీ అనారోగ్య శ్రీగా మారిందంటూ విమర్శలు గుప్పించారు. పేరుకు రైజింగ్ స్టేట్.. కానీ వైద్య సేవలకు దిక్కులేదంటూ వ్యాఖ్యలు చేశారు. పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదన్నారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఆరోగ్య శ్రీ సేవల కింద రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 9 నెలలుగా పూర్తి స్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా వైద్య సేవలు ఆపేదాక చూడటం అంటే ఆరోగ్యశ్రీపై సర్కారుకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమోతోందన్నారు.

# రాష్ట్రంలో ఈదురు గాలులతో వర్షాలు

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సోమవారం పలు జిల్లాల్లో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసాయి.దీంతో వేసవి కాలం దెబ్బకు ఎండలు మండిపోతున్నాయి.అటువంటి పరిస్థితుల్లో భారీగాలులతో .మెరుపులతో కురిసిన వాన ప్రజలకు కొంత ఉపశమనంగా ఉన్నా,గాలులకు చెట్లు కొమ్మలు విరిగిపడటం. రేకులు ఎగిరిపడటంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. వేసవి తీవ్రతను అధికంగా చవిచూస్తున్న ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. రెడ్డిగూడెం, మైలవరం, తిరువూరు, ఇబ్రహీం పట్నం మండలాల్లో ఈదురు గాలులు వీచాయి. వీటికి తోడు భారీ వర్షం కురిసింది. దీంతో ఆ యా ప్రాంతాల్లోని మామిడి తోటల్లోని కాయలు నెల రాలిపోయాయి. దీంతో మామిడి పంటకు అపార నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో మామిడి రైతులతోపాటు వ్యాపారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈదురుగాలుల ధాటికి పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు ఇబ్రహీంపట్నం, కొండపల్లి ప్రాంతాల్లో సైతం ఈదురు గాలులు వీచడంతో.. థర్మల్ కేంద్రంలో బూడిద ఆ యా ప్రాంతాల్లో ఎగిసిపడింది. దీంతో ఆ పరిసర ప్రాంతాలన్నీ ఈ బూడిదతో నిండి పోయాయి. రాబోయే మూడు గంటల్లో ఏలూరు,ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షం పడే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సోమవారం వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో చెట్లు కింద నిలబడ వద్దని ప్రజలకు ఆయన సూచించారు. అలాగే అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. గుంటూరు.ఏలూరు. ఒంగోలు,బాపట్లలపై ఈదురు గాలుల ప్రభావంతో చెట్లు విరిగిపడ్డాయి.

# రోడ్డు ప్రమాదంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మృతిపై ముఖ్యమంత్రి సంతాపం

**విజయవాడ, ఏప్రిల్ 7,ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా హంద్రీనీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుగాలి రమ మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా పీలేరు నుంచి రాయచోటి కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌కు హాజరయ్యేందుకు వెళ్తుండగా సంబేపల్లె మండలం యర్రగుంట్ల దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో రమ తీవ్రంగా గాయపడ్డారు. రాయచోటి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. రమ మృతి దురదృష్టకరమని కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతి తెలిపి, ధైర్యంగా ఉండాలన్నారు. ప్రమాదంలో గాయపడిన మరో నలుగురికి అత్యవసర వైద్య చికిత్సలు అందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్‌కు రూ.20వేల కోట్ల రెవెన్యూ



**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 4,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ 2024-25ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ పనితీరును కనబరిచి రూ.20.452కోట్ల స్థూల ఆదాయాన్ని అర్జించి రికార్డు నమోదు చేసింది. 2023-24లో నమోదైన మునుపటి రికార్డులను సైతం అధిగమించింది. మొట్టమొదటిసారిగా సరుకు రవాణాలో 144.10మిలియన్ టన్నుల సరుకు లోడింగ్‌ను చేయడం ద్వారా రూ.13,825కోట్ల రెవెన్యూను నమోదు చేసింది. ఇది 2023-24ఆర్థిక సంవత్సరం కంటే రెండో శాతం అధికం. కొత్త రైలు సర్వీసులను ప్రవేశపెట్టడంతో పాటు, ప్రత్యేక రైలు సర్వీసులను నడపడం, ప్రయాణికుల డిమాండ్ మేరకు అదనంఅ 10వేల రైలు బోగీలను ఏర్పాటు చేయడం ద్వారా 263.2మిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా పాసింజర్ రెవెన్యూను రూ.5,710కోట్లను అర్జించింది. రైళ్ల నిర్వహణ నిష్పత్తిని 86.70శాతాన్ని పెంపొందించడంతో పాటు 2024-25లో సరుకు రవాణాలో ప్రధానంగా బొగ్గు 70.147మిలియన్ టన్నులు రవాణా చేయగా, సిమెంటు(క్లింకర్‌తో పాటు) 37.604 మిలియన్ టన్నులు వీటితో పాటు ఎరువులు, ఆహార ధాన్యాలు,ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు, ఇనుప ఖనిజం 5.892 మిలియన్ టన్నులు, కంటైనర్లు 2.547మిలియన్ టన్నులు, పెట్రోలియం ఉత్పత్తులు 1.23మిలియన్ టన్నులు, ఇతర వస్తువులు 7.638మిలియన్ టన్నులు రవాణా చేసింది. ఇతర కోచింగ్ ఎర్నింగ్స్ అయిన పార్సిల్,టిక్కెట్ చెకింగ్‌ల రెవెన్యూ 513.6కోట్లు, పార్కింగ్, క్యాటరింగ్,వివిధ వాణిజ్య ప్రకటనలు ద్వారా మరో రూ.402కోట్ల ఆదాయాన్ని అర్జించింది.

# వార్త

మీరు చేయబోయే పని ఆధారంగా పేరు ప్రఖ్యాతులు పొందలేరు. చేసిన పని ద్వారా మాత్రమే.

-హెన్రీఫోర్డ్

## పారదర్శకత అంటే ఇదే !

ప్రస్తుత దేశ కాలమాన పరిస్థితులు రీత్యా ఎంతటి వారికైనా కూడా తమ ఆస్తులు బహిరంగపరచడం తప్పదనిపిస్తుంది. ఎందుకంటే పొద్దుటే గుమ్మం ముందు వాలే పాల పాకెట్ల నుంచి తపాలా ఆఫీసు నుంచి వచ్చే ప్రతి పాకెట్టూ సందేహ స్పందమే! ఈ నేపథ్యంలోనే ఒకటి రెండు ఉదంతాలు న్యాయవ్యవస్థను కలచి వేసినా అవి చివరాఖరికి క్లీన్‌చిట్‌లతో బయట పడుతుండటం తెలిసిందే. అప్పుడెప్పుడో 17ఏళ్ల నాడు ఒక న్యాయమూర్తి పై వచ్చిన అభియోగంపై సుదీర్ఘకాల విచారణానంతరం క్లీన్ చిట్ వచ్చింది. కానీ అప్పట్లోనే ఎక్కడో ఏదో జరగకూడనిది జరిగిపోయిందనే అపవాదుతో, ఎన్నో అనుమానాలు రేకెత్తాయి. తాజాగా సుప్రీం జడ్జీలు తమ ఆస్తుల వివరాలు వెల్లడి చేసేందుకు సిద్ధమయ్యారనే చెప్పాలి. ఎన్నికలలో పోటీ చేసే రాజకీయ నాయకులు తాము పోటీ చేయగలమనుకున్న ప్రతీ ఎన్నికలలోనూ ఆస్తికి సంబంధించిన వివరాలతో అఫిడవిట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. అందులో పూర్తిగా లేకపోయినా, కొన్నిఆస్తులు తప్పించినా ప్రత్యర్థుల రాజకీయ కేళిలో చిక్కుకుంటారు. తాజా స్వరూపంలో బినామీ పేర్ల మీద ఉన్నాయనుకున్న, ఉన్న ఆస్తులు ప్రకటించకపోయినా పీక పట్టుకుంటుంది. రాను రాను జ్యుడిషియరీలో పనిచేస్తున్న వారు కూడా కళంకితులౌతున్నారన్న ఆరోపణల మధ్య న్యాయవ్యవస్థ మొత్తం నవ్వుల పాలవుతోంది. నిన్న గాక మొన్న న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వివాదం మళ్లీ యావత్తు సమాజాన్నీ ఆకట్టుకుంది. ఔరా! విస్మయం కలిగించిన సంఘటన. అయిందేదో అయిందిలే అని సరిపెట్టుకునే విషయం కాదు. అవినీతి మరక అంటని వ్యవస్థగా మనగలిగినప్పుడే సామాన్యుడికి సైతం న్యాయం అందుతుంది. ఇది అసలు సిసలైన న్యాయ సూత్రం. న్యాయవ్యవస్థ ఈ సిద్ధాంతం పరిధిలోనే పని చేయాలి. ఇలాంటి అతి పవిత్రమైన న్యాయ సూత్రాలతో నడపాల్సిన వ్యవస్థకి మరకలంటితే అంతకన్నా ఆత్మహత్యా సదృశ్యమైన సంఘటన మరొకటి ఉండదు. న్యాయవ్యవస్థలోని లోపాలు, పాపాలు, అవినీతిలో కూరుకుపోయిన న్యాయమూర్తుల వ్యవహారాలు అతి స్వల్పమే అయినా, అవి మళ్లీ జనం స్మృతిపథంలో మెదులుతున్నాయి. ఈ నేపథ్యంలో మరి కాస్తో కూస్తో నిజాయితీయే శ్రీరామ రక్షగా భావించేవారు కూడా భుజాలు తడుముకోవాల్సి వస్తోంది. అదివారి తప్పుకాదు. సమాజ సహజ లక్షణం అంతే. కడివెడు పాలల్లో చిన్న ఉప్పు కళిక పడితే ఏమోతుందో. అదే అన్ని వ్యవస్థలకు అంటుకుంటుందని నమ్మేసే జనం ఉన్నారు. బహిరంగంగా చెప్పలేరు. తమ కేసులో తాము అనుకున్న న్యాయం సిద్ధించకపోయేసరికి ముందుగా సందేహించేది వ్యవస్థనే.


కానీ దేశవ్యాప్తంగా న్యాయం కోసం కోర్టుకెక్కిన ప్రతి కక్షిదారునికీ తాను అనుకున్న తీర్పు పొందలేనప్పుడు, అప్పటికే వాయిదాలతో విసుగెత్తిన అతగాడికి ముందుగా ఆగ్రహంతో నోటంట వచ్చే తొందరమాట జడ్జి గారిని మేనేజ్ చేసి ఉంటారు అని. ఆ తర్వాత ఆగ్రహం తగ్గే వరకు గతంలో వినవచ్చిన వివిధ ప్రాంతాల జడ్జిల వ్యవహారాలను తవ్వి బయటకి తీస్తుంటారు. ఇప్పుడూ అదేజరిగింది. జడ్జి యశ్వంత వర్మ వ్యవహారంలో అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ ఏకంగా నిరసన వ్రతమే చేపట్టింది. జడ్జి ఇంట్లో కోట్లాది రూపాయలు కరెన్సీ నోట్ల కట్టలు దగ్ధమై బయటపడిన విషయాన్ని ఎవరు మాత్రం ఊరుకుంటారు. చిలువలకు పలువలు చేర్చి చర్చించుకుంటారు. జడ్జి వర్మ వ్యవహారం బయటకు రాగానే కొలీజియం కలుగ చేసుకొని ఆఘమేఘాల మీద ఆ జడ్జిని అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. దాంతో అలహాబాద్ హైకోర్టు చెత్త బుట్ట ఏమీకాదని, తమ దగ్గరికి జడ్జి వర్మను పంపవద్దని, బదిలీ రద్దు చేయాలని అలహాబాద్ బార్ అసోసియేషన్ ఏకంగా సుప్రీంకోర్టుకే అల్టిమేటం ఇచ్చింది. అయినా యశ్వంత్ వర్మ అలహాబాద్ న్యాయమూర్తిగా చేరిపోయారు. ఇవన్నీ క్రోడీకరించుకొని అత్యున్నత ధర్మాసనం న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిపోకుండా చూసే పనిలో పడింది. ముందుగా తమ చేతిలో ఉన్న విషయాన్నీ పరిగణనలోకి తీసుకున్నట్లుంది. సుప్రీంకోర్టు జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేయాలని సర్వోన్నత న్యాయ స్థానం నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల జరిగిన ఫుల్‌కోర్టు సమావేశంలో ఈ ప్రతిపాదనకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా అంగీకరించారు. ఏప్రిల్ 3 వ తేదీన సుప్రీం కోర్టు న్యాయమూర్తులంతా సమావేశమై తమ ఆస్తులకు సంబంధించిన వివరాలను కోర్టు వెబ్ సైట్‌లో అప్లోడ్ చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇది ఒక ముందడుగుగానే భావించాలి. ఎప్పటికప్పుడు న్యాయవ్యవస్థ పారదర్శకతను జనానికి చెప్పుకుంటూనే ఉండాలి. అప్పుడే ప్రజల్లో న్యాయవ్యవస్థ గురించి గౌరవ భావం పెరుగుతుంది. ఇప్పటికే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా సహా 30 మంది జడ్జీలు తమ ఆస్తులకు సంబంధించి డిక్లరేషన్లను సమర్పించారు. వీటిని త్వరలోనే సుప్రీంకోర్టు వెబ్‌సైట్లో పొందుపర్చనున్నారు. అయితే ఇదంతా స్వచ్ఛందంగా జరుగుతున్న ప్రక్రియే. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం సుప్రీం కోర్టు జడ్జీలు ప్రమాణ స్వీకారం చేయగానే తమ ఆస్తుల వివరాలను ప్రధాన న్యాయమూర్తికి సమర్పించాలి. అయితే వాటిని బహిర్గతం చేయాలన్న తప్పనిసరి నిబంధనేదీ లేదు. తాజా నిర్ణయంతో త్వరలోనే సుప్రీం న్యాయమూర్తుల ఆస్తుల వివరాలు బహిర్గతం కానుండడం స్వాగతించదగిన పరిణామం.

క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరువళ్ళువర్

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో


## సంకటమొకటి! సందేహమొకటి!!

**మైనార్టీ వెల్‌ఫేర్ హెడ్స్ ఈ బిల్లును వ్యతిరేకించడానికి కలిసిపోరాడేందుకు నిశ్చయించుకున్నారు. నాన్ ముస్లిం ప్రాతినిధ్యం బోర్డులో మెజార్టీగా ఉండదు. కాబట్టి భయపడాల్సిన అవసరం లేదని యూనియన్ మైనార్టీ ఎఫైర్స్ మంత్రి కిరణ్ రిజిజు హామీ ఇవ్వటం విశేషం. మొత్తానికి ఎన్.డి.యే కూటమి బిజెపి ఆధ్వర్యంలో వక్ఫ్‌బోర్డు, ఎమెండ్‌మెంటు బిల్లునూ రెండు సభలలోనూ ఆమోదింపచేసుకొని విపక్షాలపై విజయాన్ని సాధించుకున్నట్లుగా పరిగణించవచ్చు. కానీ ప్రత్యేకంగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గుతుందని, తగ్గని పక్షంలో ఉత్తరాది సభ్యులస్థాయిలో బహుళ సంఖ్యలో పెరగదన్న అభిప్రాయం. ముస్లింవర్గాలకు వక్ఫ్‌బోర్డు ఎమెండ్‌మెంటుచట్టం అన్యాయం చేస్తుందన్న అనుమాన నివృత్తిలో కేంద్రం ఏవిధంగా తీరుస్తుందో ఇప్పుడే ఎవరూ అంచనా వేయలేదు. కూటమి ప్రభుత్వానికి ఈ రెండు సమస్యలు పెద్దవి కాకుండా చూసుకోక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు విషయాలు దేశంలోని ఇతర రాష్ట్రాల మాటేమోకాని రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు, విమర్శలకు దృష్టిలో సంకట పరిస్థితులు కల్పించాయి. మొదటిది డీలిమిటేషన్ ఎక్స్‌ర్‌సైజ్‌కు సంబంధించినది. రెండవది వక్ఫ్ బిల్లు. కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్‌కు సంబంధించిన ఎక్స్‌ర్‌సైజ్ ప్రారంభం నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుకూలతనే ప్రదర్శించారు. తమిళనాడు సి.యం, ఎం.కె స్టాలిన్, దాదాపు దక్షిణాది ప్రాంతాల తరపున అన్నట్లుగా వ్యతిరేకతను ప్రదర్శించి, అవిరామ పోరాటాన్ని సాగించారు. అయితే ఈ డీలిమిటేషన్‌కు అనుకూలత తెలుపుతూనే, డీలిమిటేషన్ జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయించే అవకాశం ఉన్నందున, ఇంతకుమునుపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, 'పాపులేషన్ ఎక్స్‌ప్లోజన్'ను గురించి విస్తృతంగా జనబాహుళ్యంలో ప్రచారం చేసి ఉండటం వల్ల ఇప్పుడున్న ఎన్.డి.ఏ అనుబంధంతో 'పాపులేషన్ గ్రోత్'ను గట్టిగా సమర్థించడంతోపాటు, అనుకూలతను ప్రదర్శించడం విశేషం. రాజకీయ నైపుణ్యంతో ముఖ్యమంత్రి రెండింటిలోని మంచిని వెలికితెచ్చే ప్రయత్నం చేశారు. దీనివల్ల కేంద్రాన్ని, ఎన్.డి.ఏ మెంబరుగా తెలుగుదేశం పార్టీ ఎన్.డి.ఏ స్టాండ్‌ను సమర్థించడంతోపాటు, జనాభా పెరుగుదల సాధించడానికి, ఫామిలీ ప్లానింగ్' అవసరం ఎంత మాత్రం ఆచరణీయం కాదు. జనాభా పెరుగుదల అవశ్యం అని చెప్పకనే చెప్పినట్లయింది. ఆ సంకేతం ఎక్కువ అధికారికంగా ఇవ్వడం వల్ల రాజకీయంగా ఎక్కువ నష్టపోని పరిస్థితిని కల్పించుకోగలిగారు. అంతేకాదుదక్షిణాది రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌తోసహా వయసు మళ్లినవారి సంఖ్య ఎక్కువగా ఉండే సమస్యను ఎదుర్కొంటున్నారు. యువత తగ్గిపోతున్నది. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే అందుకే జనాభా పెరుగుదలను ప్రోత్సహిస్తున్నట్లుగా, చంద్రబాబు చెప్పారు. ఈమధ్య జరిగిన అసెంబ్లీ సమావేశాలలో 2026 సెన్సస్ తర్వాత డీలిమిటేషన్ ప్రాసెస్ పూర్తయితే, అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ దామాషా ప్రకారం 75 సీట్లు పెరుగుతాయి. ఆడవారికి సీట్లు అసెంబ్లీలో ఎక్కువవుతాయని కూడా చెప్పడం జరిగింది. అయితే బీహార్, యుపితో సమానంగా తెలుగు రాష్ట్రాల లోక్‌సభ సీట్లు పెరుగుతాయన్న నమ్మకం చాలా మందికి కలగటం లేదు. ఎంతో కొంత పెరుగుతాయన్న నమ్మకంతో ఎన్‌డిఏలో ఉండటం చేత టి.డి.పి ఈ ప్రతిపాదనను రాజకీయంగా సమర్థించక తప్పటం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనాభా పెంపుదల చర్యకు అనుగుణంగా చాలా సంవత్సరాల నుంచి అమలులో ఉన్న నిబంధన) ఇద్దరుకంటే ఎక్కువగా పిల్లలువున్న లోకల్ బాడీ ఎన్నికలలో పోటీ చేయడం డిస్క్వాలిఫై అయ్యే రూల్ ఇప్పుడు తీసేసారు. వక్ఫ్‌బిల్లు విషయానికి వస్తే ఆ ఎమెండ్‌మెంట్ బిల్లు రాజ్యసభలో 14 గంటల డిబేట్ తర్వాత (4 ఏప్రిల్ నాడు) ఆమోదించబడింది. లోక్‌సభ ఆమోదంఅంతకు ముందే లభించింది. 128 మంది అనుకూలంగా 95మంది వ్యతిరేకంగా ఈ బిల్లుకు ఓటేశారు. ప్రభుత్వం ఈ బిల్లు ముస్లిలకు వ్యతిరేకంగా తేవటంలేదని, కేవలం వక్ఫ్‌ఆస్తుల విషయంలో పారదర్శకత పాలనాపరంగా తేవడానికే అని స్పష్టపర్చింది. అయితే 'ముస్లింలు మాత్రం సెకెండ్ రేట్ సిటిజన్స్'గా మార్చటానికే అని బిల్లు వారికి ఆమోదయో




గ్యం కాదని విమర్శించింది. ఈ బిల్లుచట్టంగా ఆమోదించబడితే తెలుగు రాష్ట్రాలలో ముస్లింలు ఏ రాజకీయ పార్టీని విశ్వసిస్తారనే చర్చవిస్తృతంగా జరుగుతూనే ఉంది. ముస్లింలు రెండు రాష్ట్రాలలో గణనీయంగా ఉండటం చేత వారి ఓటు బ్యాంక్ ఎటువైపు మొగ్గుతుంది రాబోయే ఎన్నికలలో అన్నదే ఆసక్తికరంగా ప్రస్తుతం జరిగిన లోక్‌సభ రాజ్యసభ బిల్లును పాస్ చేయటంతో మారింది. ఎ.పిలో కూటమిలోని పార్టీలు బిల్లు కోసం తేడాలేకుండా ఓటువేశారు. బిల్లు పార్లమెంటులో తెచ్చినది అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి అవసరం చేత! అయితే అటు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఇటు విపక్షంగా ఉన్న బి.ఆర్.ఎస్ ముస్లిం ఓటర్లు తమ వైపే మొగ్గాలని తాపత్రయపడుతున్నారు. కాంగ్రెస్ బిల్లుకు వ్యతిరేకంగా ఉండటం చేత తెలంగాణలోని అధికార పక్షానికి ఇబ్బంది లేదు. అదే విధంగా మజ్లీస్ ఒవైసీ పార్టీకి కూడా ఆ పార్టీ ముస్లింలకు అనుకూలంగా ఎల్లవేళలా పనిచేసే పార్టీ కావడంతో వారి ఓటు బ్యాంక్ ఎప్పుడూ చెక్కుచెదరలేదు. కానీ బి.ఆర్.యస్‌తోపాటు ఇతర పార్టీలకు ఇబ్బంది కలిగించే విధంగా ఓట్లు పోలింగప్పుడు చెదిరిపోయాయని పరిశీలకులు భావిస్తున్నారు.

సంఖ్యాపరంగా రాజ్యసభలో సభ్యుల ఓట్లు పార్టీలపరంగా పడ్డట్లు లెక్కలలో కనపడటం లేదు. 128 మంది బిల్లుకు అనుకూలంగా, 95మంది వ్యతిరేకంగా ఓట్లు వినియోగించుకున్నారు. ఇది విపక్షానికి ఆశ్చర్యం కలిగించే పరిణామమే. ఇండియా బ్లాక్‌కు 81 మంది మాత్రమే ఉన్నారు. బిజెపి 98 మెంబర్లకంటే తక్కువ. ఆరుగురు వారివారి కారణాల వల్ల ఓటింగ్‌లో పాల్గొనలేదు. బిల్లుకు వ్యతిరేకంగా ఎఐఎడియంకే, బిఆర్‌యస్, వైఎస్ఆర్‌సిపి, బిజెడిసభ్యులు వేసి ఉండవచ్చు. లోక్‌సభలో వక్ఫ్‌బోర్డు సపోర్టు విషయంలో వివిధ పార్టీలు భిన్నమైన తీరు కనపర్చాయి. జనతాదళ్(యు) శివసేన పూర్తి సపోర్టుఇచ్చింది. లోక్ జనశక్తిపార్టీ (రామ్‌విలాస్) జాగ్రత్తగా సపోర్టు ఇస్తే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రభుత్వాలకు వక్ఫ్‌బోర్డు కంపోజిషన్ విషయంలో కొంత వెసులుబాటు కల్పిస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ముస్లింలకు కూటమిలోని పార్టీలు ఏవిధంగా ఇంతకు పూర్వం సహాయపడింది కూడా లోక్‌సభలో ఈ పార్టీలు ప్రస్తావించడం జరిగింది. రామ్‌విలాస్ (యల్.జె.పి) ప్రభుత్వాన్ని పొగడకుండా బిల్లులో పారదర్శకత, బాధ్యత ఉండటం వల్లసపోర్టు చేస్తున్నట్లు చెప్పారు. అయితే మెజార్టీ ముస్లిం ఎంపీలు, వక్ఫ్‌బోర్డులో నాన్ ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించడాన్ని వ్యతిరేకించారు. అసదుద్దీన్ ఓవైసీ రాజ్యాంగ విధానాలను ఈబిల్లు వ్యతిరేకిస్తుందని అభిప్రాయపడ్డారు. కొందరుటిటిడి (తిరుమల బోర్డు) ప్రస్తావన కూడా తెచ్చి ఆబోర్డులో ముస్లింలకు ప్రాతినిధ్యం లేదుకదా మరి ఈబోర్డులో నాన్ ముస్లింలకు ప్రాతినిధ్యం ఎందుకని తప్పుపట్టారు. కాంగ్రెస్ ఎంపిలు, డియంకే ఎంపిలు, సుప్రీంకోర్టుకు న్యాయం కోసం ఈ బిల్లుకు వ్యతిరేకంగా వెళ్తామని చెప్పారు. మైనార్టీ వెల్‌ఫేర్ హెడ్స్ ఈబిల్లును వ్యతిరేకించడానికి కలిసిపోరాడేందుకు నిశ్చయించుకున్నారు. నాన్‌ముస్లిం ప్రాతినిధ్యం బోర్డులో మెజార్టీగా ఉండదు. కాబట్టి భయపడాల్సిన అవసరంలేదని యూనియన్ మైనార్టీ ఎఫైర్స్ మంత్రి కిరణ్ రిజిజు హామీ ఇవ్వటం విశేషం. మొత్తానికి ఎన్.డి.యే కూటమి బిజెపిఆధ్వర్యంలో వక్ఫ్‌బోర్డు, ఎమెండ్‌మెంటు బిల్లునూ రెండు సభలలోనూ ఆమోదింపచేసుకొని విపక్షాలపై విజయాన్ని సాధించుకున్నట్లుగా పరిగణించవచ్చు. కానీ ప్రత్యేకంగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గుతుందని, తగ్గనిపక్షంలో ఉత్తరాది సభ్యులస్థాయిలో బహుళ సంఖ్యలో పెరగదన్న అభిప్రాయం. ముస్లింవర్గాలకు వక్ఫ్‌బోర్డు ఎమెండ్‌మెంటుచట్టం అన్యాయం చేస్తుందన్న అనుమాన నివృత్తిలో కేంద్రం ఏవిధంగా తీరుస్తుందో ఇప్పుడే ఎవరూ అంచనా వేయలేదు. కూటమి ప్రభుత్వానికి ఈ రెండు సమస్యలు పెద్దవి కాకుండా చూసుకోక తప్పదు. ●

## దేశాభివృద్ధిలో వైద్యరంగం పాత్ర

డి జె మోహన రావు

దేశాభివృద్ధి ప్రజల ఆరోగ్యంమీద ఆధారపడి ఉంటుంది. ఆదాయ అసమానతలు, పేదరికం, విద్య, సామాజిక చైతన్యం, వైద్యుల అందుబాటు, నివసించే ప్రదేశం, భౌతిక వాతావరణం, పర్యావరణం, కాలుష్యం, సామాజిక పరిస్థితులు, ప్రకృతి విపత్తుల్లాంటి అనేక అంశాలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఆరోగ్యం అంటే కేవలం ఎటు వంటి ఆరోగ్య సమస్యలు లేకపోవడమేకాదు. మనిషి శారీర కంగాను, మానసికంగాను, సామజికంగాను, ఆర్థికంగాను, తను ఉన్న పరిసరాలలో హాయిగా జీవించడాన్ని ఆరోగ్యం అంటారు. నానాటికీ దేశవ్యాప్తంగా కోట్లాది ప్రజల ఆరోగ్య హక్కుకు ముప్పు పెరుగుతోంది. కాలుష్యం వాతావరణ సంక్షోభానికి, స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే హక్కును దూ రం చేస్తోంది. వాయుకాలుష్యం ప్రతి ఐదు సెకన్లకు ఒక ప్రాణాన్ని తీస్తోంది. ప్రపంచంలో 140దేశాలు తమ రా జ్యాంగంలో ఆరోగ్యాన్ని మానవ హక్కుగా గుర్తించాయి. చాలా దేశాలు తమ ప్రజలు ఆరోగ్య సేవలను పొందేందుకు అర్హులని నిర్ధారించడానికి చట్టాలను ఆమోదించడం లేదా ఆచరణలో పెట్టడం గానీలేదు. నాణ్యమైన ఆరోగ్య సేవలు, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైనగాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం, మంచి పని పర్యావరణ పరిస్థితులు, స్వేచ్ఛను పొందే హక్కు ప్రతి ఉంది. మనదేశంలో రాజస్థాన్ ప్రభుత్వం ఆరోగ్య హక్కు బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఇది రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ అన్ని ప్రజారోగ్య సౌకర్యాలలో ఉచిత సేవలను పొందే హక్కును కల్పిస్తుంది. పశ్చిమ్ బంగా ఖేత్ మజ్దూర్ సమితీ కేసులో సుప్రీంకోరు సంక్షేమ రాజ్యంలో ప్రజల సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్య మని, ప్రజలకు తగిన వైద్య సదుపాయాలను అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంది. అలాగే పర్మానంద్‌కటారా వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో బాధితుడు అమాయకుడైనా, నేరస్థుడైనా సరే తగిన నైపుణ్యంతో ప్రాణాలను రక్షించడం వైద్యుని వృత్తిపరమైన బాధ్యత అని తెలి పింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కల్పిం చింది. అలాగే ఆర్టికల్స్ 38, 39, 42, 43, 47లలో రాష్ట్రాలు ప్రజలకు కల్పించవలసిన ఆరోగ్యానికి సంబం ధించిన బాధ్యతలను తెలుపుతున్నాయి. భారత్‌లో దాదాపు గా దేశ జనాభాలో 11.4శాతం మధుమేహంతో జీవిస్తు న్నారని 'లాన్సెట్' తెలిపింది. దాదాపు 13.6 కోట్ల మందికి ప్రీడయాబెటిస్ ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ అధ్యయనాలు తెలుపుతున్నాయి. వీటికి సాధారణ డయాబెటిస్ అదనం. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే పట్టణప్రాంతాల్లోనే మధుమే హం ఎక్కువ. దేశంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. పౌష్టికాహార లోపం మరోసవాలు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 5సంవత్సరాలలోపు వయస్సు ఉన్న పిల్లలలో 35.5శాతం మంది వయసుకు తగ్గ ఎత్తులేరు. 19.3 శాతం మంది ఎత్తుకుతగిన బరువులేరు. 32.1 శాతం మంది వారి వయస్సుకు తగ్గబరువు లేరు. 3శాతం మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 15 నుండి 49 మధ్య వయస్సు గల వారిలో 18.7 శాతం మందిలో పోషకాహం లోపం ఉంది. రక్తహీనత కూడా ఎక్కువ మందిలో ఉంది. ప్రపంచం లో తలసరి పడకల సంఖ్య తక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశం ఒకటి. ప్రతీ పదివేల జనాభాకు 15 పడకలు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యం పై పెట్టుబడి పెట్టడం, వ్యాధులను నివారించడం, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకు రావడంద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచాలి అనిజాతీయ ఆరోగ్య విధానం 2017 తెలిపింది. ఇది 2025 నాటికి క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశవ్యాధులు, మధుమేహం, అకాల మరణాలను 25 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ●

## ప్రజావాక్కు



### ట్రంప్ సుంకాల ఢంకా?

**తమతో** వాణిజ్య లావాదేవీలున్న దేశాలన్నింటిపైనా అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ సుంకాలఢంకా మోగించారు. ఆ దేశం, ఈదేశం అనిలేదు. పేద దేశాలనీ చూడలేదు. పెద్ద దేశాలనూ వదల్లేదు. అమెరికాకు దిగుమతి అయ్యే ప్రతీ వస్తువు పైనా కనిష్టంగా 10 శాతం నుంచి గరిష్టంగా 49శాతం దాకా సుంకాలను విధించారు. మన భారతదేశంపై 26శాతంతో విరుచుకుపడ్డారు. ఐరోపా దేశాలపై 20శాతం, చైనాపై 34 శాతం విధించారు. అయితే మన భారతదేశంపై 27శాతం సుంకాలు అదనంగా అమల్లోకి వస్తాయని శ్వేతసౌధంపత్రాల్లో ఉన్నట్లుగా పత్రికల్లో వస్తున్న కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మరోపక్క అమెరికా విధించిన ఈ సుంకాలపై ప్రపంచ దేశాలన్నీ మండిపడుతున్నాయి.

-దాసం వెంకటరెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లా

### ఉపాధి దొరకని గ్రామాలు

**ఈమధ్య** కాలంలో పురపాలికల్లో ఎక్కువ గ్రామాలు విలీనం కావడం వల్ల ఉపాధి హామీ ఆ పురపాలికల చుట్టూ పక్కల గ్రామాలలో ఉండడం లేదు. అయితే పట్టణాలలో జానాభా శాతంపెరుగుతున్న నేపథ్యంలో తాగునీటికి ఇబ్బంది ఫామ్ అయ్యే అవకాశం ఉంటుంది. అయితే పట్టణాలలో కూడా పెద్ద నీటి కుంటల ఏర్పాటు చేయాలి. అలాగే ప్రభుత్వం సెర్ప్ ఆధ్వర్యంలో నైపుణ్యశిక్షణ సెంటర్స్ ఫామ్ చేసి యువతకు అందులో శిక్షణ ఇస్తూనే రోజు వారి కూలి చెల్లించాలి తరవాత వారిని స్వయం యజమానులుగా రూపాంతరం చెందించే విధంగా తయారు చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### ఉపాధ్యాయులకు ప్రోత్సాహం

**కాస్త** ఆదాయం బాగుండే కుటుంబాలు వారి బిడ్డలు కేవలం ప్రైవేట్ కార్పొరేట్ బడులలోనేఎక్కువ శాతం మార్కులు తెగలరని, వృత్తివిద్యా కోర్సులకు కార్పొరేట్ సంస్థలు చేసేవిపరీత ప్రచారానికి మొగ్గుచూపుతున్నారు. ఒక విద్యార్థి తన క్రమశిక్షణ, చదువుపై శ్రద్ధ, ఉపాధ్యాయుల నుండి ఎన్నో విషయాలు నేర్చుకొనే తత్వం ఉన్నప్పుడు పోటీ పరీక్షల విషయంలో ఉన్నత ర్యాంక్ పొందగలరు. అజమాయిషీ, ఉపాధ్యాయులకు కూడా తగిన గుర్తింపు, ఉత్సాహం పెంచితే ప్రయోజనాలు సాధించవచ్చు.

- బొల్లోజు మేఘనాధ్, విశాఖపట్నం

### వక్ఫ్‌బిల్లుకు ఎపి ఆమోదం

**వక్ఫ్‌బిల్లు** సవరణ చట్టానికి దక్షిణాది రాష్ట్రాలు తమ వ్యతిరేకతను ఓటింగ్ ద్వారా తెలియజేయగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం తన ఆమోద ముద్రను వేసింది. ఆలాగే పార్లమెంటు సీట్ల డిలిమిటేషన్ విషయంలోనూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌నిర్వహించిన సమావేశానికిఆంధ్రప్రదేశ్ హాజరు కాలేదు. కాదు కూడా. కేంద్ర ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నా, ఏ చట్టం చేసినా తప్పక ఒప్పుకోక తప్పదు. తెలుగుదేశం ప్రభుత్వం బి.జె.పి.తో కూడిన ఎన్.డి.ఎ. భాగస్వామి. తెలుగు రాష్ట్రం విడిపోయిన తరువాత ఎ.పి. దేశంలోనే అతి బీద రాష్ట్రం అయిపోయింది. రాష్ట్రం గత దశాబ్ద కాలంగా ఏ రంగంలోనూ అభివృద్ధి చెందలేదు. రాజధాని లేదు. పరిశ్రమలు లేవు. పోలవరం ప్రాజెక్టు అలానే ఉంది. రోడ్లు, వంతెనలు మొదలైనవి ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. ఇవన్నీ పూర్తి చేయాలంటే కోట్లాది రూపాయలు కావాలి. రాబడి లేదు. ఖర్చు విపరీతం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అనేక దారులు పరిశీలిస్తున్నారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### గురుకులాలలో డిప్యూటేషన్ రద్దు చేయాలి

**గురుకులాలలో** టీచర్స్ పోస్టులను గత సంవత్సరంలో 9210 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. సంవత్సరం పూర్తి కాక ముందే మళ్లీ డిప్యూటేషన్ అని అధికారులు అంటున్నారు ఈ విధానానికి స్వస్తి పలకాలి. సాంక్షన్ అయిన పోస్టులను కూడా విధులు నిర్వహిస్తున్నవారిని వేరే ప్రాంతానికి డిప్యూటేషన్ అని పంపించడంసరికాదు. ఈవిధానాన్ని రద్దుచేయాలి. డిప్యూటేషన్ విధానం వలన వికలాంగులైన టీచర్స్ లెక్చరర్స్, మహిళా టీచర్స్ లెక్చరర్స్ ఇబ్బందులు పడుతున్నారు. కనుక వీరికివచ్చే విద్యాసంవత్సరం డిప్యూటేషన్ రద్దుచేసి ఎక్కడ పోస్టులుంటే అక్కడనే ఉండేవిధంగా చూడాలి.

- రాపాక, రవీందర్ జనగాం

### భూములను అమ్ముకుంటున్న ప్రభుత్వాలు!

**భారతదేశంలో** మధ్యభాగంలోని నివసిస్తున్న ముస్లింలు వారికి కేటాయించబడిన, వారుసంపాదించుకున్న భూములపై రాజ్యాంగ సవరణ పేరుతో ఇబ్బంది పెట్టడం మంచిదికాదు. తెలంగాణ రాష్ట్రంలో సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ యూనివర్సిటీ భూము లను అమ్ముకోవడానికి ప్రస్తుత ప్రభుత్వం చూస్తున్నది. పూర్వం భూములను వ్యక్తులు అమ్ముకునేవారు ఇప్పుడు ప్రభుత్వాలు ప్రభుత్వాధి నేతలేచేస్తున్నారు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

మనవి

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpagevaarta@gmail.com)

## చదువు భారం కాదు.. భవిష్యత్తుకు భరోసా

జి. అజయ్ కుమార్

పేదవాడు అయినా, ధనికుడు అయినా తమ పిల్లలకు ఇవ్వాల్సిన సంపద మంచి చదువు. చదువంటే పుస్తకాలు, మార్కులు, ఉద్యోగాలు మాత్రమే కాదు నిన్ను నువ్వు సంస్కరించుకునే సాధనం, నీ మీదనీకు నమ్మకాన్ని కలిగించే ఆయుధం, విలువలను నేర్చుకునే అస్త్రం. సమాజంలో నిన్ను నువ్వు ఉన్నంతగా తీర్చిదిద్దుకోవడానికి వున్న అవకాశం. చదువు అనేది వ్యక్తి జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని మార్చే అత్యంత ప్రభావశీలమైన సాధనం. అయితే, సమకాలీన పరిస్థితుల్లో, విద్యార్థులు చదువును భారంగా భావిస్తున్నారు. అలా భావించడానికి అనేక కారణాలు ఉన్నాయి. మార్కుల పోటీ, ర్యాంకుల ఒత్తిడి, సామాజిక, కుటుంబ ఒత్తిళ్లు, ప్రస్తుత విద్యావిధానం వీటిలో కొన్ని. కానీ, చదువు అసలు ఉద్దేశం ఇదికాదు. చదువు ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే అత్యంత శక్తివంతమైన మార్గం. నిన్ను ఉన్నస్థితిని నుండి ఉన్నతస్థితికి మార్చగలిగే ఒకే గొప్ప సాధనం. పేదరికాన్ని, సమాజంలో అసమానతలను తగ్గించగలిగే ఆయుధం. అలాంటి విద్య భారం కాకుండా ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే దిక్సూచిగా మారాలంటే వ్యవస్థలో కొన్ని మార్పులు రావాలి. విద్యార్థులపై తల్లిదండ్రులు, సమాజం, స్కూళ్లు అధికంగా ఒత్తిడి పెడుతున్నారు. ప్రతిభను అభివృద్ధి చేయడానికి మద్దతు ఇవ్వాల్సిన వారు, మార్కులు, ర్యాంకుల కోసం విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడిని పెంచుతున్నారు. ఇది విద్యార్థుల్లో చదువు పట్ల అనాసక్తిని భయాన్ని పెంచుతుంది. విద్యార్థుల ప్రతిభను కేవలం మార్కుల రూపంలో మాత్రమే కొలవడం వల్ల వారిలో సహజమైన ప్రతిభను నైపుణ్యాన్ని నేర్పును అవగాహన చేసుకునే అవకాశం తగ్గిపోతుంది. మన విద్యావిధానం బోధనా పద్ధతులు ఇంకా పాత పద్ధతుల్లోనే ఉన్నాయి. విద్యార్థులు గ్రహించేందుకు, అర్థం చేసుకునేందుకు సులభంగా ఉండేవిధంగా ప్రయోగాత్మక విద్యను అందించడంలో లోపంఉంది. బట్టీ చదువులు, విద్యార్థిని ఒత్తిడిలో నెడుతున్నాను, కాన్సెప్ట్ అర్థం కాక చదువంటే భయంగా మారే పరిస్థితి వచ్చింది. విద్యార్థుల వ్యక్తిగత అభిరుచులకు విరుద్ధంగా, కోర్సులను లేదా విద్యా విధానాన్ని ప్రేరేపించడం, వారికి ఇష్టమైన కోర్సులలో కాకుండా తల్లిదండ్రుల ఇష్టాలను పిల్లలపై రుద్దడం వల్ల తెలియకుండానే విద్యార్థులు ఒత్తిడికిలోనై చదువులో రాణించలేక తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. విద్య అంటే కేవలం పుస్తకాల పరిధిలోనే కాదు, ఇది జీవిత నైపుణ్యాలను, మానసిక స్థైర్యాన్ని, సామాజిక అవగాహనను కూడా అందించాలి. కానీ మన వ్యవస్థలో దీనికి తగిన ప్రాముఖ్యత ఇవ్వడం లేదు. మంచి విద్యవల్ల మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. చదువు పూర్తయిన తర్వాత స్థిరమైన ఆదాయం పొందే అవకాశం పెరుగుతుంది. సమాజంలో గౌరవం హోదా లభిస్తాయి. చదువుద్వారా విశ్లేషణాత్మక ఆలోచనా విధానం పెరుగుతుంది. సమస్యలను పరిష్కరించగలిగే నేర్పు పెరుగుతుంది. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే ధైర్యం వస్తుంది. అలాగే ఏదైన సాధించగలమనే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. చదువు ద్వారా ప్రజల్లో సమానత్వం, అవగాహన, బాధ్యతలు పెరుగుతాయి. ఒక సమర్థమైన పౌరుడిగా ఎదగడానికి ఇది తోడ్పడుతుంది.



మంచి విద్య ద్వారా వ్యక్తి తన జీవితాన్ని స్వతంత్రంగా నిర్ణయించుకునే సామర్థ్యాన్ని పొందగలడు. భావవ్యక్తీకరణ పెరుగుతుంది, మంచి ఏదో చెడు ఏదో నిర్ణయించుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఒక మంచి విద్యతో ఎదిగిన వ్యక్తి తన కుటుంబాన్ని, సమాజాన్ని అభివృద్ధి చేసేందుకు తోడ్పడతాడు. తద్వారా సమాజంలో మెరుగైన జీవన ప్రమాణాలు విలువలు ఏర్పడతాయి. వారి వారసత్వం కూడా ఉన్నత విలువలతో సమాజాభివృద్ధికి తోడ్పడే అవకాశం వుంది. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ప్రాక్టికల్ లెర్నింగ్‌ను అందించాలి. పరిశోధనాత్మకంగా విద్యను రూపొందించడం వల్ల వారు ఇష్టంగా నేర్చుకుంటారు. వారికి సులభంగా అర్థమవుతుంది. విద్యార్థులను ర్యాంకుల కోణంలో కాకుండా, వారి సామర్థ్యాలను అభివృద్ధి చేసేవిధంగా ప్రోత్సహించాలి. వారిలోని సహజ నైపుణ్యాలను గుర్తించి అందులో ఎదిగేలా తోడ్పాటును అందించాలి. ప్రతివిద్యార్థిలోని ప్రత్యేకతను గుర్తించి, వారి అభిరుచులకు అనుగుణంగా విద్యను అందించాలి. వినూత్న పద్ధతిలో వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి. దాని వలన విద్యార్థులలో నేర్చుకోవాలనే ఆసక్తి మరింత పెరుగుతుంది. పిల్లలపై ఒత్తిడిని తగ్గించి, వారి అభిరుచులను ప్రోత్సహించేలా తల్లిదండ్రులు మారాలి. వారికి ఎందులో ఇష్టం ఉందో తెలుసుకొని ఆ దిశగా ప్రోత్సహించాలి. అంతేకానీ తమ ఇష్టాలను పిల్లలపై బలవంతంగా రుద్దడం చేయకూడదు అది చాలా ప్రమాదం. గ్రామీణ ప్రాంతాల్లో విద్యనుఅందుబాటులోకి తేవాలి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు కావాల్సిన వనరులను అందించాలి. విద్యార్థులు చదువుతోపాటు కళల్లో, క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకునేలా అవకాశాలు ఇవ్వాలి. నేడు చదువు కార్పొరేట్ కబంధహస్తాలలో వ్యాపారంగా మారింది. ఎంతోమంది తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పగా చదివించాలని స్థోమతకు మించి అప్పులు చేసి మరి కార్పొరేట్ విద్యాలయాలలో చదివిస్తున్నారు. అది చాలావరకు పిల్లలపై ఒత్తిడిని తల్లిదండ్రులపై అప్పులను పెంచుతుంది. చివరికి తల్లిదండ్రుల అంచనాలు అందుకోలేక పిల్లలు తీవ్రమైన నిర్ణయాలు తీసుకుని కన్నవారికి, ఆత్మీయులకు తీవ్రమైన శోకాన్ని మిగిలిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వాలు వాటిపై దృష్టి పెట్టి సర్కారుబడులలో నాణ్యమైన విద్యను అందించి అలాగే కార్పొరేట్ విద్య కూడా మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండేలా చూస్తే నాణ్యమైన, విలువలతో కూడిన చదువు అందరికి అందే అవకాశం ఉంటుంది. డబ్బు ఎలాగైనా సంపాదించవచ్చు కానీ సమాజంలో గౌరవం, హోదా, విలువలు, సంస్కారం వంటివి మంచి నాణ్యమైన చదువుతోనే సాధ్యమవుతుంది అనేది అక్షర సత్యం. చదువును విలాసవంతమైన వస్తువుగా మారకుండా నిత్యావసర వస్తువులా అందరికి అందుబాటులో వుండేలా చూడాలి అప్పుడే వ్యవస్థలో మార్పువస్తుంది. అది భవిష్యత్తును తీర్చిదిద్దే వరం. విద్యార్థులు ఆనందంగా నేర్చుకోవడానికి ఒక అనువైన పర్యావరణాన్ని కల్పించాలి. విద్యాపరంగా, మానసికంగా, సామాజికంగా అభివృద్ధి చెందే విధంగా విద్యా విధానాన్ని మార్చాలి. చదువును భయపడే అంశంగా కాకుండా, ఆసక్తిగా నేర్చుకునే అంశంగా మార్చినప్పుడు, అది నిజమైన అభివృద్ధికి దారితీస్తుంది. విద్యార్థులు చదువును ఒత్తిడిగా కాకుండా, ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించేఆయుధంగా చూడాలి మార్కుల ఫలితాలు, ర్యాంకుల ఆధారంగా చదువును చూడకూడదు, పరీక్షల్లో ప్రతికూల ఫలితాలు వచ్చినా పిల్లలకు తల్లిదండ్రులు, సమాజం, విద్యాలయాలు మద్దతుగా నిలవాలి. అప్పుడే వారిలో ఒత్తిడి తగ్గి సరైన దారిలో నడిచే అవకాశం ఎక్కువగా వుంటుంది. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వాల్సిన అసలైన సంపద విలువలతో కూడిన విద్య సంస్కారంతో కూడిన చదువు మాత్రమే. అదే వారి పిల్లలను ఉన్నత శిఖరాల వైపు మళ్లిస్తుంది. ●

# పెట్రో,డీజిల్‌పై రూ.2 ఎక్సైజ్ సుంకం పెంపు

## రిటైల్ ధరలపై ఎలాంటి ప్రభావం ఉండదన్న కేంద్రం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 7:** కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్‌పై రెండురూపాయలు చొప్పున ఎక్సైజ్ సుంకం పెంచింది. లీటరుకు రెండురూపాయలు చొప్పునపెంచుతూనే రిటైల్‌ధరలు కూడా ఆమేరకు పెరుగుతాయన్న భయాందోళనలను కేంద్రం కొట్టివేసింది. ఇది సుంకంల్లో పెంపు మాత్రమేనని రిటైల్‌ధరల్లో ఎలాంటి మార్పులు ఉండవని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు స్పష్టం చేసాయి. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా ఈసుంకాలు సర్దుబాటు అవుతాయని వెల్లడించింది. ఇప్పటివరకూ మాస్ట్ పెట్రోలుపై లీటరుకు 13రూపాయలు, డీజిల్‌పై పదిరూపాయల వరకూ పెంచింది. మంగళవారం నుంచి కూడా పెంచిన ధరలు అమలులోకి వస్తాయని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. వస్తున్లేను, సుంకంల్లోను ఎలాంటి మార్పులు వచ్చినా అవి వినియోగదారులపైనే భారం పడుతోంది. అయితే కేంద్రం మాత్రం ఈ పెంచిన ధరలు వినియోగదారులపై ఎలాంటి ప్రభావం ఉండదని, అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా మార్పులు ఉంటున్నందున కష్టమర్లకు భారం కాబోదని చెపుతున్నారు. అంతర్జాతీయంగా ముడి చమురుధరలు 2021 ఏప్రిల్‌నుంచి కూడా భారీ గానే తగ్గాయి. అమెరికా, చైనాలు మాంద్యం భయాలతో ఉండటంతో చమురు డిమాండ్ కూడా తగ్గుతుందన్న అంచనాలున్నాయి. బ్రెంట్ ఫ్యూచర్స్‌లో కూడా 2.43లేదా 3.7 శాతంచొప్పున తగ్గి బ్యారెల్‌కు 63.15డాలర్లుగా నిలిచాయి. సోమవారం యుఎస్ టెక్సాస్ ఇంటర్మీడియేట్ ముడిచమురు ఫ్యూచర్స్ 2.42 డాలర్లుకాన లేదా 3.9 శాతంగాని తగ్గి 59.57 డాలర్లుగా నిలిచినట్లు కేంద్రం ప్రకటించింది. దేశంలోని చమురు అవసరాలన్నీ కూడా భారత్ దిగుమతులపైనే ఆధారపడి ఉందన్న సంగతి తెలిసిందే. అయితే పెరిగిన ధరలు రిటైల్ మార్కెట్‌పై ప్రభావం ఉండదని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. 11 ఏళ్ల మోదీ పాలనలో ఎక్సైజ్ సుంకాన్ని అంతర్జాతీయ ధరలు తగ్గినప్పుడల్లా పెంచుతూ వచ్చింది. 2014 నవంబరునుంచి 2016 జనవరివరకూ చూస్తే ఎక్సైజ్‌సుంకం పెంచుతూ వచ్చింది. తొమ్మిదిసార్లు సుంకం పెంచింది. ఈ తొమ్మిది సార్లలో పెట్రోలోరేటు 11.77 రూపాయలు పెరిగితే డీజిల్ 13.47 రూపాయలు పెరిగింది. దీనితో ఎక్సైజ్ సుంకాల వసూళ్ల ద్వారా 2.42 లక్షలకోట్లుగా 2016–17లో సమకూరింది. అలాగే 2017 అక్టోబరులో కేంద్రం ఎక్సైజ్‌సుంకం రెండురూపాయలు తగ్గించింది. ఆ తర్వాత 1.50 రూపాయలు చొప్పున తగ్గించింది. ఆ తర్వాత 2019 జులైలో లీటరుకు రెండురూపాయలు పెంచింది. 2020 మార్చి 2020 మేనెలల్లో వరుసగా 13 రూపాయలు 16 రూపాయలు చొప్పున పెంచింది. ఆ తర్వాత కాలంలో రూ.13, రూ.16 చొప్పున తగ్గిస్తూ వచ్చింది. ప్రస్తుతండిల్లీలో లీటరుపెట్రోలు రూ.94.77లు, డీజిల్ లీటరు రూ.87.67గా కొనసాగాయి.




# బద్లాపూర్ ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు ఆగ్రహం

**ముంబయి, ఏప్రిల్ 7:** మహారాష్ట్రలోని ఠాణెజిల్లా బద్లాపూర్‌లోని ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై గత ఏడాది సెప్టెంబరులో జరిగిన లైంగిక దాడికేసు సంచలనం అయింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు అక్షయ్‌షిండే ఆ తర్వాత పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. దీనిపై ముంబయి హైకోర్టు సోమవారం కీలక ఆదేశాలు జారీచేసింది.కాల్పుల్లో పాల్గొన్న ఐదుగురు పోలీసులపై రెండురోజుల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మహారాష్ట్ర సర్కారును ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌పై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేయాలని క్రైమ్‌బ్రాంచ్ జాయింట్ పోలీస్‌కమిషనర్‌కు సూచించింది.జస్టిస్ రేవతి, మోహిత్‌దేరే, డాక్టర్ నీలగోఖలేతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలిచ్చింది. ఈకేసులో ఇప్పటివరకూ రాష్ట్రప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి చర్యలు రాష్ట్ర చట్టబద్ధతను, నేర న్యాయవ్యవస్థపై సామాన్యుల విశ్వాసం దెబ్బతింటుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం తరపు న్యాయవాది అమిత్‌దేశాయ్ దీనిపై వివరణ ఇస్తూ ఈ కేసును ఇప్పటికే సిబిఐ దర్యాప్తు చేస్తోందన్నారు. విస్తృతదర్యాప్తునకు అలహాబాద్ హైకోర్టు రిటైర్డ్ చీఫ్‌జస్టిస్ నేతృత్వంలో ప్రభుత్వం ఒక కమిషన్ ఏర్పాటుచేసిందన్నారు. హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వాలన్నారు. అయితే ఇందుకు హైకోర్టు బెంచ్ నిరాకరించింది.రెండురోజుల్లోగా సిట్‌కు అన్ని పేపర్లను సిఐడి అందచేయాలని ఆదేశించింది.




# విమానం గాలిలో ఉండగా ప్రయాణీకురాలి మృతి

## అత్యవసరంగా ఇండిగో విమానం లాండింగ్

**ఔరంగాబాద్, ఏప్రిల్ 7:** విమానంలోప్రయాణిస్తున్న ఒక వృద్ధురాలు అస్వస్థతకు గురికావడంతో ఆ విమానాన్ని అత్యవసర పరిస్థితుల్లో ల్యాండింగ్‌చేయాల్సి వచ్చింది. ఆదివారం రాత్రి ముంబయినుంచి వారణాసికి బయలుదేరిన ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. విమానంలోప్రయాణిస్తున్న సుశీలాదేవి(89) అస్వస్థతకు గురయింది. ఈమె ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ నివాసి. కొద్దిసేపటికే ఆమె ఆరోగ్యపరిస్థితి విషమించడంతో విమాన సిబ్బంది వెంటనే స్పందించారు. అక్కడికి సమీపంలోని ఛత్రపతి సంభాజీ నగర్‌లోని చికల్దానా విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేసారు. ఆదివారం రాత్రి 10 గంటలసమయంలో విమానం ల్యాండ్ అయింది. వైద్యబృందం సుశీలాదేవిని పరీక్షించింది. అప్పటికే ఆమె మరణించినట్లు వారు నిర్ధారించారు. విమానాశ్రయ అధికారి వివరాలప్రకారం ఆమె అస్వస్థతకు గురయినపుడు విమానం గాలిలో ఉంది. సిబ్బంది ఆమెకు సాయం చేయడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితంలేకపోయింది. అత్యవసర ల్యాండింగ్ తర్వాత స్థానిక పోలీస్‌స్టేషన్ అధికారులు ఇతర ప్రభుత్వపరంగా అన్ని చర్యలు పూర్తిచేసారని, తర్వాతనే మా ఇండిగో విమానం వారణాసివైపుప్రయాణం కొనసాగించిందన్నారు. సుశీలాదేవి మృతదేహాన్ని ఛత్రపతి సంభాజీనగర్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలకు తరలించారు.


# గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడి: 32 మంది మృత్యువాత



**టెల్‌అవీవ్, ఏప్రిల్ 7:** ఇజ్రాయెల్–హమాస్‌ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇజ్రాయెల్ వరుసదాడులతో పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా గాజాస్ట్రిప్‌పై టెల్‌అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో 32 మంది పాలస్తీనియన్లు మృతి చెందినట్లు పాలస్తీనా వైద్య అధికారులు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువమంది చిన్నారులు, మహిళలే ఉన్నారని తెలిపారు. ప్రతిగా ఇజ్రాయెల్ నగరాలపై హమాస్ రాకెట్లతో దాడులు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ వరుస దాడుల వల్ల గాజాలో ఆహార, ఔషధ నిల్వలు తగ్గుతున్నాయని రోజురోజుకు పరిస్థితులు నిరాశాజనకంగా మారుతున్నాయని ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ వారంలో గాజా, సిరియాపై ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడుల్లో 64 మంది మృతి చెందారు. గాజాలోనే 55 మంది పాలస్తీనియులు మరణించారని ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. తాజా వైమానిక దాడుల్లో మరణించిన వారిలో ఒక కుటుంబానికి చెందిన 9 మందితోపాటు ఐదుగురు పసిపిల్లలు, నలుగురు మహిళలు కూడా ఉన్నారని తెలిపాయి. హమాస్‌తో 17 నెలలుగా కొనసాగుతున్న పోరులో ఈ యేడాది జనవరి నుంచి కాల్పుల విరమణ అమలులో ఉన్నా, ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతో దాడులకు పాల్పడాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తమ సైన్యాన్ని ఆదేశించినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులకు ఆదేశించినట్లు ఇటీవల ఆయన ప్రకటించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవనున్న నేపథ్యంలో గాజాపై టెల్‌అవీవ్ వరుస దాడులకు పాల్పడుతుండడం గమనార్హం. ట్రంప్‌తో భేటీలో భాగంగా నెతన్యాహు హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధం, బందీల విడుదల, ఇరాన్ అణుసంక్షోభం, తమ దేశంపై విధించిన 17 శాతం టారిఫ్‌లపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి నెతన్యాహు వాషింగ్టన్ పర్యటనకు వెళ్లడం ఇది నాలుగోసారి.

# ట్రంప్ టారిఫ్‌ల దెబ్బతో అమెరికాకు తగ్గనున్న భారత్ ఎగుమతులు



**వాషింగ్టన్, ఏప్రిల్ 7:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ భారత్‌పై భారీగానే ఉండబోతోంది. ఈ ప్రభావంతో ఆ దేశానికి ఈ యేడాది భారత్ నుంచి ఎగుమతుల విలువ తగ్గనుందని ప్రముఖ డేటా అనాలసిస్ సంస్థ గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిషియేటివ్ అంచనా వేసింది. అమెరికా సుంకాలు పెరగడం వల్ల సముద్ర ఉత్పత్తులు, బంగారం, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాల నుంచి భారత్ చేసే ఎగుమతుల విలువ ఈ యేడాది 5.76 బిలియన్ డాలర్ల మేర తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది. అయితే ఎంపిక చేసిన ఉత్పత్తి విభాగాల్లో భారత్‌కున్న పోటీతత్వం కొన్ని నష్టాలు తగ్గించడంలో సహాయపడుతుందని పేర్కొంది. స్వల్ప లాభాలు సాధించగల రంగాల్లో వస్త్ర తయారీ, దుస్తులు, సిరామిక్ ఉత్పత్తులు, అకర్బన రసాయనాలు, ఫార్మా ఉత్పత్తులు ఉన్నట్లు వెల్లడించింది. ప్రతీకార సుంకాల చర్యల్లో భాగంగా భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 26 శాతం టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. 'వివరణాత్మక వాణిజ్య డేటా, టారిఫ్ షెడ్యూళ్ల ప్రకారం.. 2025లో భారత్ నుంచి అమెరికాకు ఎగుమతుల్లో 5.76 బిలియన్ డాలర్లు లేదా 6.41 శాతం క్షీణత నమోదవుతుందని అంచనా వేస్తున్నాం' అని గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిసియేటివ్ (జిటిఆర్ఐ) వెల్లడించింది. 2024లో అమెరికాకు భారత ఎగుమతుల విలువ 89.81 బిలియన్ డాలర్లుగా ఉంది. అనేక కీలక ఉత్పత్తి రంగాల ఎగుమతుల్లో తగ్గుదల కనిపించే అవకాశం ఉందని జిటిఆర్ఐ అంచనా వేసింది. చేపలు, ఇతర సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు 20.2 శాతంచ ఇనుము, ఉక్కు ఎగుమతులు 18 శాతం, వజ్రాలు, బంగారం ఉత్పత్తుల ఎగుమతులు 18 శాతం, వజ్రాలు, బంగారం ఉత్పత్తులు 15.3 శాతం, వాహనాలు, విడిభాగాల ఎగుమతులు 12.1 శాతం, ఎలక్ట్రికల్, టెలికాం, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ఎగుమతులు 12 శాతం మేర తగ్గే అవకాశం ఉందని వివరించింది.

# విరాళాల్లో ఎక్కువ బిజెపికే..

## నివేదికలు బయట పెట్టిన ఏడిఆర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** జాతీయ పార్టీలు 2023–24 సంవత్సరంలో సాధించిన విరాళాలను అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఎడిఆర్) బయటపెట్టింది. ఈప్రకారం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అత్యధిక విరాళాలు అందాయి. ఆ పార్టీకి రూ. 2243కోట్లు సమకూరాయి. ఇక అన్నిపార్టీలకు వచ్చిన విరాళాల మొత్తం రూ. 2544.28 కోట్లుగా ఉంది. గత ఏడాది ఈసంఖ్య రూ.12,547 కోట్లుగా ఉంది. ఈ ఏడాది వచ్చిన మొత్తం విరాళాల్లో ఒక్క కాషాయ పార్టీయే 88శాతం వరకూ వచ్చాయి. విరాళాల్లో 211 శాతం పెరుగుదల కనిపించింది. ఇక ఆ తర్వాత రూ.281 కోట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంది. ఆమ్ ఆద్మీపార్టీ, సీపిఎం నేషనల్ పీపుల్స్ లాంటి పార్టీలకు తక్కువ మొత్తంలో విరాళాలు వచ్చాయి. ఇక బిఎస్పీ మరోసారి తమకు ఎలాంటి విరాళాలు రాలేదని ప్రకటించింది.



# మహానగరాల్లో తరచూ జరుగుతాయ్.. జాగ్రత్తగా ఉండాలి

## లైంగిక వేధింపులపై కర్ణాటక హోంమంత్రి వ్యాఖ్యలపై రగడ

**బెంగళూరు, ఏప్రిల్ 7:** లైంగిక వేధింపుల పరంగా కర్ణాటక హోంమంత్రి జి.పరమేశ్వర చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇపుడు రచ్చకెక్కాయి. ఇటీవల బెంగళూరునగరంలో ఒకయువతిపై లైంగిక దాడిజరిగిన విషయంపై మాట్లాడుతూ బెంగళూరు వంటి పెద్దపెద్దనగరాల్లోని వీధుల్లో మహిళలపై ఇటువంటి ఘటనలు తరచుగా జరుగుతుంటాయని ఆయన అన్నారు. అయితే ఆ యువతిపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని పోలీసులుఅదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఆతడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈఘటనపై ఇప్పటికే కమిషనర్‌తో మాట్లాడినట్లు పరమేశ్వర చెప్పారు. ఇలాంటిఘటనలు మళ్లీ జరక్కుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని బహిరంగప్రదేశాల్లో నిరంతరం పోలీసులుపెట్రోలింగ్ కొనసాగించాలని హోంమంత్రి ఆదేశించారు. అయితే మంత్రిచేసిన వ్యాఖ్యలపై నెటిజన్లు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. మహిళలను వేధిస్తున్న ఆకతాయిపై కఠినచర్యలు తీసుకో కుండా అత్యున్నతస్థానంలో ఉన్న వ్యక్తులు ఈవిధమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడుతున్నారు. సుద్ద గుంటెపాల్య ప్రాంతంలోని ఒక వీధిలో ఇద్దరు యువతులు నడుచుకుంటూ వెళుతుండగా ఒక వ్యక్తి ఒక్కసారిగా వెనకనుంచి వచ్చి వారిలో ఓ యువతిని అసభయంగా తాకి అక్కడినుంచి పరారయ్యాడు. ఏంజరుగుతుందో తెలియక షాక్ అయిన యువతులు భయంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయనప్పటికీ ఈ సంఘటన విడియో సోషల్ మీడియాలో వైరల్‌కావడంతో మొత్తం వెలుగులోకివచ్చింది.బెంగళూరులో గతంలోనూ ఇలాంటిఘటనలు జరిగాయని అటువంటి ఆకతాయిలకు పోలీసులు తగిన బుద్ధి చెప్పాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. విడియో ఆధారంగా పోలీసులు కేసునమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నామని ప్రకటించారు.

# యువతకు ఇస్తామన్న ఉద్యోగాలేవీ..

## భయపడి పారిపోతున్న సంకీర్ణ సర్కార్ బీహార్ ఎన్ఎస్‌యుఐ ర్యాలీలో రాహుల్ గాంధీ



**బెగుసరాయ్(బీహార్), ఏప్రిల్ 7:** బీహార్‌లోని సంకీర్ణ ప్రభుత్వం యువతకు ఇస్తామన్న ఉద్యోగాలేవీ, భయపడి పారిపోకండి యువతకు ఉపాధిచూపించాలని ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ఎన్ఎస్‌యుఐ నేషనల్ ఇన్‌ఛార్జి కన్హయ్యకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. యువతకు ఉద్యోగాలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. బీహార్‌ప్రభుత్వ అధికారులు, రాజకీయ నేతలు పారిపోవద్దని యువతకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వంచేస్తున్న తప్పుడు ప్రచారాలు విని ప్రజలు ఇకపై మోసపోరన్నారు. తమ భవితవ్యాన్ని తాము రాసుకోడానికి బీహార్ యువత సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమానికి ముందు ఆదివారం రాహుల్ మీడియాతో మాట్లాడుతూ బీహార్‌లో నిర్వహిస్తున్న వైట్ టీషర్ట్ ఉద్యమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లడం ఆపాలని అందరం కలిసి రాష్ట్రంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం నిరుద్యోగం, ప్రైవేటీకరణ పేపర్ లీక్‌లు మొదలైన సమస్యలపై పోరాటంచేద్దామని పిలుపునిచ్చారు. రాహుల్‌మాటలపై బిజెపి స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీకి మరో పరాజయం రాబోతోందని ఎద్దేవాచేసారు. ఇప్పటివరకూ జరిగిన ఎన్నికల్లో రాహుల్‌గాంధీ మొత్తం కాంగ్రెస్ ఓడను ముంచేసారు. బీహార్‌లో కూడా అదే జరుగుతుందన్నారు. ఆయన ఎక్కడికి వెళితేఅక్కడ కాంగ్రెస్ మునిగిపోతుంది. ఛత్తీస్‌గఢ్ హరియాణా రాజస్థాన్, మధ్యప్రదేశ్; మహారాష్ట్ర ఢిల్లీ ఎన్నికల్లో ఆ విషయం ఇప్పటికే స్పష్టం అయిందని బీహార్‌లోకూడా కాంగ్రెస్‌ను ముంచేయడానికి బయలుదేరారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్‌జైస్వాల్ దుయ్యబట్టారు. ఈ ఏడాదిచివరిలో బీహార్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలో 40సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను ప్రకటించింది. బీహార్‌లో అయినా గెలుపొందాలని కాంగ్రెస్‌నేతలు కొత్త వ్యూహాలు రచిస్తున్నారు. మళ్లీ అధికారం దక్కించుకోడానికి ఎన్డీయే ప్రభుత్వం సిద్ధం అవుతోంది.

# సిఎం పదవిపై స్పష్టత ఇస్తేనే కెపిసిసి వదిలేస్తా..

## హైకమాండ్‌కు స్పష్టం చేసిన డికె శివకుమార్

**బెంగళూరు, ఏప్రిల్ 7:** కర్ణాటక కాంగ్రెస్‌లో మరో కుమ్ములాట రేగింది. కర్ణాటక పిసిసి అధ్యక్షపదవి వీడేందుకు డికెశివకుమార్ ససేమిరా అన్నారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆయన తేల్చి చెప్పారు. రెండురోజుల ఢిల్లీ పర్యటన తర్వాత ఆయన బెంగళూరుకు తిరిగివచ్చారు. ఢిల్లీ పర్యటనలతో శివకుమార్‌తోపాటు సీఎం సిద్ధరామయ్య ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎఐసిసి పెద్దలను కలిసారని సమాచారం. తనకు సీఎం పీఠం విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చేవరకూ కెపిసిసి అధ్యక్షపదవిని వీడేదిలేదని అధిష్టానానికి డికె స్పష్టంచేసినట్లు పార్టీ వర్గాలు చెపుతున్నాయి. దీనితో ఈ ఏడాది చివరిలో జరగనున్న జిల్లా పరిషత్, తాలూకా పంచాయితీల ఎన్నికలు ముగిసే వరకూ కెపిసిసి నాయకత్వ మార్పులేనట్లేనని సీఎం సిద్ధరామయ్య ఆతని వర్గం మంత్రులకు ఎఐసిసి పెద్దలు తెలియజేసారు.

# ట్రంప్ దారికొచ్చిన వియత్నాం, తైవాన్?



**వాషింగ్టన్, ఏప్రిల్ 7:** అమెరికా భారీగా విధించిన సుంకాల దెబ్బకు వియత్నాం, తైవాన్ డొనాల్డ్ ట్రంప్ దారికొచ్చినట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఉభయ దేశాలు యుఎస్ వస్తువులపై జీరో టారిఫ్‌లను ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ప్రతీకార సుంకాలు ప్రకటించిన 5 రోజుల్లో దాదాపు 50 దేశాల నుంచి శ్వేతసౌధానికి ఫోన్‌కాల్స్ వెళ్లినట్లు తెలుస్తోంది. వియత్నాం, తైవాన్ కూడా ట్రంప్ ప్రతీకార సుంకాల బాధిత దేశాల జాబితాలో ఉన్నాయి. అన్ని రకాల పన్నులను తొలగించేందుకు నిర్ణయించాయి. దీనిని వాణిజ్య చర్చలకు ప్రాతిపదికగా పేర్కొన్నట్లు సమాచారం. ఇటీవల వియత్నాంపై అమెరికా 46 శాతం సుంకాలను విధించింది. దీంతో ఆ దేశాధినేత టూ లామ్ అమెరికా అధ్యక్షుడితో చర్చలు జరిపారు. తర్వాత మాట్లాడుతూ ఫోన్‌కాల్ చర్చల్లో చాలా పురోగతి సాధించినట్లు వెల్లడించారు. అమెరికాతో తాము ఓ ఒప్పందం చేసుకోగలిగితే.. ఆ దేశ వస్తువులపై సుంకాలను జీరో చేస్తామని చెప్పారు. ఇప్పటికే చాలా రకాల సుంకాలను అమెరికా వస్తువులపై నుంచి తొలగించింది. మరోవైపు ద్వీప దేశమైన తైవాన్ కూడా వియత్నాం బాటలోనే ప్రయాణించాలని నిర్ణయించింది. తైపీపై అమెరికా 32 శాతం సుంకాలను విధించింది. దీంతో ఆ దేశాధ్యక్షుడు లాయ్ చింగ్ తె ఆదివారం కీలక సమావేశం నిర్వహించి.. అమెరికాతో వాణిజ్యానికి ఉన్న అడ్డంకులను తొలగించాలని నిర్ణయించారు. తైవాన్‌కు చెందిన టిఎస్ఎంసి సంస్థ అమెరికాలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు భారత్, ఇండోనేసియాలు ట్రంప్ పన్నులకు ప్రతిస్పందించకూడదని నిర్ణయించాయి. చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని భావిస్తున్నాయి. ఇండోనేసియా ఆర్థిక మంత్రి దీనిపై మాట్లాడుతూ ఇరు పక్షాలకు లాభదాయకంగా ఉండే పరిష్కారం కోసం చూస్తున్నట్లు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ మంచి నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
నెం.01-02/2025-26 ఇ-ప్రొక్యూర్‌మెంట్ స్వల్పకాల వ్యవధి టెండరు ప్రకటన తేది: 01.04.2025
కోనసీమ జిల్లా అమలాపురం డివిజన్ పి.గన్నవరం మరియు మామిడికుదురు మండలంలో CSR గ్రాంట్ క్రింద రూ.30.00 లక్షల వ్యయం గల 2 పనులకు ఆన్‌లైన్ టెండర్లు పిలువబడుచున్నవి. కాంట్రాక్టర్లు టెండరు షెడ్యూళ్లను ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in నుండి 07.04.2025, ఉ.10.30గం. నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, RWS&S డివిజన్, అమలాపురం.
DIPR.NO. 16058/CL/ADVT/1/1/2022-23 తేది: 07.04.2025

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.
టు, ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీమతి కడలి సరోజిని, భర్త : లేటు శ్రీ కడలి వెంకటేశ్వరరావు (కడలి వెంకటేశ్వరరావు గారి చట్టరీత్యా వారసురాలు), డి.నెం. 1-243, ఎన్‌టిఆర్ వాటర్ ప్లాంట్ దగ్గర, వెదురుపాక సవరం, రాయవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533346. కుమారి కడలి ఇందు, తండ్రి : కడలి వెంకటేశ్వరరావు (లేటు), డి.నెం.1-243, ఎన్‌టిఆర్ వాటర్ ప్లాంట్ దగ్గర, వెదురుపాక సవరం, రాయవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533346. కుమారి కడలి సాయి లక్ష్మి, తండ్రి : కడలి వెంకటేశ్వరరావు (లేటు), డి.నెం. 1-243, ఎన్‌టిఆర్ వాటర్ ప్లాంట్ దగ్గర, వెదురుపాక సవరం, రాయవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533346.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 15-09-2021న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 15-09-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 49,32,666/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) + తేది. 16.09.2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.07.12.2021న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 11-12-2021న (ఈనాడు : మండపాక క్లస్టర్ ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్: తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.15-09-2021న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.
స్థిరాస్తి వివరములు
రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1383/2013, తేది.16.05.2013 ప్రకారం శ్రీ కడలి వెంకటేశ్వరరావు (లేటు), తండ్రి : రామకృష్ణ, రామచంద్రాపురం ఎస్ఆర్ఓ ప్రకారం గల ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, రాయవరం మండలం, రామచంద్రాపురం సబ్ రిజిస్ట్రీ, వెదురుపాక సవరం గ్రామ పంచాయితీ ఏరియా హామ్లెట్‌లో, వెదురుపాక సవరం గ్రామ సర్వే నెం.135/4, 1వ బ్లాక్ లోని 205.1/9 చ॥గ॥లు లేదా 172.25 చ॥మీ॥ల ఖాళీ స్థలం, అందు కొత్తగా నిర్మించిన కొత్త డి.నెం.1-240తో గల ఆర్‌సిసి నివాస ఇల్లు (పాత డి.నెం.1-105తో గల పాత పెంకుటిల్లు స్థానంలో). సేల్ డీడ్ ప్రకారం హద్దులు : తూర్పు : 52.0 అ॥లు లేదా 15.849 మీ॥లు - వాసంశెట్టి చిన్నబాబు గారి ఇల్లు, దక్షిణం : 35.06 అ॥లు లేదా 10.821 మీ॥లు - రోడ్డు, పడమర : 52.0 అ॥లు లేదా 15.849 మీ॥లు - వి. సూర్యయ్య గారి ఇల్లు, ఉత్తరం : 35.06 అ॥లు లేదా 10.821 మీ॥లు - జి. చంద్రయ్య గారి స్థలం.
తేది: 04-04-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
(ROSARB) రీజనల్ ఆఫీస్, 10-1-44/10 & 11, పిజే ప్లాజా, నాల్గొవ అంతస్తు, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-530003, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 79955 65212, ఇ మెయిల్: sarvis@bankofbaroda.com
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎన్ఏడి కొత్త రోడ్డు బ్రాంచ్, (ప్రస్తుతం ROSAR బ్రాంచ్‌నకు బదిలీ అయినది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: 1. మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : i) శ్రీ పెనుమర్ల యాదగిరి, ii) శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, iii) శ్రీ యలమంచిలి శ్రీకాంత్, iv) శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, డి.నెం.13-111-13, ఎఫ్403/3, ఎస్ఆర్ రెసిడెన్సీ, శతాబ్ది నగర్, చినముషిడివాడ, విశాఖపట్నం - 531173. మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : i) శ్రీ పెనుమర్ల యాదగిరి, ii) శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, iii) శ్రీ యలమంచిలి శ్రీకాంత్, iv) శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, ఎఫ్ 2, 1వ అంతస్తు, కీర్తనాస్ సుందరం ప్యారడైజ్, డి.నెం.25-3-6, ఫ్లాట్ నెం.86, వార్డు నెం.134, బ్లాక్ నెం.25, టి.ఎస్.నెం.935, కంచుమర్తి జయ కృష్ణపురం, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533100. 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి : శ్రీ వై. నరసింహారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం. 13-48, దేవరపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534313. 4. శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి : శ్రీ పి. సుబ్బారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 5. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, భర్త : శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426. హామీదారులు: 1. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 2. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి, భర్త : శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426. 3. శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి : శ్రీ పి. సుబ్బారావు, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. 4. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి : శ్రీ వై. నరసింహారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-48, దేవరపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534313 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,11,04,468.28 పై (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల నాలుగు వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.07-10-2024 నుండి వర్తించని వడ్డీ + లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి. నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.09-10-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది మరియు తేది.03.11.2024న ది హన్స్ ఇండియా & వార్త దినపత్రికలలో ప్రచురించబడినది.
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము తేది.04-04-2025న దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం రూ.1,11,04,468.28 పై (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల నాలుగు వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.07-10-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్/ఇతర ఛార్జీలు మొ॥నవి. బ్యాంక్ ఆఫ్ బరోడా వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.
సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.
స్థిరాస్తి వివరములు
పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ డివిజన్, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్, దేవరపల్లి మండలం, దేవరపల్లి గ్రామం మరియు పంచాయితీ పరిధిలో, దేవరపల్లి గ్రామం, 10వ వార్డు, C No.1128/2008/R2 LP No.116/2008/R ఆమోదం పొందిన లే అవుట్ లోని 200 చ॥గ॥ల విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.39 మరియు అందు డి.నెం.13-48, ఆర్.ఎస్.నెం.838, 839తో గల భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.38, పడమర : పాలకోడేటి పీపుల్ యొక్క భూమి, ఉత్తరం : ఫ్లాట్ నెం.40.
పైన తెలిపిన ఆస్తి డాక్యుమెంట్ నెం.245/2012, తేది.20.01.2012 ప్రకారం శ్రీ యలమంచిలి శ్రీకాంత్, తండ్రి : శ్రీ యలమంచిలి నరసింహారావు గారి పేరున రిజిష్టరు అయినది.
తేది : 04-04-2025 సం/- చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

# నేటి నుండి దుర్గమ్మకు చైత్రమాస బ్రహ్మోత్సవాలు



# ఆర్థిక వృద్ధిలో రాష్ట్రం రెండోస్థానంపై ముఖ్యమంత్రి సంతోషం

- అధికారులకు బహుమతిగా అరకు కాఫీ గిఫ్ట్ ప్యాక్‌లు



ఆర్థిక శాఖాధికారులతో సీఎం చంద్రబాబు

# అమెరికా సుంకాలతో ఆక్వా రంగ సమస్యలపై ఆందోళన చెందకండి

- సీఎం చంద్రబాబు

# మధుమేహం, హైపర్‌టెన్షన్‌లే ఎక్కువ

## రాష్ట్రంలో ప్రబలుతున్న వ్యాధుల డేటా విడుదల

# గ్రావెల్ మాఫియాకు అడ్డాగా మారిన డి.వి.సత్రం

## అధికారుల అండదండలతోనే ఎర్రమట్టి మాఫియా చెలరేగుతుంతున్నట్లు స్థానికుల ఆరోపణలు



# మూడు నెలల క్రాప్ హాలిడేకు ఆక్వా రైతులు సిద్ధం

## పూలపల్లి వద్ద భారీగా ఆక్వా రైతుల ధర్నా

## 100 కౌంట్ రొయ్యను రూ.250-లుకు కొనుగోలు చేయాలి.

# ఉపాధ్యాయుల గొంతును శాసన మండలిలో వినిపిస్తా

- టీచర్ ఎమ్మెల్సీ పెంగిలి శ్రీపాల్‌రెడ్డి

# మొక్కజొన్న కొనుగోళ్లకు 341 సెంటర్లు

## 23.31 లక్షల టన్నుల దిగుబడి

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాన్వాయ్ వల్ల జెయిఇ పరీక్షకు ఆలస్యంగా విద్యార్థులు

## తల్లిదండ్రుల ఆరోపణలు: వాస్తవం కాదంటున్న పోలీసులు


# అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రోల్‌మోడల్

సామాజిక న్యాయసాధనలో ప్రతిపైసా ఖర్చు చేస్తున్నాం

డెహ్రాడూన్ చింతన్ శిబిర్‌లో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

# కాంగ్రెస్‌లో గుప్పుమన్న గ్రూపు తగదాలు

## ఓ గ్రూప్‌పై మరో గ్రూపు దాడి



# 'బ్యూటీ' నుంచి సాంగ్ రిలీజ్

వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'బ్యూటీ'. గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్, భలే ఉన్నాడే ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వం వహించిన 'బ్యూటీ' చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కె ఆర్ బన్సాల్ నిర్మించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. హీరోయిన్లుగా నటించారు. ఇప్పటికే 'బ్యూటీ' చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, పాటలు అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి ఓ బ్యూటీఫుల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఖికన్నమ్మ కన్నమ్మఖి అంటూ సాగే ఈ పాటను సనారే రాయగా.. ఆదిత్య ఆర్కే, లక్ష్మీ మేఘన ఆలపించారు. ఇక విజయ్ బుల్గానిన్ హృద్యమైన బాణీ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. పాట సాహిత్యం గానీ, పిక్చరైజేషన్ గానీ, హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ గానీ ఎంతో అద్భుతంగా ఉంది. కన్నమ్మ పాట శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం వంటి హిట్ చిత్రాల్లో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్న అంకిత్ కొయ్య బ్యూటీ చిత్రంలో సోలో లీడ్‌గా అందరినీ మెప్పించేలా ఉన్నారు. ఈ చిత్రంలో నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా వంటి వారు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా శ్రీ సాయి కుమార్ దారా పని చేస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్షన్: బేబీ సురేష్ భీమగాని, ఎడిటింగ్: ఎస్‌బి ఉద్ధవ్. ఈ ఏడాదిలో రాబోతోన్న క్రేజీ ప్రాజెక్టుల్లో 'బ్యూటీ' కూడా ఒకటి కానుంది. ఈ సినిమాకు బి.ఎస్. రావు ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తారాగణం: అంకిత్ కొయ్య, నీలఖి పాత్ర, నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా తదితరలు సాంకేతిక సిబ్బంది: స్క్రీన్ ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: జె.ఎస్.ఎస్. వర్ధన్, నిర్మాతలు: అడిదాల విజయ పాల్ రెడ్డి, ఉమేష్ కేఆర్ బన్సాల్, బ్యానర్లు: వానరా సెల్యులాయిడ్, జీ స్టూడియోస్, మారుతీ టీమ్ ప్రొడక్ట్, కథ, స్క్రీన్ ప్లే: ఆర్.వి. సుబ్రహ్మణ్యం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బి.ఎస్. రావు, డిఒపి: శ్రీ సాయి కుమార్ దారా సంగీతం: విజయ్ బుల్గానిన్, ఎడిటర్: ఎస్‌బి ఉద్ధవ్, ఆర్ట్ : బేబీ సురేష్ భీమగాని పిఆర్ఒ: సాయి సతీష్.



ఈ చిత్రంలో అంకిత్ కొయ్య, నీలఖి పాత్ర హీరో

# రెడ్ పప్పెట్ పిక్చర్స్ టైటిల్ 'గోదారి గట్టుపైన'


మేమ్ ఫేమస్‌తో స్ట్రాంగ్ డెబ్యూ చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్, ఒక ఎక్సయిటింగ్ న్యూ ప్రాజెక్ట్‌తో రాబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్‌కు ఫస్ట్ వెంచర్. లీఖి



ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. నిర్మాతలు ఈ సినిమా టైటిల్ గోదారి గట్టుపైనను రివిల్ చేశారు, ఇది సంక్రాంతికి వస్తున్నాం లోని హిట్ పాట ద్వారా ఇప్పటికే ప్రజాదరణ పొందిన టైటిల్. టైటిల్ లోగో విజువల్ ఎట్రాక్టివ్‌గా వుంది. పోస్టర్ ప్రశాంతమైన గోదావరి ప్రాంతాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. టైటిల్, పోస్టర్ రెండింటి డిజైన్ ప్లజెంట్‌గా వుంది. "ఒక చల్లని సాయంత్రం వేళ ప్రశాంతమైన గోదావరి నది ఒడ్డున మీ స్నేహితులతో కూర్చుని సమయం గడపడం ఎంత ప్రశాంతంగా ఉంటుందో? మా సినిమా కూడా అంతే ప్రశాంతంగా ఉంటుంది. రిలాక్స్‌గా, అందమైన భావోద్వేగాలతో నిండి ఉంటుంది. గోదావరి జిల్లాల వేల్పూరు, రేలంగి, భీమవరం నేపథ్యంలో సెట్ చేయబడిన స్వచ్ఛమైన చిత్రానికి గోదారి గట్టుపైన అని పేరు పెట్టారు. పశ్చిమ గోదావరి ప్రాంతంలోని సుందరమైన ప్రకృతి దృశ్యాలు సినిమా విజువల్ గ్రాండియర్‌లో పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి" అని చిత్ర దర్శకుడు చెప్పారు. ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, లైలా, దేవి ప్రసాద్, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కాసిరెడ్డి, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మ వంటి ప్రముఖ తారాగణం ఉంది. వీరందరూ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సాయి సంతోష్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, నాగ వంశీ కృష్ణ సంగీతం సమకూరుస్తున్నారు, ప్రవల్య ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు, అనిల్ కుమార్ పి ఎడిటర్‌గా, నాగార్జున తాళ్లపల్లి సౌండ్ డిజైనర్. ప్రస్తుతం గోదారి గట్టుపైన షూటింగ్ జరుపుకుంటోంది. తారాగణం: సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, లైలా, దేవి ప్రసాద్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సుభాష్ చంద్ర, బ్యానర్: రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్, నిర్మాత: అభినవ్ రావు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మధులిక సంచన లంక, డిఒపి- సాయి సంతోష్ సంగీతం: నాగ వంశీ కృష్ణ.

# 'సీతా పయనం' ఫస్ట్ లుక్

మల్టీ ట్యాలెంటెడ్ అర్జున్ సర్జా దర్శకత్వం వహిస్తున్న లేటెస్ట్ ప్రాజెక్ట్ ఖిసీతా పయనంఖి. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో నటించగా, నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అర్జున్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఇప్పుడు ధ్రువ సర్జా పవర్ ఫుల్ పాత్ర పోషించడానికి ప్రాజెక్ట్ లోకి వచ్చారు. శ్రీరామ నవమి సందర్భంగా ధ్రువ సర్జా ఫస్ట్ లుక్‌ను నిర్మాతలు రిలీజ్ చేశారు. పోస్టర్‌లో ధృవ పొడవాటి, జుట్టు, గడ్డంతో మాస్ అప్పీల్ లో కనిపించారు. హనుమంతుని పేర్లలో ఒకటైన పవన్ పాత్ర అతని మెడలో రుద్రాక్ష మాలతో పరిచయం చేయబడింది, ఇది అతని పవర్ ఫుల్ నేచర్ ని ప్రజెంట్ చేస్తోంది. అర్జున్ సర్జా తన విశిష్టమైన ఫిల్మ్ మేకింగ్ అనుభవంతో, కమర్షియల్ అంశాలతో కూడిన అద్భుతమైన కథను రూపొందించారు. ఈ చిత్రానికి నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. జి బాలమురుగన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందిస్తున్నారు. అయూబ్ ఖాన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం హైదరాబాద్‌లో ప్రొడక్షన్ జరుగుతోంది. ధ్రువ సర్జా షూటింగ్‌లో చురుకుగా పాల్గొం టున్నారు. తారాగణం: ఐశ్వర్య అర్జున్, నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ, అర్జున్, ధ్రువ సర్జా, సాంకేతిక బృందం: కథ, దర్శకత్వం: అర్జున్ సర్జా, నిర్మాత: శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, సంగీతం: అనుప్ రూబెన్స్, డిఓపి: జి బాలమురుగన్, ఎడిటర్: అయూబ్ ఖాన్.



# 'వచ్చిన వాడు గౌతమ్' ఫస్ట్ లుక్ అదుర్స్

డిఫరెంట్ సబ్జెక్ట్స్‌తో ప్రేక్షకులని అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు నుండి వస్తున్న మరో ఎక్సయిటింగ్ మూవీ వచ్చినవాడు గౌతమ్. మెడికల్ యాక్షన్ మిస్టరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మామిడాల ఎం.ఆర్. కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టి. గణపతి రెడ్డి లావిష్‌గా నిర్మిస్తున్నారు. గోల్డ్ లైన్ క్రియేషన్స్, ప్రవల్లిక యోగి కో ప్రొడ్యూసర్. బ్లెడ్ అండ్ స్టెత్‌తో ఉన్న అశ్విన్ బాబు లుక్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో సాయి రోణక్ కేమియో పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో అశ్విన్ బాబుతో పాటు, రియా సుమన్, అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్, ఖేడేకర్, అభినయ, అజయ్, విటివి గణేష్, యెష్నా చౌదరి, సుదర్శన్, శకలక శంకర్, రాఘవ, అమర దీప్, అభిత్ భూషణ్, నాగి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. గౌర హరి మ్యూజిక్ అందిస్తుండగా, ఎం. ఎన్ బాల్ రెడ్డి డీవోపీ, ఎంఆర్ వర్మా ఎడిటర్. సురేష్ భీమగని ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రం 90శాతం షూటింగ్ పూర్తి చేసుకుంది. బేలన్స్ షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్, పూర్తి చేసుకుని, త్వరలో మేకర్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేస్తారు. నటీనటులు: అశ్విన్ బాబు, రియా సుమన్, అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అభినయ, అజయ్, అమర్ దీప్, జుగిజు గణేష్, యెష్నా చౌదరి, సుదర్శన్, శకలక శంకర్, రాఘవ,అభిత్ భూషణ్, నాగి, సాంకేతిక నిపుణులు: స్టోరీ – స్క్రీన్ ప్లే – డైరెక్షన్ : మామిడాల ఎం. ఆర్. కృష్ణ, నిర్మాత : టి. గణపతి రెడ్డి' కో ప్రొడ్యూసర్: ప్రవల్లిక యోగి, లైన్ ప్రొడ్యూసర్:టి. బద్రినాథ్ రెడ్డి, బ్యానర్: అరుణ శ్రీ ఎంటర్టైన్మెంట్స్ డీవోపీ: ఎం. ఎన్ బాల్ రెడ్డి, మ్యూజిక్: గౌర హరి ఎడిటింగ్: ఎంఆర్ వర్మా ఫైట్స్: పృథ్వి, బింబిసారా రామకృష్ణ, ఆర్ట్: సురేష్ భీమగని.








# 'చంద్రేశ్వర' విడుదలకు రెడీ

శివ బాలాజీ ఫిలింస్ పతాకంపై బేబీ అఖిల సమర్పణలో సురేష్ రవి, ఆశా వెంకటేష్ హీరో హీరోయిన్లుగా జీవి పెరుమాళ్ వర్ధన్ దర్శకత్వంలో డాక్టర్ రవీంద్ర చారి నిర్మించిన సస్పెన్స్‌తో కూడుకున్న క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ చంద్రేశ్వర. ఈ సినిమా ఏప్రిల్‌లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇటీవల అఖిలన్ను పట్టించుకోవే సాంగ్ సరిగమ మ్యూజిక్ ద్వారా చిత్ర యూనిట్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా, కో ప్రొడ్యూసర్ పి. సరిత మాట్లాడుతూ, చంద్రేశ్వర మూవీలో ప్రేక్షకులని మెప్పించే సాంగ్స్ నచ్చాయని అనుకుంటున్నాం. సినిమాను కూడా పెద్ద సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా. మీ అందరి సపోర్ట్ మా టీమ్‌కు కావాలి. అన్నారు. కో ప్రొడ్యూసర్ వి. బాలకృష్ణ మాట్లాడుతూ, ముందుగా మీ అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు. ఇటీవల మా చంద్రేశ్వర మూవీలోని సాంగ్ లాంచ్ చేయడం సంతోషంగా ఉంది. మాకు సపోర్ట్ చేస్తున్న మీడియా మిత్రులకు థ్యాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది. చంద్రేశ్వర మూవీని సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు. ప్రొడ్యూసర్ డాక్టర్ రవీంద్ర చారి మాట్లాడుతూ, నేను సినిమా ఇండస్ట్రీలోకి రావాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. చంద్రేశ్వర మూవీతో నేను పరిశ్రమలోకి అడుగుపెడుతున్నా. ఆర్కియాలజీ నేపథ్యంలో ఎమోషనల్‌తో కూడిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రమిది. ఏ టెక్నాలజీ లేని ఆ కాలంలో మన పూర్వీకులు గొప్ప దేవాలయాలు నిర్మించారు. అప్పటి వారి జీనవ విధానం ఎలా ఉండేది అనే అంశాలు ఆకట్టుకుంటాయి. డివోషనల్ టచ్‌తో పాటు మంచి కామెడీ కూడా ఈ సినిమాలో ఉంటుంది. ఏప్రిల్‌లో మా చంద్రేశ్వర చిత్రాన్ని మీ ముందుకు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తాం అన్నారు. నటీనటులు: సురేష్ రవి, ఆశ వెంకటేష్, నిలగల్ రవి, బోసే వెంకట్, అడుకులం మురుగదాస్ గజరాజ్, జె ఎస్ కే గోపి, తదితరులు, టెక్నికల్ టీమ్, సంగీతం: జెరాడ్ ఫెలిక్స్, డిఓపి: ఆర్వి సీయోన్ ముత్తు, సింగర్స్: సాయిచరణ్, లిరిక్స్: వెంకట్, వై.జ్యోతి డిటిఎస్: శ్యామ్, ఎడిటర్: నందమూరి హరి, పిఆర్వో: బి. వీరబాబు, కో ప్రొడ్యూసర్ పి.సరిత, వి. బాలకృష్ణ, ప్రొడ్యూసర్: డాక్టర్ రవీంద్ర చారి.




# 'గుడ్ బ్యాడ్ అగ్లీ' నుంచి ట్రైలర్

ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ కోలీవుడ్ ఐకాన్ అజిత్ కుమార్ హీరోగా నిర్మించిన మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్ట్ గుడ్ బ్యాడ్ అగ్లీ ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. టిసిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ హైప్రొఫైల్ మూవీ ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో సంచలనం సృష్టించింది. తాజాగా మేకర్స్ తెలుగు ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. హీరో అజిత్‌ను డిఫరెంట్ అవతార్స్‌లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో ప్రజెంట్ చేసి ట్రైలర్ అదిరిపోయింది. తన కొడుకును కాపాడుకోవడానికి తన వైలెంట్ పాస్ట్ కి తిరిగి వచ్చే పాత్రలో అజిత్ క్యారెక్టరైజేషన్ చాలా క్యురియాసిటీని పెంచింది. భయాన్నే భయపెడతాడనే డైలాగ్ హీరో క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్‌గా వుండబోతోంది సూచిస్తోంది. డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్, అజిత్ స్వాగ్ ని మెస్మరైజింగ్‌గా ప్రజెంట్ చేశారు. ట్రైలర్ అద్భుతమైన విజువల్స్, పవర్ ఫుల్ డైలాగ్స్, యాక్షన్ అజిత్ అభిమానులను కట్టిపడేశాయి. ట్రైలర్ లో త్రిష కృష్ణన్, అర్జున్ దాస్, ప్రభు, ప్రసన్న, సునీల్ కీలక పాత్రల్లో కనిపించారు. అభినందన్ రామానుజం సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది, జివి ప్రకాష్ కుమార్ నేపథ్య సంగీతం ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ప్రొడక్షన్ వాల్యూస్ చాలా గ్రాండియర్ గా వున్నాయి. అద్భుతమైన యాక్షన్, పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ లతో గుడ్ బ్యాడ్ అగ్లీ ఆడియన్స్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని ఇవ్వబోతుందని ఈ యాక్షన్ ప్యాక్డ్ ట్రైలర్ ప్రామిస్ చేస్తోంది. ఏప్రిల్ 10న విడుదల కానున్న ఈ సినిమాపై ట్రైలర్ అంచనాలని మరింతగా పెంచింది. తారాగణం: అజిత్ కుమార్, త్రిష కృష్ణన్, ప్రభు, ప్రసన్న, అర్జున్ దాస్, సునీల్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అధిక్ రవిచంద్రన్, డీవోపీ: అభినందన్ రామానుజం సంగీతం: జివి ప్రకాష్ కుమార్, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: జి ఎం శేఖర్ స్టంట్స్: సుప్రీం సుందర్, కలోయన్ వోడెనిచరోవ్, స్టైలిస్ట్: అను వర్ధన్ / రాజేష్ కమర్సు పీఆర్వో: సురేష్ చంద్ర పీఆర్వో(తెలుగు): వంశీ శేఖర్ మార్కెటింగ్: ఫస్ట్ షో మార్కెటింగ్ (తమిళం): డిఖివన్ సౌండ్ డిజైన్: సురేన్ స్టిల్స్: జి ఆనంద్‌కుమార్.



# రోమ్ కామ్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న 'వర్జిన్ బాయ్స్'!

ఈ సమ్మర్ సీజన్‌లో ప్రేక్షకులను నవ్వుల వర్షంతో ముంచెత్తేందుకు సిద్ధమైన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ వర్జిన్ బాయ్స్ సినిమా రిలీజ్‌కు సిద్ధమైంది. గీతానంద్‌మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా రాజ్ గురు ఫిలిమ్స్ పతాకంపై రాజా దరపునేని నిర్మాతగా, దయానంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం యువతను ఆకర్షించే కథాంశంతో హాట్‌టాపిక్‌గా మారింది. స్మరణ్ సాయి, మార్తాండ్ కె వెంకటేష్, వెంకట ప్రసాద్ లాంటి టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సినిమా పోస్టర్ చూస్తుంటేనే దాని ఫన్ ఎలిమెంట్ ఏంటో అర్థమవుతుంది. ఓ అందమైన అమ్మాయి ముఖం, అందులో ఆమె పెదాలపై ముగ్గురు యువకులు విభిన్న శైలిలో కనిపించడం ఆకర్షణీయంగా ఉంది. పోస్టర్ చూస్తుంటే చాలా క్రేజీ వైబ్స్ వస్తున్నాయి. ఈ పోస్టర్‌లో అమ్మాయి పెదాలపై ఒకరు కలర్‌ఫుల్ షార్ట్స్‌లో, మరొకరు స్కేట్‌బోర్డ్‌తో, మరోకరు మ్యాగజైన్‌తో నవ్వుతూ కనిపించడం ఈ సినిమా యొక్క హాస్య రాగాన్ని సూచిస్తోంది. బ్రో.. ఆర్ యు వర్జిన్? అనే ట్యాగ్‌లైన్‌తో ఈ సినిమా యువతలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఈ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్‌గా రూపొందుతోందని తెలుస్తోంది. ఈ చిత్రం భారీ ఎత్తున ప్రమోషన్‌లు చేస్తోంది. ఈ సమ్మర్‌లో విడుదల కానున్న ఈ సినిమా బాక్స్ఆఫీస్ వద్ద ఘన విజయం సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. యువకుల మధ్య నడిచే రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించే అవకాశం ఉంది.మొత్తానికి పోస్టర్ అంచనాలను పెంచేసింది. పోస్టర్ చూస్తుంటే ఈ సినిమా భారీహిట్ కానుందని తెలుస్తుంది. త్వరలో రిలీజ్ డేట్‌పై క్లారిటీ రానుంది.





# 'తత్వం' ఫస్ట్ లుక్ లాంచ్

తత్వం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసిన ప్రముఖ దర్శకుడు మారుతి, కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్ కొత్త కథలు, వినూత్నమైన కథలకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు వాళ్లని ఎంగేజ్ చేయగలిగితే ఆ సినిమా చిన్నదైనా పెద్ద విజయాన్ని అందిస్తారు. ముఖ్యంగా మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఇదే కోవలో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం ఖితత్వంఖి. దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోమవారం ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖదర్శకుడుమారుతి, కల్ట్ చిత్రాల నిర్మాత ఎస్‌కేఎన్ తమ సోషల్ మీడియా ద్వారా విడుదల చేసి చిత్రబృందానికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ, మా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసిన మారుతి, ఎస్‌కేఎన్‌లకు మా ధన్యవాదాలు. పెళ్లి చూపుల కోసమని ఓ గ్రామానికి వెళ్లిన హీరో, ఆ ఊరిలో జరిగిన హత్యల కేసులో ఎలా ఇరుక్కున్నాడు? ఆ కేసుల నుంచి ఎలా బయట పడ్డాడు? ఈ పరిణామాల మధ్యలో అతను తెలుసుకున్న తత్వం ఏమిటి? అనేది ఈ చిత్ర కథ. ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా, ఆసక్తిగా ఉంటుంది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, ఈతరం ప్రేక్షకులకు కావాలసిన అంశాలతో పాటు సినిమా చూసేటప్పుడు ఉండే ఉత్కంఠ ఈ చిత్రంలో ఉంటుంది. ముఖ్యంగా ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే హైలైట్‌గా ఉంటుంది. మా పోస్టర్‌ను విడుదల చేసినమారుతి, ఎస్‌కేఎన్‌లకు మాథ్యాంక్స్ చెబుతున్నాం. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా సినిమా తప్పకుండా నచ్చుతుంది అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: చేతన్ భరద్వాజ్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: భరత్ రోంగలి, ఎడిటర్: విప్లవ్ నైషదం, కెమెరా:భరత్‌పట్టి, డిఐ:భూషణ్,దర్శకుడు: అర్జున్ కోల, నిర్మాత: వంశీ సీమకుర్తి.



# ఆఫీసులో స్నేహంగా..

ఇంట్లో కుటుంబ సభ్యులతో అనుబంధాన్ని పెంచుకున్నప్పుడే హ్యాపీగా, అరమరికల్లేకుండా వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదించవచ్చు. ఈ సూత్రం పనిచేసే ప్రదేశంలో వర్తిస్తుంది. ఎందుకంటే రోజులో మనం ఇంట్లో ఎంత సమయం గడుపుతామో ఆఫీస్‌లోనూ దాదాపు అంతే సమయం వెచ్చిస్తుంటాం. కార్యాలయంలో మనం గడిపే 8,10 గంటల సమయంలో కొలీగ్స్, గ్రూప్ సభ్యులతో ఎంత స్నేహంగా ఉంటే అంత ఉత్సాహంగా పనులు పూర్తి చేసుకోవచ్చు. పైగా ఆఫీసుకు వెళ్లాలన్న ఉత్సాహం కూడా పెరుగుతుంది. ఇది చక్కటి ఉత్పాదకత రూపంలో అటు సంస్థకూ మేలు చేస్తుంది. ఇటు కెరీర్ పరంగా అభివృద్ధికి దోహదం చేస్తుంది. మరి, కొలీగ్స్‌తో అనుబంధం పెంచుకోవడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో చూద్దాం. మనసు ప్రశాంతం ఉంటే చురుగ్గా పనిచేయగలం. ఇలాంటప్పుడు కొత్త కొత్త ఆలోచనలు వస్తుంటాయి. ఇలాంటి క్రియేటివిటీ మనం చేసే పనికి అవసరం. కాబట్టి మన మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలంటే అందరితో స్నేహంగా మెలగాలి. వాళ్లతో కలిసిపోవడం, కలుపుగోలుగా మాట్లాడటం వల్ల వాళ్ల మనసులో ఉన్న ఆలోచనలు కూడా అంతే ఫ్రీగా పంచుకోగలుగుతారు. అందువల్ల మన మనసులో మరిన్ని కొత్త ఆలోచనలు పుట్టుకురావచ్చు. వీటిని ఆచరణలో పెడితే మనలోని నైపుణ్యాలు ప్రత్యేకతలతో ఉత్పాదకతను మరింత పెంచుకోగలుగుతాం. ఇది అంతిమంగా మన కెరీర్ అభ్యున్నతికి దోహదం చేస్తుంది. కొలీగ్స్‌తో స్నేహంగా ఉంటూనే వారి కంటే మరింత మెరుగ్గా పని చేయాలన్న పోటీతత్వాన్ని పని ప్రదేశంలో పెంచుకుంటే చక్కటి అవుట్‌పుట్‌ను సంస్థకు అందించవచ్చు. అయితే నా కంటే వాళ్లు బాగా చేస్తున్నారని అసూయ, ద్వేషాలుకలుగుతాయి.

అవతలి వారిని ప్రశంసిస్తూ బెస్ట్‌గా నిరూపించుకోవచ్చు. అందువల్ల పని ప్రదేశంలో ఆరోగ్యకరమైన పోటీతత్వం ఉంటుంది. మీకే కాదు సంస్థకు మేలు చేస్తుంది. అవతలి వారు మనల్ని ప్రశంసించినా పనిలోలోపాల్ని సరిచేసుకోమని చెప్పినా పాజిటివ్‌గా స్వీకరించాలి. అప్పుడే ఒత్తిడి లేకుండా పని పూర్తి చేసుకోగలం. ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు నెలకొనాలంటే సంస్థలు తమ వంతుగా కృషి చేయాలి. సిబ్బంది మధ్య చెలిమి పెంచడానికి డిబేట్స్, టీమ్‌లంచ్, సృజనాత్మకత పెరిగేలా కొన్ని ఆటలు వంటివి ప్లాన్ చేసుకోవచ్చు. ★



# టెక్స్ట్ మెసేజ్‌లతో మాటల యుద్ధం

ఈ ఆధునిక యుగంలో మొబైల్స్ సర్వసాధారణమయిపోయిన తర్వాత ఒకరితో మరొకరు సమాచారం ఇచ్చి పుచ్చుకోవడం సులభమయిపోయింది.

దీనివల్ల అనేక ప్రయోజనాలున్నా కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. ఇలాంటి ఇబ్బందే టెక్స్ట్ మెసేజ్‌ల ద్వారా దెబ్బలాడుకోవటం దీనికే మానసిక నిపుణులు ఫిక్సింగ్ అని పేరు పెట్టారు. దీని వల్ల కొన్ని లాభాలున్నా నిపుణుడు డాక్టర్ ప్రసారరావు ఆ నష్టాలేమిటో చూద్దాం.. ఎదురెదురుగా ఉండి దెబ్బలాడుకున్నప్పుడు వాడే భాష హావభావాలు, శరీర కదలికలు మొదలైనవి ప్రధానమైన పాత్ర పోషిస్తాయి. కానీ టెక్స్ట్ మెసేజ్‌లలో కేవలం పదాలు మాత్రమే ఉంటాయి. దానిని ఎవరు ఏ విధంగానైనా అర్థం చేసుకోవటం వల్ల అనేక అపార్థాలు ఏర్పడే అవకాశం కూడా ఉంది.

దీనితో గొడవలు మరింతగా పెరిగిపోతాయి.

ఎదురెదురుగా ఉండి దెబ్బలాడుకున్నప్పుడు ఆవేశం తగ్గిన తర్వాత రాజీ పడటానికి అవకాశం ఉంటుంది. మన మెదడు అవతల వ్యక్తులతో మనం గడిపిన మంచి గుర్తులను వెలికి తెస్తుంది. దానితో వారి పట్ల మనకు సానుకూలత ఏర్పడే అవకాశం ఉంటుంది. టెక్స్ట్ మెసేజ్‌లలో అలాంటి అవకాశమే ఉంటుంది.

'ఫిక్సి టింగ్' లో గొడవలు త్వర త్వరగా పెరిగిపోతాయి. కొన్నిసార్లు అవతల వ్యక్తులతో మనకున్న బంధాన్ని తెంచేసుకొనే పరిస్థితులు కూడా ఏర్పడతాయి. మిలినియల్స్ జెన్ జెడ్ (18 నుంచి 35 సంవత్సరాల లోపు ) లు ఎక్కువ సార్లు 'ఫిక్సింటింగ్' లోకి దిగుతారు.

నివారణ మార్గాలివే..

టెక్స్ట్ పంపేముందు మనం చెప్పదలుచుకున్న భావం కరెక్టేనా అనే విషయాన్ని ఒకటికి రెండు సార్లు చూసుకోవాలి. భాషను కూడా చెక్ చేసుకున్న తర్వాత మాత్రమే మెసేజ్‌ను పంపాలి.

మెసేజ్‌లు పంపే సమయంలో 'నేన్ను' అనే పదాన్ని ఎక్కువ సార్లు వాడకండి. నాకు ఇలా అర్థమైంద్ది అని వాడితే సమస్యకు పరిష్కారం వెంటనే పరిష్కారం లభిస్తుంది.


మాటల దెబ్బలాటకు రంగ సిద్ధం అవుతోందనుకుంటే ..

ఛాటింగ్ నుంచి బయటకు వచ్చేయండి.

మెసేజ్‌ల ద్వారా మాటల యుద్ధం ముదురుతోందనుకున్నప్పుడు.. నేరుగా మాట్లాడటానికి ప్రయత్నించండి. లేకపోతే నేరుగా కలవండి. ★

# నిమ్మకాయ షర్బత్

నిమ్మకాయతో షర్బత్ రుచిగా ఉంటుంది చక్కెర కలుపుతాము కాబట్టి. కానీ చక్కెర ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకు బదులుగా అల్లం, పుదీనా, కీరదోస కలిపితే ఎన్నో ప్రయోజనాలు.. నిమ్మరసం, అల్లం, పుదీనా, కీరదోస వేసిన నీళ్లు తాగటం వల్ల నీరసం, నిస్సత్తువ ఆవరించవు. రోజంతా తాజగా, ఉత్సాహంగా ఉంటుంది. శరీరానికి సోడియం, పొటాషియం, పీచు, చక్కెర, కాల్షియం, ఐరన్, ప్రొటీన్లు, విటమిన్లు అందుతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణప్రక్రియ సవ్యంగా పనిచేస్తుంది. శరీరంలో చేరిన మలినాలు బయటకు వెళ్లిపోతాయి. ఊబకాయం రాదు. కాలేయానికి, మూత్రపిండాలకు మంచిది. రోజుకు రెండు లీటర్ల నీళ్లు తాగమంటారు వైద్యులు. పిల్లలతో అన్ని నీల్లు తాగించాలంటే కష్టమే. ఇలా పేచీ పెట్టకుండా ఇష్టంగా తాగేస్తారు. అల్లం, కీరదోస, నిమ్మకాయలను స్లైసులుగా కట్ చేసి, రెండు లీటర్ల నీళ్లలో వేయాలి. కొన్ని పుదీనా ఆకులను వేయాలి. రెండు గంటలు ఫ్రిజ్‌లో పెట్టి తీస్తే సరి. ఇన్‌ఫ్యూజ్డ్ వాటర్‌రెడీ! ★



## ఆధ్యాత్మికం

# పరిభ్రమించే కాలచక్రం!

ఆదిశంకరాచార్యుల వారిని సాక్షాత్తు పరమేశ్వరుడే అంటారు. భజగోవిందం లో అద్భుత తాత్విక సూత్రాలను అందరికీ అర్థమయ్యేలా చెప్పారాయన. ఆ శ్లోకాల్లో కొన్ని ముఖ్యాంశాలను గుర్తుచేసుకుందాం.. అవసాన కాలంలో నీ వ్యాకరణ సూత్రాలు నిన్ను రక్షించలేవని గ్రహించి, గోవిందుణ్ణి భజించు మూర్ఖుడా! అంటూ ఒక వ్యాకరణ పండితుడికి శంకరులు చేసిన హితోపదేశం అమూల్యమైంది. దేహంలో ఊపిరి ఉన్నంత వరకు నీ యోగక్షేమాలు తెలుసుకుంటారు. తర్వాత చెంతకు చేరారు. సంపాదించే శక్తి ఉన్నంతవరకూ అంతా బాగానే చూస్తారు. తర్వాత ఆ గౌరవం ఉండదు. కనుక ధనంపై ఆశ వదిలేసి సదాలోచనలకు చోటివ్వు ఇంకా డబ్బు కావాలంటూ అత్యాశపడకు. ధనం గొప్పదని ఎన్నడూ తలవకు. దానివల్ల ఏ మాత్రమూ సుఖం ఉండదు. ధనికులకు కన్న కొడుకును చూసినా భయంగానే ఉంటుంది. మనసులోని మాలిన్యాలను తొలగించే గోవిందుణ్ణి భజించు శరీరాన్ని చూసుకుని మోహానికి లోనవకు. అది కేవలం నెత్తుటితో నిండిన మాంసపుముద్ద.

జనమంతా రోగపీడితులై, దేహాభిమానం విడిచిపెట్టకుండా దుఃఖంలో పడి కొట్టుకుపోతున్నారే కానీ సుఖపడేవారు ఎవరూ లేరు. వయసు పెరిగే కొద్దీ బంధాలు పెరుగుతాయి. రాత్రి, పగలు, శిశిరం, వసంతం.. ఒకదాని వెంట ఒకటిగా కాలచక్రం పరిభ్రమిస్తూనే ఉంటుంది.

ఆశ అనే పెనుగాలి నిన్ను సంసారబంధంలోకి ఈడ్చుకెళ్తుంది. కర్మలు, బంధాల నుంచి విముక్తం అయ్యేందుకు గోవిందుని భజించు అంటూ ఆశామోహాలను వివరించారు. బాల్యంలో ఆటలు, యవ్వనంలో స్త్రీవ్యామోహం, వృద్ధాప్యంలో వ్యాకులం ఇలా ప్రతి దశలోనూ లౌకిక విషయాలే తప్ప పరమాత్మునిపై ఆసక్తి ఉండదు. బ్రహ్మ జ్ఞానం కలిగించే గోవిందుని స్మరించు అంటూ మాయాప్రపంచం గురించి తెలియ జేసారు. ★

# దంతాలకు పగుళ్లు రాకుండా..

దంతాలు ఎంత బలంగా ఉన్నప్పటికీ కొన్ని పొరపాట్ల వల్ల వాటిపై పగుళ్లు ఏర్పడుతూ ఉంటాయి. క్రమం తప్పకుండా కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ దంతాలను సంరక్షించుకోవచ్చు.

నోటిని పరిశుభ్రంగా ఉంచుకుంటే దంతాల దృఢత్వం చెదరదు. రోజుకు రెండుసార్లు పళ్లను శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి.

నిద్రలో కొంతమంది ముఖ్యంగా పిల్లలు.. పళ్లుకొరుకుతూ ఉంటారు. ఇలా చాలా కాలం కొనసాగితే దంతాలపై పగుళ్లు ఏర్పడతాయి. వైద్యుని సంప్రదించి పళ్లు కొరికే సమస్యను పరిష్కరించుకోవడం మంచిది..

శరీరంలో కాల్షియం, డి విటమిన్ లోపించినప్పుడు దంతాలు బలహీనమై విరిగిపోతుంటాయి. నిత్యం పాలు, పాల పదార్థాలు, చేపలు, గుడ్లు, ఆకుకూరలు లాంటి పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి.

ఉదయాన్నే లేత సూర్యకిరణాలు శరీరానికి తాకేలా చూసుకోవాలి. పుల్లని పదార్థాలు, దంతాలపై ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి. దంతాలను సంరక్షించే ఎనామిల్ పొరను దెబ్బతీస్తాయి. దీంతో దంతాలు విరిగిపోవచ్చు. ఊరగాయలు, పండ్ల రసాలు, పుల్లని పండ్లు, టమాటా కెచప్ లాంటివి తీసుకున్న తరవాత మంచి నీటితో నోటిని పుక్కిలించాలి. శీతల పానీయాలు, కాఫీ, టీలు తాగడాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలి. ★

# కొబ్బరిపాలతో అల్సర్లకు చెక్!

అల్సర్లను తగ్గించే కొబ్బరి పాలు దేవుడికి కొబ్బరికాయ కొట్టినప్పుడల్లా కొబ్బరిని ఇష్టంగా తింటాం. ఇంకా ఎక్కువుంటే పచ్చడి చేస్తాం. కొబ్బరి రుచే కాదు పోషకాహారం కూడా. ముఖ్యంగా కొబ్బరిపాలు మరీ శ్రేష్టం. అందులో ఏమేం ఉంటాయంటే.. కొబ్బరి పాలలో శరీరానికి కావలసిన ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, సెలీనియం, ఫోలెట్, సి విటమిన్ ఉంటాయి. ఇందులో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని సురక్షితంగా ఉంచుతాయి. అంటే ముడతలు పడదు. పొడిబారదు. కాంతివిహీనమవదు. దురద, మంట, దద్దులు, సొరియాసిస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది.

కొలెస్ట్రాల్ స్థాయి అదుపులో ఉంటుంది. గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. కానీ ఎక్కువ మోతాదులో మాత్రం తీసుకోకూడదు. పొట్ట, నడుం దగ్గర పేరుకున్న కొవ్వు కరుగుతుంది. ఊబకాయం రాదు. ఇన్ఫెక్షన్లు కలిగించే వైరస్‌లను హరిస్తాయి. నొప్పి, వాపు వంటివి తగ్గుతాయి. కడుపులో అల్సర్లు చాలా వరకు తగ్గుతాయి. వెంట్రుకలు చిట్లడం, రాలటం తగ్గుతుంది. పాలతో టీ, కాఫీ తయారు చేసుకుంటాము కదా. కొబ్బరిపాలతో కూడా కాఫీ, టీ తయారుచేసుకోవచ్చు. కొంచెం ప్రత్యేకంగా ఉంటుంది. మంచి ఆరోగ్యం కూడా కూరలు, ఓట్‌మీల్, ప్రొటీన్‌షేక్, స్మూథీస్‌లలో కొబ్బరిపాలు కలపుకోవచ్చు. ఈ పాలతో సలాడ్స్‌కు అదనపు రుచి వస్తుంది. సాధారణ పాలకంటే ఈ పాలు ఎక్కువ పోషకాలు కలిగి ఉంటాయి. కొబ్బరిని తురిమి వడకడితే వచ్చేవే కొబ్బరి పాలు. ★



# టిటిడిలో కుర్చీలు కదలని వారికి స్థానచలనం !

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** పపంచప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను "మోడల్‌టౌన్"గా తీర్చిదిద్దే ప్రక్రియను వేగవంతం చేసేదిశగా తిరుమలతిరుపతిదేవస్థానం అడుగులేయనుంది. ఏడుకొండలపై ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించడమే దీని లక్ష్యంగా నిర్ధేశించారు. తిరుమలలోమరింత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దే పనులు మొదలుకానున్నాయి. రానున్న వార్షిక బ్రహ్మోత్సవాల సమయానికి ఈ ప్రణాళికలు ప్రారంభమయ్యే దిశగా టిటిడి అధికారులు కదలనున్నారు. మహిమాన్వితమైన కలియుగప్రత్యక్షదైవం,కులదైవం శ్రీవేంకటేశ్వరస్వామి పట్ల అత్యంత విశ్వాసం, భక్తిశ్రద్ధలు ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈ విషయాలపై బుధవారం అమరావతిలోని సచివాలయంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒ వి.హర్షవర్ధన్‌రాజు, జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్‌ఎసిఎ బాలాజీ ఇతర అధికారులతో సుధీర్ఘ సమీక్షలో కీలక నిర్ధేశం చేశారు. ఇప్పటికే తిరుమలపై గోవిందనామ స్మరణ తప్ప మరొకటి వినిపించడానికి వీల్లేకుండా చేశారు. రాజకీయనాయకులు,ప్రజాప్రతినిధులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు వస్తే ప్రత్యేక ప్రోటోకాల్ ,హంగు ఆర్భాటం ఉండకూడదని, ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని మార్పులు తీసుకువచ్చారు. తిరుమల ఆధ్యాత్మికం, పవిత్రత ,సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించి ముందు చూపుతో భక్తులకు సౌకర్యాలు ,వసతి,దర్శనాలను మెరుగుపరచాలని ముఖ్యమంత్రి టిటిడి అధికారులకు దిశానిర్దేశం కూడా చేయడం విశేషం. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై సిఎం స్పష్టమైన నిర్ధేశం చేశారు. వారిలో మరింతగా అనందం కనబడాలని స్పష్టం చేయడం సిఎం ఆశయాలకు దర్పణం, రానున్న రోజుల్లో ఇష్టదైవమ్ శ్రీవారిని సామాన్యభక్తులు వీలైనంత సులభంగా, త్వరగా దర్శనం చేసుకునేలా చూడాలనేది యాక్షన్‌ప్లాన్ . క్యూలైన్లలో సామాన్యభక్తులకు కనీస సౌకర్యాలు మెరుగుపరచి, క్యూలైన్లలో నిరంతరాయంగా నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు, పాలు, టీ, తాగునీరు అందిస్తున్నారు.

**- విజన్‌డాక్యుమెంట్ 2047 లక్ష్యాలు :**

ఆధునిక పట్టణప్రణాళిక నిబంధనలను అనుసరించి తిరుమల పవిత్రతను పెంపొందించేందుకు శాశ్వతమైన వ్యూహాలను అమలుచేయడం, ఉత్తమమైన ప్రణాళికలు ,వారసత్వ పరిరక్షణ, పర్యావరణ బాధ్యతలకు ప్రాధాన్యతనివ్వడం ,ప్రపంచవ్యాప్తంగా తిరుమలను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు టిటిడి ప్రయత్నిస్తోంది. తిరుమలలో రాబోవు తరాల్లో మరింత ఆధ్యాత్మిక, సాంస్కృతిక పవిత్రతను కాపాడటమే ప్రణాళిక లక్ష్యంగా పనిచేయాలనేది సిఎం సూచనలు. తిరుమలలో పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి వ్యూహాలను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. దళారీవ్యవస్థను కట్టడిచేసిన విజిలెన్స్ వింగ్ అధికారులు ,తిరుమలకు వచ్చే భక్తులు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, పలు రకాల ఆర్జిత సేవలు,అన్ని రకాల దర్శన టిక్కెట్లు, టోకెన్లు సహా తిరుమల,తిరుపతిలో ఉండే వసతి భవన సముదాయాల్లో గదులు బుకింగ్, పొందడం వాటికి ఈకెవైసి ఆధార్ అథెంటిషికేషన్ వ్యవస్థ అమలుచేయాలని సూచించారు.

**- అన్యమత ఉద్యోగులకు కాలం చెల్లినట్లే!:**

హిందూ ఆలయంలో హిందుమతంపై విశ్వాసమున్నవాళ్ళే, ఆచరిస్తున్నవాళ్ళే పనిచేయాలని, దీనికి విరుద్దంగా ఉండేవారిని తక్షణం బదిలీ చేయడానికి సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. టిటిడిలో క్రిందిస్థాయిలో అటెండర్ నుండి డిప్యూటీ ఇఒ హోదా అధికారుల వరకు ,టిటిడికి చెందిన పలు కళాశాలలు, విద్యాసంస్థల్లో అధ్యాపకులు, ప్రిన్సిపాళ్ళు, వైస్‌ప్రిన్సిపాళ్ళు, హాస్టల్ వార్డెన్‌లు ఇలా దాదాపు 300మంది ఉన్నట్లు సర్కార్‌కు నివేదిక,ఇప్పటికే 18మంది అన్యమతస్థులైన ఉద్యోగులను బదిలీ చేసినా కొందరు కుర్చీలు వీడకపోవడంపై సిఎం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం అన్యమతస్థులను సాగనంపాలని ఆదేశించడం ప్రత్యేకతసంతరించుకుంది.

**- తిష్టవేసిన వారిని పంపేయండి:**

టిటిడి నిబంధనల మేరకు దేవుని చెంత భక్తివిశ్వాసాలతో సేవచేసుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి డిప్యూటేషన్ పై వచ్చే ఐఏఎస్, ఐపిఎస్,అటవీశాఖ, రెవెన్యూ, పోలీసుశాఖలు, వైద్యఆరోగ్యశాఖలకు చెందిన ఉద్యోగులు రెండేళ్ళపాటు సేవ చేసుకోవాలి. ఆపై వారందరినీ తిరిగి వారివారి మాతృశాఖకు సాగనంపాలనేది ఉత్తర్వులు. అయితే గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో, వైసిపి టిటిడి పాలకమండలి పెద్దల అడుగులకు మడుగులు వత్తిన , తానా అంటే తందానా అని వంతపాడిన ఉన్నతాధికారులు, అధికారులు ఇంకా కూటమి ప్రభుత్వంలో పదినెలలుగా తిష్టవేసుకుని టిటిడి లో జరిగే అభివృద్ధి, అన్యాయాలు,అక్రమాలపై చర్యలు సమాచారాన్ని వైసిపి పెద్దలకు(విశ్వాసపాత్రులుగా)చేరవేస్తున్నారు. టిటిడి ఉద్యోగులు దీనిపై ఆగ్రహం చెందారు. ఇప్పుడు తాజా సమీక్షలో అలాంటి వారందరికీ, తిష్టవేసిన వైసిపి అధికారులను పంపేయాలని స్పష్టంగా ఆదేశాలివ్వడంతో తిరుపతి జెఇఒ,తిరుమలలో రెవెన్యూ అధికారి, అటవీశాఖ అధికారి, తిరుపతి విఎస్ఒ, ఎస్వీబిసిలో తెల్ల ఏనుగులు, టిటిడిలో విశ్రాంత అధికారులు, తెల్ల ఏనుగులు పదుల సంఖ్యలో కుర్చీలు వదలాల్సి వచ్చింది.

# రైల్వే బోర్డు తాజా సంస్కరణలతో అక్రమాలకు తెరపడేనా?

**గుంతకల్,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** రైల్వేలో పనిచేస్తున్న సిబ్బందికి పదోన్నతులు కల్పించే డిపార్ట్‌మెంటల్ పరీక్షల నిర్వాహణలో అక్రమాలు చోటు చేసుకోకుండా రైల్వే బోర్డు తాజాగా ప్రవేశపెట్టిన నూతన సంస్కరణల అమలుతో అక్రమాలకు తెరపడుతుందా..? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా రైల్వేలోని అన్ని విభాగాలలో ఇకపై నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పదోన్నతుల నియామకాల ఫలితాలను ఆయా రైల్వే జోన్‌లు ఉత్పత్తి కర్మాగారాలకు చెందిన హెచ్‌ఆర్‌డి ఉన్నతాధికారులు, ఆయా రైల్వే జోన్‌లకు చెందిన ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌లు తుది ఫలితాలను వెల్లడించే ముందు పర్సనల్‌గా సంతకం చేసి ఆమోద ముద్ర వేయాల్సి ఉంటుంది. తద్వారా పదోన్నతుల నియామకాల ప్రక్రియలో ఏం జరిగిన పిసిపిఓలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని రైల్వే బోర్డు తన ఆదేశాల్లో చెప్పకనే చెప్పింది. ఈమధ్య కాలంలో వివిధ రైల్వే జోన్‌లలోని కొన్ని డివిజన్‌లలో పదోన్నతుల నియామకాల ప్రక్రియలో చోటు చేసుకుంటున్న అవినీతిపై వస్తున్న ఆరోపణలు విషయం తెలిసిందే. తూర్పు మధ్య రైల్వే జోన్ మొగల్ సరాయ్ డివిజన్‌లో సిఎల్ఐల పదోన్నతుల పరీక్షల్లో అవినీతి, అక్రమాల బండారం బట్టబయలు కావడంతో బాధ్యులైన ఇద్దరు ఉన్నతాధికారులు, 17మంది లోకో పైలట్లతో సహా ఏకంగా 26మందిని సిబిఐ అరెస్టు చేసింది. ఈ విషయాలన్నింటిని తీవ్రంగా పరిగణించిన రైల్వే బోర్డు ఈ ఏడాది మార్చి 4కి ముందు నిర్వహించిన డిపార్ట్‌మెంటల్ పరీక్షలన్నింటినీ

రద్దు చేసి వాటి నిర్వహణ బాధ్యతలను ఆర్‌ఆర్‌బిల ద్వారా సిబిటి విధానంలో పరీక్షలు నిర్వహించాలని ముందుగా నిర్ణయించింది. అయితే కార్మికులు, కార్మిక సంఘాల నుంచి వస్తున్న ఒత్తిడికి తలొగ్గిన రైల్వే బోర్డు ఎట్టకేలకు దిగి వచ్చి దేశవ్యాప్తంగా 17రైల్వే జోన్‌లు, మరో 6ఉత్పత్తి కర్మాగారాలలో పెండింగ్‌లో ఉన్న 266పదోన్నతుల నియామకాల ప్రక్రియను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రిన్సిపల్ సిపిఓల భుజాలపై పూర్తి బాధ్యతలను ఉంచింది. అంతిమంగా తుది నిర్ణయం తీసుకుని తామే స్వయంగా (స్వీయ) సంతకం చేసిన తర్వాతనే తదుపరి ప్రక్రియ ముందుకు వెళ్తుంది. ఈ మేరకు ఆయా రైల్వే జోన్‌ల జనరల్ మేనేజర్(పర్సనల్)లకు రైల్వే బోర్డు ఆదేశించింది.

రైల్వే బోర్డుకు చెందిన అభిజ్ఞ వర్గాల సమాచారం మేరకు పదోన్నతుల ప్రక్రియకు సంబంధించిన వ్రాత పరీక్షలు,ధృవీకరణ పత్రాల పరిశీల, పోస్టింగ్స్‌లను కొన్ని రైల్వే జోన్,డివిజన్‌లలో

ఇంతవరకు పూర్తి కాలేదు. వాటి ఫలితాల కోసం అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. సెంట్రల్ రైల్వే జోన్‌లో 39 సెలక్షన్స్ నిర్వహించగా ఈస్టన్ రైల్వేలో 21, తూర్పు తీర రైల్వే-13,తూర్పు మధ్య రైల్వే-19, నార్త్ సెంట్రల్ రైల్వే-10,ఈశాన్య రైల్వే-3,ఈశాన్య సరిహద్దు రైల్వే-6,నార్థన్ రైల్వే-23, వాయువ్య రైల్వే-1,దక్షిణ మధ్య రైల్వేలో-13,ఆగ్నేయ మద్య రైల్వే-10, సదరన్ రైల్వే-23,నైరుతి రైల్వే-26,ఆగ్నేయ రైల్వే-12,పశ్చిమ్ రైల్వే-16,పశ్చిమ మధ్య రైల్వే-16, బెనారస్‌లో కోమోటివ్ వర్క్స్,చిత్తరంజన్‌లో కోమోటివ్ వర్క్స్, ఇంటగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలలో ఒక్కొక్కటి చొప్పున మెట్రో రైల్వేలో రెండు రైల్ వీల్ ఫ్యాక్టరీలో మరో ఐదు చొప్పున మొత్తం 17రైల్వే జోన్లలోని ఆయా డివిజన్‌లతో పాటు మరో ఉత్పత్తి కర్మాగారాలలో కలిపి మొత్తం 266డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ సెలక్షన్స్‌లో ఉన్నట్లు అధికారిక సమాచారం.

# జూన్ కల్లా హాంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేయడమే లక్ష్యం

## - ఆర్థిక ప్రణాళిక, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 10వ తేదీకి డెడ్ లైన్ విధించారని, అప్పటిలోపు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. సోమవారం అనంతపురం జిల్లా ఉరవకొండ అనంతపురం మెయిన్ రోడ్డులో ఉరవకొండ పట్టణం వద్దనున్న హంద్రీనీవా కాలువ నుండి రాగులపాడు రోడ్డు వరకు 35వ ప్యాకేజీ కింద హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను మంత్రి పరిశీలించారు. ఉరవకొండ వద్ద నుంచి రాగులపాడు వరకు హంద్రీనీవా ప్రధాన కాలువపై అధికారులతో కలిసి మంత్రి పర్యటించి పనులను సమగ్రంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచాలనే ఉద్దేశంతో 201419 మధ్యలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆరోజున శరవేగంగా 40 శాతం పనులను పూర్తిచేస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చినటువంటి ప్రభుత్వం కనీసం ఒక గంప మన్ను కూడా కాలువ మీద తీసేయలేదన్నారు. తాము మళ్లీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి అనంతపురం జిల్లాపై ఉన్న ప్రత్యేక ప్రేమ, అభిమానంతో బడ్జెట్ కేటాయింపులపై చర్చ జరుగుతున్నప్పుడు చరిత్రలో ఎన్నడూ లేనటువంటి నిర్ణయాన్ని తీసుకోవడానికి సీఎం మాకు ప్రోత్సాహం ఇచ్చారన్నారు. ఒక ప్రాజెక్టు మీద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా దాదాపు 3,800 కోట్ల రూపాయల కేటాయింపులు ఎప్పుడూ జరపలేదన్నారు. ఒక పోలవరం మినహా రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున కేటాయింపులు ఒక బడ్జెట్లో జరిపినటువంటిది ఎక్కడా కూడా లేదన్నారు. తెలంగాణ, దక్షిణాది భారతదేశంలో ఏ ఒక్క సింగల్ ప్రాజెక్టుకు ఇంత పెద్ద ఎత్తున కేటాయింపులు జరగలేదన్నారు. కేవలం కేటాయింపులు జరిపి ప్రచారం చేసుకునే ఆలోచన తమకు లేదని, పనులను కూడా వెంటనే ప్రారంభించామన్నారు. ఈ ఏడాది మార్చి 15 20వతేదీ మధ్య బడ్జెట్ అప్రూవల్ పూర్తి చేసుకుంటే, అప్పటికే సన్నద్ధత పనులు పూర్తి చేసుకుని 20 రోజుల్లోనే పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. పెద్ద ఎత్తున పనులు ప్రారంభమయ్యాయని, అనంతపురం జిల్లాలో 82 కిలోమీటర్ల మేర ఉన్న హంద్రీనీవా కాలువలో 12 కిలోమీటర్ల కాలువ వెడల్పు పనులు ఇప్పటికే పూర్తిస్థాయిలో చేసేయడం జరిగిందన్నారు. 10 నుంచి 15 శాతం పని ఇప్పటికే పూర్తయిందన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ 10వ తేదీకి డెడ్ లైన్ విధించారన్నారు.



హంద్రీ నీవా కాలువ పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి

హెచ్‌ఎన్ఎస్ఎస్ సిఈ, ఎస్ఈ, కాంట్రాక్టర్లు అందరూ కూడా ఇదే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన గడువులోపు పనులు పూర్తి చేయాలంటే ఇది ఒక ఇంజనీరింగ్ ఛాలెంజ్ అన్నారు. 20 ఏళ్లపాటు కాలువలో ఎంత మట్టి ఎత్తివేశామో.. దాంట్లో 60 70 శాతం మట్టిని ఇప్పుడు తీయాల్సి వస్తుందన్నారు. 7 మీటర్ల కాలువని పెంచుతున్నామని, 12 మీటర్ల నుంచి 19 మీటర్ల వెడల్పు వరకు చేసుకుంటున్నామని, 20 సంవత్సరాలలో జరిగిన పనిని 70 రోజుల్లో పూర్తిచేసేలా ప్రణాళిక వేయడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలోకి వచ్చినప్పుడు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని, సాయిల్ బిహేవియర్, సెట్టింగ్ చాలా వేగంగా చేస్తామనుకుంటే వర్షాలు ఉండడం, కెనాల్ లో నీరు ఆగిపోయిన వెంటనే డ్రై కాకపోవడంతో స్లైట్ డ్రై కాక స్లస్సి మెటీరియల్ వస్తోందని, తీయడానికి మిషన్లు ఇరుక్కుపోతున్నాయని, టిప్పర్లు సగం మాత్రమే లోడ్ చేసుకుని ఎక్కువసార్లు తిరగాల్సి వస్తోందని, ఇలా అనేక ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఎక్కడా వెనక్కి తగ్గడం లేదని, ఈరోజుకు 195 పెద్ద ఎస్కవేటర్లు పనిచేస్తున్నాయని, దానికి రెట్టింపు స్థాయిలో టిప్పర్లు, రోజర్లు, కాంప్యాక్టర్స్ పనిచేస్తున్నాయన్నారు. నిశ్శబ్దంగా హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే పనులు పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతోందన్నారు.

# సన్ రైజర్స్‌కు ప్లే ఆఫ్స్ సంక్లిష్టం



## ఇప్పటికే వరుసగా 4 ఓటములు

### మిగిలిన 9లో 8 గెలిస్తేనే ఆరెంజ్ ఆర్మీకి ఛాన్స్

**ఢిల్లీ:** పాట్ కమ్మిన్స్ కెప్టెన్సీలోని సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపిఎల్-2025 సీజన్‌లో ఓటముల పరంపర కొనసాగుతోంది. గుజరాత్‌పై ఆరెంజ్ ఆర్మీ టాప్ ఆర్డర్ మరోసారి విఫలమైంది. గుజరాత్ టైటాన్స్‌తో ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన సన్ రైజర్స్ హైదరాబాద్ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఇది సన్‌రైజర్స్‌కు వరుసగా నాలుగో ఓటమి. హాట్ ఫేవరేట్‌గా, డిఫెండింగ్ రన్నరప్‌గా ఈ 18వ సీజన్‌లో బరిలోకి దిగినా పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో పదో స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్ రైజర్స్ ప్లే ఆఫ్ గండాన్ని ఎదుర్కొంటోంది. ఈ జట్టు ఇంకా 9 మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా, వీటిల్లో 8 మ్యాచ్‌లు గెలిస్తేనే ప్లే ఆఫ్‌కు చేరే అవకాశం ఉంటుంది. తొలి మ్యాచ్‌లో 286 పరుగుల భారీ స్కోరు సాధించడం ద్వారా అద్భుత ఆరంభాన్ని ఇచ్చినాకానీ, ఆ తర్వాత ఆడిన 4 మ్యాచ్‌ల్లో 200 పరుగులు కూడా చేయలేకపోయింది. బ్యాటింగ్ వైఫల్యం కారణంగా హైదరాబాద్ జట్టు వరుసగా నాలుగో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 286 పరుగుల రికార్డ్ స్కోర్ నమోదు చేసి భారీ విజయం నమోదు చేసిన సన్ రైజర్స్, ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, గుజరాత్ టైటాన్స్ చేతిలో ఘోర పరాజయాలను చవిచూసింది. ప్రస్తుతం సన్ రైజర్స్ హైదరాబాద్ 5 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 1 దాంట్లో విజయం సాధించగా, 4 ఓటమి చెందింది. దీంతో 2 పాయింట్లు, 1.629 నెట్ రన్ రేట్‌తో పాయింట్ల పట్టికలో అట్టడుగున 10వ స్థానంలో కొనసాగుతోంది. ఇక నుండి ఈ జట్టు విజయం వైపు పయనించకపోతే, గత 2024 సీజన్‌లో రన్నరప్‌గా నిలిచినా, ఈ సారి మాత్రం ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించే ఛాన్స్ ఉంది. లీగ్ దశలో సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఇంకా 9 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఎలాంటి సమీకరణంతో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ చేరాలంటే ఆ జట్టు ఇంకా 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించాలి. అప్పుడే 9 విజయాలు 18 పాయింట్లతో ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకుంటుంది. ఈ 9 మ్యాచ్‌ల్లో రెండు మ్యాచ్‌లు ఓడినా సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.

ఈ జట్టు నెట్ రన్‌రేట్ కూడా దారుణంగా ఉంది. కాబట్టి తదుపరి 9 మ్యాచ్‌ల్లో విజయం సాధించడమే కాకుండా నెట్ రన్‌రేట్ కూడా మెరుగు పర్చుకోవాలి. మరో మూడు మ్యాచ్‌ల్లో ఓడితే మాత్రం సన్ రైజర్స్ హైదరాబాద్ అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించనుంది. సన్ రైజర్స్ బ్యాటర్లు చెలరేగితేనే ఆ జట్టుకు విజయాలు దక్కుతాయి.

ముఖ్యంగా ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్‌లు బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. ఈ నలుగురు ఫామ్‌లోకి వచ్చి భారీ స్కోర్లు నమోదు చేస్తేనే ఇతర ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతోంది. భారీ స్కోర్లు నమోదు అయితే బౌలర్లు సైతం సత్తా చాటుతారు. వీలైనంత త్వరగా సన్ రైజర్స్ తమ తప్పిదాలను సరిదిద్దుకొని చెలరేగాలి. లేకుంటే ఈ సీజన్‌లో కూడా ఆరెంజ్ ఆర్మీ అభిమానులకు నిరాశే ఎదురవుతోంది.



## వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నీలో.. భారత్ బాక్సర్లకు 6 పతకాలు

**న్యూఢిల్లీ:** తొలిసారిగా ఆరోజుల పాటు జరిగిన వరల్డ్ బాక్సింగ్ కప్-2025 టోర్నమెంట్ ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో 6 పతకాలు నమోదయ్యాయి. వీటిలో ఒక స్వర్ణం, ఒక రజతం, 4 కాంస్య పతకాలు ఉన్నాయి. బ్రెజిల్‌లోని ఫాజ్‌డులుగా నగరంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో 6 గురు బాక్సర్లు ఈ పతకాలను సంపాదించారు. పురుషుల 70 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ హితేష్ స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నాడు. ఫైనల్లో హితేష్‌తో తలపడాల్సిన ఇంగ్లండ్‌కు చెందిన ఒడెల్ కమారా గాయం బారిన పడటంతో బరిలోకి దిగలేదు. దీంతో వాకోవర్‌తో హితేష్‌కు బంగారు పతకం ఖరారైంది. అలాగే పురుషుల 65 కిలోల విభాగంలో అభినాశ్ జమ్వాల్ రజత పతకాన్ని సంపాదించాడు. ఫైనల్లో అభినాశ్ 0-5తో బ్రెజిల్‌కు చెందిన యురీ రెయిస్ చేతిలో ఓడిపోవడంతో రెండో స్థానం కింద రజత పతకం లభించింది. ఇక సెమీఫైనల్లో పరాజయం పాలైన నలుగురు భారత్ బాక్సర్లు జాదూమణి సింగ్ 50 కేజీల విభాగంలో, మనీష్ రాథోడ్ 55 కేజీల విభాగంలో, సచిన్ సివాచ్ 60 కేజీల విభాగంలో, విశాల్ 90 కేజీల విభాగంలో కాంస్య పతకాలు గెల్చుకున్నారు. ఆరు రోజుల పాటు జరిగిన ఈ వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నమెంట్‌లో 19 దేశాలకు చెందిన 130 మంది బాక్సర్లు పోటీ పడ్డారు.

## ఐ లీగ్ ఛాంపియన్‌గా గోవా ఫుట్‌బాల్ క్లబ్



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఐ లీగ్ 2024-2025 సీజనులో గోవాకు చెందిన చర్చిల్ బ్రదర్స్ ఫుట్‌బాల్ క్లబ్ టాప్ ర్యాంక్ నిలిచి ఛాంపియన్‌గా అవతరించింది. రియల్ కశ్మీర్ ఫుట్‌బాల్ క్లబ్‌తో శ్రీనగర్ వేదికగా జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌ను 1-1 గోల్స్‌తో డ్రా చేసుకున్న గోవా జట్టు 40 పాయింట్లతో అగ్రస్థానంతో లీగ్‌ను ముగించింది. తాజా సీజన్‌లో 22 మ్యాచ్‌లు ఆడిన గోవా ఫుట్‌బాల్ క్లబ్ 11 విజయాలు, 4 పరాజయాలు, 7 డ్రాలు నమోదు చేసుకుంది. ఈ క్రమంలో మొత్తం 45 గోల్స్ చేసిన ఆ జట్టు తన ప్రత్యర్థులకు 25 గోల్స్ ఇచ్చుకుంది. ఈ చివరి మ్యాచ్‌లో గోవా జట్టు తరపున రఫిక్ అమిను (50వ నిముషంలో) ఏకైక గోల్ కొట్టగా, కశ్మీర్ టీమ్ తరపున రామ్‌సంగ ట్లైచున్ (8వ నిముషంలో) గోల్ చేశాడు. ఇక అక్కడే జరిగిన మరో మ్యాచ్‌లో ఇంటర్ కాశీ జట్టు 3-1 గోల్స్ తేడాతో రాజస్థాన్ ఫుట్‌బాల్ క్లబ్‌పై విజయం సాధించింది. ఈ సీజనులో ఇంటర్ కాశీ జట్టు 22 మ్యాచ్‌లు ఆడగా, అందులో 11 విజయాలు, 5 పరాజయాలు, 6 డ్రాలతో 39 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. కాగా మొత్తం 12 జట్లు పోటీపడ్డ ఐ లీగ్‌లో హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి డెక్కన్ ఫుట్‌బాల్ క్లబ్ 9వ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సీజనులో మొత్తం 22 మ్యాచ్‌లు ఆడిన ప్రీనిధి జట్టు 7 విజయాలు, 8 పరాజయాలు, 7 డ్రాలతో 28 పాయింట్లు ఖాతాలో వేసుకుంది. 2021-2022 సీజనులో హైదరాబాద్ శ్రీనిధి మూడో స్థానంలో, 2022-23 సీజనులో రెండో స్థానంలో, 2023-24 సీజనులో రెండో స్థానం పొందగా, ఈ సారి మాత్రం తీవ్ర నిరాశపరిచింది.

## షూటింగ్ ప్రపంచ కప్‌లో.. భారత్ షూటర్ రుద్రాంక్ష్‌కు స్వర్ణం



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో రెండో స్వర్ణ పతకం చేరింది. దీంతో ఇప్పటి వరకూ ఈ టోర్నీలో భారతన రెండు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం గెలిచి నాలుగు పతకాలతో రెండో స్థానంలో ఉంది. ఇక టోర్నీ విషయానికి వస్తే అర్జెంటీనాలో జరిగిన పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో భారత్ షూటర్ రుద్రాంక్ష్ బాలా సాహెబ్ పాటిల్ పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్దతిలో జరిగిన ఫైనల్లో 21 ఏళ్ల రుద్రాంక్ష్ 252.9 పాయింట్లు స్కోరు చేసి అగ్ర స్థానాన్ని దక్కించుకున్నాడు. హంగేరికి చెందిన మార్టన్ పెనీ 251.7 పాయింట్లుతో రజత పతకాన్ని, అర్జెంటీనాకు చెందిన జూలియన్ గుటిరెజ్ 230.1 పాయింట్లతో కాంస్య పతకాన్ని సంపాదించుకున్నారు. ఫైనల్లో పోటీపడ్డ మరో భారత్ షూటర్ అర్జున్ బబూటా 144.9 పాయింట్లతో 7వ స్థానంలో నిలిచాడు. ఓవరాల్‌గా ప్రపంచ కప్ టోర్నీల చరిత్రలో రుద్రాంక్ష్‌కు ఇది ఐదో పతకం కావడం విశేషం. గతంలో అతను రెండుస్వర్ణాలు (2023, కైరో), రెండు కాంస్యాలు (2023, భోపాల్) సాధించాడు. కాగా అంతకు ముందు 47 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్ రౌండ్‌లో అర్జున్ 643.5 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో, రుద్రాంక్ష్ 633.7 పాయింట్లతో రెండో ర్యాంక్‌లో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించారు. క్వాలిఫయింగ్ రౌండ్‌లో టాప్-8లో నిలిచిన వారు మాత్రమే ఫైనల్లో పోటీపడతారు. ఇక మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ ఈవెంట్‌లో సిఫ్ట్ కౌర్ సామ్రా భారత్‌కు తొలి స్వర్ణ పతకాన్ని అందించింది.

## గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మకు జరిమానా



**న్యూఢిల్లీ:**నగుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మకు షాక్ తగిలింది. క్రీడా పరికరాలను అవమానించినందుకు గానూ ఐపిఎల్ అడ్వైజరీ కమిటీ ఇషాంత్‌కు మ్యాచ్ ఫీజులో 25శాతం జరిమానా విధించింది. అలాగే ఓ డీమెరిట్ పాయింట్‌ను కేటాయించింది. తాజాగా సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐపిఎల్ ప్రవర్తనా నియమావళిని ఇషాంత్ శర్మ ఉల్లంఘించినట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఐపిఎల్‌లోని ఆర్టికల్ 2.2 ప్రకారం లెవల్ 1 తప్పును ఇషాంత్ శర్మ అంగీకరించాడని పేర్కొంది. లెవల్ 1 ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకుగానూ మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడని వెల్లడించింది. కాగా, ఐపిఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం మ్యాచ్ సమయంలో క్రికెట్ పరికరాలు లేదా దుస్తులు, గ్రౌండ్ పరికరాలు దుర్వినియోగం చేసినవారికి జరిమానా విధిస్తారు. సాధారణ క్రికెట్ చర్యలకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా వికెట్లను కొట్టడం, తన్నడం, యాడ్ బోర్డులు, బౌండరీ కంచెలు, డ్రెస్సింగ్ రూమ్ తలుపులు, అద్దాలు, కిటికీలు, ఇతర ఫిక్చర్లలకు నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఈ విధమైన చర్యలు తీసుకుంటారు.

# మార్కెట్లకు రూ.14 లక్షల కోట్ల నష్టాలు


**ముంబై, ఏప్రిల్ 7:** వాణిజ్య యుద్ధ భయాలు మార్కెట్లను కుదిపేశాయి. ట్రంప్ సుంకాల మోత మోగిస్తే, చైనా సైతం ఢీ అంటూ టారిఫ్ సమరంలోకి దూకడంతో ఈ వాణిజ్య భయాలు మరింత తీవ్రమయ్యాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా వృద్ధిపై ఆందోళనలు, మాంద్యం పరిస్థితులు తలెత్తొచ్చన్న భయాలు ప్రపంచ మార్కెట్లలో సునామీలాంటి వాతావరణం నెలకొంది. మన మార్కెట్లూ ఆ సునామీలో కొట్టుకుపోయాయి. రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి ప్రధాన షేర్లు నష్టపోగా, కుబేరుల సంపద ఆవిరైపోయింది. మెటల్ స్టాక్స్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఆరంభంలో ఓ దశలో 4 వేల పాయింట్ల నష్టాన్ని చవిచూసిన సెన్సెక్స్ కాస్త కోలుకుని 2,226 పాయింట్ల నష్టానికి



పరిమితమైంది. నిఫ్టీ 742 పాయింట్ల నష్టంతో 22,150 ఎగువన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 2226.79 పాయింట్ల నష్టంతో 73,137.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 21,743.65 పాయింట్ల కనిష్టానికి చేరి చివరికి 742.85 పాయింట్ల నష్టంతో 22,161.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.85గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్ మినహా మిగిలిన షేర్లూ నష్టాల్లో ముగియడం విశేషం. టాటా స్టీల్ 7.73శాతం, ఎల్అండ్‌టి 5.78శాతం, టాటా మోటార్స్ 5.54శాతం, కోటాక్ మహీంద్రా బ్యాంకు 4.33శాతం, ఇన్ఫోసిస్ 3.75శాతం చొప్పున ప్రధానంగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ షేర్లు 3.63శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 3.88శాతం చొప్పున నష్టపోయాయి. బ్యాంకు నిఫ్టీ కూడా 3.19 శాతం నష్టపోయి 49,860 వద్ద ముగిసింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.14లక్షల కోట్లు ఆవిరై రూ.389 లక్షల కోట్లకు చేరింది. రంగాల వారీగా చూసుకుంటే, మెటల్, రియాలిటీ స్టాక్స్ ప్రధానంగా అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోగా, మిగిలిన రంగాల షేర్లూ నష్టాలు చవిచూశాయి.

## ఆ నలుగురి నష్టం రూ.85వేల కోట్లు

**ముంబై, ఏప్రిల్ 7:** ట్రంప్ టారిఫ్ల దెబ్బతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం కుదేలయ్యాయి. సెకన్ల వ్యవధిలో మార్కెట్లో రూ.లక్షల కోట్ల సంపద ఆవిరైంది. ఈ ప్రభావం దేశీయ కుబేరులపైనా తీవ్రంగానే పడింది. టాప్-4 కుబేరుల సంపద ఒక్కరోజు 10 బిలియన్ డాలర్లకుపైగా అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.85వేల కోట్లు కరిగిపోయింది. అపర కుబేరుడు ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ షేర్లు సోమవారం ట్రేడింగ్‌లో భారీగా పతనమయ్యాయి. నిఫ్టీలో ఈ కంపెనీ షేరు విలువ దాదాపు 3.5 శాతం కుంగింది. ఇంట్రాడేలో 7.4శాతం నష్టంతో యేడాది కనిష్టానికి చేరింది. దీంతో అంబానీ వ్యక్తిగత నికర సంపద ఏకంగా 3.6 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.30 వేల కోట్లు తగ్గి 87.7 బిలియన్ డాలర్లకు చేరింది. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు కూడా 5శాతం మేర నష్టపోయాయి. దీంతో ఈ సంస్థ అధినేత గౌతమ్ అదానీ నికర సంపదలో 3 బిలియన్ డాలర్లు ఆవిరయ్యాయి. ప్రస్తుతం



ఆయన మొత్తం ఆస్తుల విలువ 57.3 బిలియన్ డాలర్లకు తగ్గినట్లు ఫోర్బ్స్ పేర్కొంది. ఒపి జిందాల్ గ్రూప్ అధినేత సావిత్రిజిందాల్ నికర సంపద సోమవారం 2.2 బిలియన్ డాలర్ల మేర కుంగి 33.9 బిలియన్ డాలర్లకు చేరింది. ట్రంప్ టారిఫ్ల దెబ్బతో ఐటి షేర్లు భారీగా కుదేలయ్యాయి. దిగ్గజ సంస్థ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేరు విలువ 3.3శాతానికిపైగా కుంగింది. దీంతో ఈ కంపెనీ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్ వ్యక్తిగత నికర సంపద 1.5 బిలియన్ డాలర్లు తగ్గి 30.9 బిలియన్ డాలర్లకు చేరినట్లు కూడా ఫోర్బ్స్ వెల్లడించింది.

## ఇన్వెస్టర్లకు రూ.45 లక్షల కోట్లు హాంఫట్

**వాషింగ్టన్, ఏప్రిల్ 7:** అమెరికా అధ్యక్షుగడు ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి భారత ఇన్వెస్టర్ల సంపద పెద్ద మొత్తంలో ఆవిరైపోయింది. మన దేశంలో సుమారు రూ.45.57 లక్షల కోట్ల మార్కెట్ విలువ కలిగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జనవరి 20 నాటికి మనదేశంలో రూ.4,31,59,726 కోట్ల మార్కెట్ విలువ ఉండేది. అది కాస్తా రూ.3,86,01,961 కోట్లకు తగ్గింది.. ఇన్వెస్టర్ల భయాలను, మార్కెట్ అస్థిరతను సూచించే విక్స్ సూచి భారీగా పెరిగింది. సోమవారం ఒక్కరోజే ఇన్వెస్టర్ల సంపద రూ.20.16 లక్షల కోట్లు కరిగి పోయింది. సెన్సెక్స్ ఒక దశలో 5.22 శాతానికిపైగా పతనమైపోయింది. బిఎస్ఇ నమోదిత కంపెనీల విలువ 4.5 లక్షల కోట్ల డాలర్లకు పడిపోయింది. టాటా స్టీల్, టాటా మోటార్స్ 10 శాతానికిపైగా నష్టపోయాయి. ఇక ఎల్అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి దిగ్గజ సంస్థల షేర్ల



విలువ భారీగా పతనమైంది. బిఎస్ఇ నమోదదిత 725 కంపెనీల షేర్లు సోమ వారం ట్రేడింగ్‌లో యేడాది కనిష్టానికి చేరింది. వీటిల్లో భారత్ ఫోర్జ్, బాటా ఇండియా, బజాజ్ ఆటో, డాబర్ ఇండియా వంటివి ఉన్నాయి. ఏకంగా 517 కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్‌కు పడడం విశేషం.

## బ్యాంకుల్లో మహిళల ఖాతాలే ఎక్కువ

**ముంబై, ఏప్రిల్ 7:** దేశీయంగా బ్యాంకు ఖాతాల్లో మహిళల వాటా 39.2 శాతమని ఒక నివేదికలో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. గ్రామీణ ప్రాంతాలలో అయితే మరింత అధికంగా 42.2 శాతంగా నమోదైనట్లు వెల్లడించింది. 'ఉమన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2024: సెలెక్టెడ్ ఇండికేటర్స్, డేటా' పేరుతో గణాంకాలు, పథకాల అమలు శాఖ నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం మహిళల ఖాతాల ద్వారా మొత్తం బ్యాంకు డిపాజిట్లలో 39.7 శాతం లభిస్తున్నాయి. ఇక కొన్నేళ్లుగా స్టాక్ మార్కెట్లో ప్రజల పెట్టుబడులు పెరుగుతున్నాయి. దీంతో డీమ్యాట్ ఖాతాల సంఖ్య బలపడుతూ వస్తోంది. 2021 మార్చి 31లో నమోదైన 33.26 మిలియన్ డీమ్యాట్ ఖాతాలు 2024 నవంబరు 30కల్లా



143.02మిలియన్లకు చేరాయి. వెరసి నాలుగు రెట్లుపైగా ఎగశాయి. వీటిలో పురుషుల ఖాతాలు భారీగా 26.59 మిలియన్ల నుంచి 115.31 మిలియన్లకు జంప్ చేశాయి. అయితే మహిళల ఖాతాలు కూడా 6.67 మిలియన్ల నుంచి 27.71 మిలియన్లకు పెరిగాయి. 1952లో 17.32 కోట్లుగా నమోదైన మహిళా ఓటర్ల సంఖ్య 2024 కల్లా 97.8 కోట్లకు పెరిగింది. కనీసం ఒక మహిళా డైరెక్టర్ గల డిపిఐఐటి గుర్తింపు పొందిన స్టార్టప్‌లలోనూ పురోగతి కనిపిస్తోంది. 2017లో ఈ తరహా స్టార్టప్‌లు 1,943 నమోదు కాగా, 2024కల్లా 17,405కు పెరిగాయి.

## పెరిగిన విదేశీ కరెన్సీ నిల్వలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** మార్చి 28 నాటికి భారతదేశ విదేశీ మారక నిల్వలు 6.596 బిలియన్ డాలర్లు పెరిగి 665.396 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది దాదాపు ఐదు నెలల్లో అత్యధిక వారాంతపు లాభం అని ఆర్‌బిఐ డేటా తెలిపింది. ఈ గణనీయమైన పెరుగుదల దాదాపు ఐదు నెలల్లో అత్యధికం. ఇది ఒక కాలం తగ్గుదల తర్వాత జరిగింది. ఆర్‌బిఐ డేటా ప్రకారం.. గత మూడు వారాల్లో ఫారెక్స్ నిల్వలు మొత్తం 20.1 బిలియన్ డాలర్లు పెరిగాయి. తాజా నివేదిక వారంలో దాదాపు 6.6 బిలియన్ డాలర్లు జోడించబడ్డాయి. భారత ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడిదారుల విశ్వాసం దెబ్బతినడమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. మార్చి 28 నాటికి, బంగారం నిల్వలు 77.793 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని, విదేశీ కరెన్సీ ఆస్తుల విలువ 565.014 బిలియన్ డాలర్లుగా ఉందని డేటా చూపిస్తుంది. ఇదే కాలంలో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 0.6 శాతం పెరిగింది. ఈ పెరుగుదల భారత స్టాక్ మార్కెట్లలో విదేశీ పెట్టుబడుల విశ్వాసం పునరుద్ధరించబడటానికి సంకేతంగా పరిగణిస్తారు. రూపాయి విలువ గణనీయంగా తగ్గకుండా నిరోధించడానికి ఆర్బీఐ జోక్యం చేసుకోవడం వల్ల నిల్వల్లో ఏదైనా తగ్గుదల సాధారణంగా జరుగుతుంది. భారతదేశం ప్రస్తుత ఫారెక్స్ నిల్వలు దాదాపు 10 నుండి 11 నెలల అంచనా వేసిన దిగుమతులను కవర్ చేయడానికి సరిపోతాయని అధికారిక అంచనాలు సూచిస్తున్నాయి. 2023లో భారతదేశం తన విదేశీ మారక నిల్వలకు దాదాపు 58 బిలియన్ డాలర్లు జోడించింది. 2022లో ఇది 71 బిలియన్ డాలర్లుగా ఉంది. 2024లో నిల్వలు 20 బిలియన్ డాలర్లకు పైగా కొద్దిగా పెరిగాయి.



విదేశీ మారక నిల్వలు లేదా ఎఫ్ఎక్స్ నిల్వలు అనేవి ఒక దేశం కేంద్ర బ్యాంకు లేదా ద్రవ్య అధికారం కలిగి ఉన్న ఆస్తులు. ఇవి ప్రధానంగా యుఎస్ డాలర్ వంటి రిజర్వ్ కరెన్సీలలో ఉంటాయి. చిన్న భాగాలు యూరో, జపనీస్ యెన్, పౌండ్ స్టెర్లింగ్‌లలో ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ తరచుగా ద్రవ్యతను నిర్వహించడం ద్వారా కరెన్సీ మార్కెట్లో జోక్యం చేసుకుంటుంది. బలహీనపడుతున్న రూపాయిని అరికట్టడానికి డాలర్లను అమ్మడం, రూపాయి బలపడినప్పుడు డాలర్లను కొనుగోలు చేయడం జరుగుతుంది.

# వాణిజ్యం

## యేడాది కనిష్టానికి టాటా మోటార్స్, రిలయన్స్ షేర్లు

**ముంబై, ఏప్రిల్ 7:** మార్కెట్‌లో భారీ పతనం, మునుపెన్నడూ చూడని ఉత్పాతం, బ్లాక్ మండే..ఇలా మార్కెట్ పరిస్థితిని ఎలా వర్ణించినా తక్కువే. ట్రంప్ టారిఫ్‌ల రూపంలో నొక్కిన ప్యానిక్ బటన్‌కు ప్రపంచ దేశాల మార్కెట్లు విలవిల్లాడుతున్నాయి. వాణిజ్య యుద్ధం, మాంద్యం భయాలతో మార్కెట్లు షేక్ అవుతున్నాయి. మన మార్కెట్లూ అదే బాటలో పయనిస్తున్నాయి. ప్రధానంగా ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు సోమవారం భారీ నష్టాల్లో ట్రేడయ్యాయి. ఇంట్రాడేలో 7.4శాతం నష్టంతో కంపెనీ షేర్లు యేడాది కనిష్టానికి చేరాయి. అంతర్జాతీయ మార్కెట్ల



నుంచి ప్రతికూల సంకేతాలతో రూ.1,115 వద్ద కనిష్టానికి చేరాయి. గతఆరు ట్రేడింగ్ సెషన్లలో నష్టాల కారణంగా రూ.2.26 లక్షల కోట్ల మార్కెట్ విలువ కోల్పోయింది. అమెరికాలోకి దిగుమతి అయ్యే ఆటోమొబైల్ ఉత్పత్తులపై 25శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించిన రోజే టాటా మోటార్స్ షేర్లు కుంగాయి. ఈ క్రమంలో టాటా మోటార్స్‌కు చెందిన జాగ్వార్ ల్యాండ్ రోవర్ అమెరికాకు ఎగుమతులను నిలిపివేసిందన్న వార్తలతో సోమవారం భారీగా పతనమయ్యాయి. ఇంట్రాడేలో 10శాతం మేర క్షీణించి రూ.552 వద్ద లోయర్ సర్క్యూట్‌ను చేరాయి. టాటాలకు చెందిన రిటైల్ సంస్థ ట్రెంట్ షేర్లు కూడా భారీ పతనం అయ్యాయి. ఇంట్రాడేలో కంపెనీ షేర్లు 19.2 శాతం పతనమై రూ.4,491 వద్ద కనిష్టానికి చేరాయి. 2020 మార్చి తర్వాత కంపెనీ షేర్లు ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. టాటా గ్రూపునకు చెందిన టిసిఎస్, టాటా స్టీల్, టాటా మోటార్స్, టైటాన్ కంపెనీ, టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, ట్రెంట్ కంపెనీ షేర్లు అమ్మకాల ఒత్తిడి కారణంగా ఉమ్మడిగా రూ.1.28 లక్షలకోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. నాల్కో, భారత్ ఫోర్జ్, ప్రీమియర్ ఎనర్జీస్, టాటా టెక్నాలజీస్, కెపిఐటి టెక్నాలజీస్, ఎల్అండ్‌టి, ఎన్ఎండిసి వంటి స్టాక్స్ యేడాది కనిష్టానికి చేరాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.

## రీ ఓపెన్ అయిన అర్జీలపై మరింత జవాబు దారీతనం కలిగి ఉండాలి : జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త )**

ప్రజా సమస్యల పరిష్కార విషయంలో ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజల నుంచి అధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం ముఖ్యం అన్నారు. అర్హత కలిగిన అర్జిల విషయంలో పరిష్కార విధానంలో చూపే శ్రద్ధ, పరిష్కారం కానీ వాటి విషయంలో కూడా తగిన కారణాలు వివరించి సంతృప్తి చెందేలా చూడాలన్నారు. జిల్లాలో 946 అర్జీలు రీ ఓపెన్ అవ్వడం జరిగిందనీ, వాటిలో ఇంకా 69 అర్జీలు పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. రీ ఓపెన్ చేసిన ప్రతి ఒక్క అర్జీ దారునీతో వ్యక్తిగతంగా కలిసి పరిష్కారం వివరాలు తెలియ చేయడం ముఖ్యం అన్నారు. ఈ రోజు స్వీకరించిన 193



అర్జీలలో రెవెన్యూ 114, పోలీస్ 25, పంచాయతి రాజ్ 21 , ఇతర శాఖలకు చెందిన 33 ఉన్నట్లు తెలిపారు. పిజిఆర్ఎస్ లో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎమ్ఆర్ఆర్ ప్రేమ్ కుమార్, డి ఎల్ డి వో లు పి. వీణా దేవి, ఏ. స్లీవా రెడ్డి, డిపివో శాంత మణి, ఇతర జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలి



**అంబాజీపేట , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :**

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉందని వైద్యాధికారులు పి.రవికుమార్, బి.వెంకటేష్ లు అన్నారు. మండలం లోని ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్ఓ ఎం. రవికుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీని సోమవారం నిర్వహించారు. మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ నినదించారు. ఆయుష్మాన్ భారత్, జాతీయ ఆరోగ్య మిషన్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ అమ్మకం స్టాల్ ఏర్పాటు

**మామిడికుదురు , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :**

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల విక్రయం స్టాల్ ను మామిడికుదురులో సోమవారం ఏర్పాటు చేశారు. ఎటువంటి క్రిమి సంహారకాలు, రసాయనాలు వాడకుండా సహజ సిద్ధంగా లభించే ప్రకృతి వనరులతో సాగు చేసిన పంటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని మహిళా ప్రతినిధి కుదుపూడి జానకి పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు.



మహిళా రైతులు చెల్లుబోయిన రాధ,కుసుమ పద్మావతి స్టాల్లో ఏర్పాటు చేసిన కూరగాయలను విక్రయించారు.

## ఇంటర్వ్యూలకు పోటెత్తిన దరఖాస్తుదారులు



**మామిడికుదురు , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :**

వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి సోమవారం మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకు సిబ్బంది ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు దరఖాస్తు దారులు భారీగా తరలివచ్చారు.

ఎంపీడీవో కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మామిడికు దురు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్లు 9 గ్రామాలకు చెందిన దరఖాసుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉదయం సాయంత్రం రెండు విడతలుగా జరిగిన ఇంటర్వ్యూలో 800 మంది దరఖాస్తుదారులు ఏర్పాటు చేసుకునే యూనిట్లపై బ్యాంకర్లు ముఖాముఖిగా చర్చించారు.

## భూషణ్ నాయుడుకి చిరు సత్కారం



**అంబాజీపేట , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :**

అంబాజీపేట మండలం రామ్ చరణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు బోనగిరి భూషణ్ నాయుడుకి చిరు సత్కారం జరిగింది. గత నెల 27న జరిగిన రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా అంబాజీపేటలో నిర్వహించిన సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరం, మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టి పలువురి మన్ననలు పొందారు. రామ్ చరణ్ ఫ్యాన్స్ అందించిన సేవలను గుర్తించిన చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ (సీసీటీ) ఆధ్వర్యంలో హైదరాబాదులో అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు చేతుల మీదుగా భూషణ్ నాయుడికి మెమెంటోను అందజేసి,చిరు సత్కారం చేశారు. అంబాజీపేట రామ్ చరణ్ ఫ్యాన్స్ ను సిసిఆర్ గుర్తించడంతో ఫాన్స్ హర్షం వ్యక్తం చేసింది.

## మార్కెట్ డ్రైనేజీ పనులు పరిశీలించిన దాట్ల

**కాట్రేనికోన , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త )**

కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని సంత మార్కెట్ ప్రాంతంలో కోటి పది లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఇంజనీరింగ్ సిబ్బందిని పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొని డ్రైనేజీ ద్వారా నీరు సక్రమంగా వెళ్ళే విధంగా నీరు వాలు గురించి అడిగి తేలుసు కున్నారు. ఇంజనీరింగ్ సిబ్బందికి పలు సూచన చేశారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి, కనక దుర్గమ్మ గుడి వద్ద నీరు నిలవ ఉండే అవకాశం ఉన్నందున దాని నివారణకు ఇంజనీరింగ్



అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతాన్ని మేరక చేయవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మార్కెట్ లో మహిళలకు ఆయన నమస్కరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో దాట్ల పవన్, పి ఎస్ ఎన్ రాజు, రవి వర్మ, వాసంశెట్టి రాజేశ్వరరావు, బండారు ఏసు, కడలి సత్యనారాయణ, కముజు రాంబాబు, కముజు సర్వేష్, వెంట్రు సుధీర్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎన్జీఆర్ విగ్రహావిష్కరణకు తరలి వెళ్లిన అభిమానులు



**మామిడికుదురు , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :**

బడుగు బలహీన వర్గాల నాయకుడు నగరం మాజీ ఎమ్మెల్యే నీతిపూడి గణపతి రావు విగ్రహావిష్కరణకు మామిడికుదురు మండలం నుండి ఆయన అభిమానులు సోమవారం భారీగా తరలి వెళ్లారు.పి.గన్నవరం డొక్కా సీతమ్మ వారధి వద్ద ఎన్.జీ. ఆర్. అభిమానులు ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహం ప్రారంభోత్సవానికి వారు వెళ్లారు. నగరం గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే తనయుడు నీతిపూడి గణేష్ బాబు స్వగృహం నుంచి భారీ ర్యాలీ బయలు దేరి వెళ్ళింది. ఇంటి సమీపంలో ఉన్న మాజీ కేంద్ర మంత్రి బి.ఎస్.మూర్తి గణపతిరావు విగ్రహాలకు గణేష్ బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి పి.గన్నవరంలో ఆవిష్కరణ స్థలికి తరలి వెళ్లారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- సౌరశక్తిని ప్రోత్సాహించేందుకే పిఎం సూర్య ఘర్ : కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు
- రావులపాలెంలో యువనేత బండారు సంజీవ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

**రావులపాలెం , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :**

గృహ, వ్యవసాయ అవసరాలకు సౌరశక్తిని ప్రోత్సాహించేందుకు పిఎం సూర్య ఘర్, పిఎం కుసుమ్ సోలార్ యోజన పథకాల ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని ఇందులో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం పీఎం సూర్య ఘర్ యోజన పథకంపై టీడీపీ యువ నాయకుడు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యానందరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమానికి 60 మంది నమోదు చేసుకున్నారని, నిరుద్యోగులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో బండారు సంజీవ్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం



అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు వారికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో సోలార్ ఎనర్జీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఎం సూర్య ఘర్ పథకాన్ని రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. బండారు సంజీవ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సోలార్ విద్యుత్ కు అధిక డిమాండ్ ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రారంభించారని, దీని ద్వారా నిరుద్యోగ యువత ఉపాధి పొందవచ్చని చెప్పారు. వివిధ సాఫ్ట్వేర్ అంశాలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి స్కిల్ ఇండియా నుంచి ఇచ్చే సర్టిఫికెట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, మద్దింశెట్టి శ్రీనివాస్, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పాజీని పరామర్శించిన మంత్రి సుభాష్



**అమలాపురం రూరల్ , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త )**

మాతృ వియోగం తో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్టు ఇందుపల్లి సర్పంచ్ చోల్లంగి శివాలిని అప్పాజీ చోలంగి సోమేశ్వర రెడ్డి లను రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసం శెట్టి సుభాష్ సోమవారం సాయంత్రం పరామర్శించారు .అప్పాజీ సోమేశ్వరరెడ్డి తల్లి యోగిని ఇటీవల ఆకస్మికంగా కన్నుమూసారు సమాచారం తెలుసుకున్న మంత్రి సుభాష్ ఇందు పల్లి లోని అప్పాజీ ఇంటికి వెళ్లి దివంగత యోగిని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు మంత్రి సుభాష్ వెంట టిడిపి సీనియర్ నాయకులు మల్లుల పోలయ్య మల్లుల రామకృష్ణ కుదు పూడి శ్రీనివాస్ పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

## " పాడా "లో పీజీఆర్ఎస్ కు 67 అర్జీలు



**పిఠాపురం , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :**

పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ( పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన, పీజీఆర్ఎస్ కు 67 అర్జీలు అందినట్లు, " పాడా " పీడీ ఎ.చైత్ర వర్షిణి తెలిపారు.అందులో మున్సిపాలిటీకి 29, రెవెన్యూకి 20, ఇతర విభాగాలకు 18, మొత్తం 67 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సూర్య గ్లోబల్, టీం హాస్పిటల్ లో లైఫ్ స్టైల్ క్లినిక్

- 2కె వాక్ ప్రారంభించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ రూరల్ , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త )**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్య గ్లోబల్, టీం హాస్పిటల్ సంయుక్తంగా ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీ ఉదయ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి 2 కే వాక్ లో పాల్గొని మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని ప్రతిరోజు వ్యాయామం చేయాలని అన్నారు. సీనియర్ సర్జికల్ నిపుణులు, చైర్మన్ బిహెచ్ పిఎస్ వీర్రాజు మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా దృడంగా ఉండాలంటే పోషక విలువలు తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. టీమ్ హాస్పిటల్లో 24 గంటలు




అందు బాటు లో ఉండే లైఫ్ స్టైల్ క్లినిక్ ఏర్పాటు చేశారు. క్లినిక్ ద్వారా ఆహారం ఆరోగ్యం గురించి ఉచితంగా కౌన్సిలింగ్ అందజేయడం జరుగుతుందన్నారు. 8000 ఖరీదు చేసే వ్యాధి నిర్ధారణ పరీక్షలు కేవలం రూ.999 లకు హెల్త్ ప్యాకేజీలు పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజీ ఆదినారాయణ, ఎస్ ఎన్ పాండా, వైద్యులు చప్పిడి వెంకటేశ్వరరావు, అడ్డాల సత్యనారాయణ, హాస్పిటల్స్ సీఈఓలు రాజా, సురేష్, నర్సింగ్ విద్యార్థులు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువలో స్నానానికి దిగి యువకుడు మృతి

**రావులపాలెం , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :**

రావులపాలెం మండలం గోపాలపురం ప్రధాన పంట కాలువలో ఆదివారం స్నానానికి దిగి గల్లంతైన యువకుడి మృతదేహం సోమవారం ఉదయం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రావులపాలెం మండలం ఈతకోట నెక్కంటి కాలనీకి చెందిన షేక్ ఖాదర్ వలీ (22) ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తుంటాడు. ఆదివారం అతను మరో ఇద్దరు యువకులతో కలిసి గోపాలపురం ప్రధాన పంట కాలువ ఆరు మామిళ్ళ వద్ద కాలువ రేవులో స్నానానికి దిగాడు. ప్రవాహ ఉధృతికి ఖాదర్ మునిగి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం ఉదయం మృతదేహం లభ్యమైంది. ఈతకోట నెక్కంటి కాలనీకి చెందిన షేక్ బాబ్జీకి ఇద్దరు కుమారులు కాగా రెండో కుమారుడైన షేక్ ఖాదర్ వలీ ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం షేక్ రషీద్, బాలాజీ అనే ఇరువురు యువకులతో కలిసి తన మోటార్ సైకిల్ పై గోపాలపురంలోని కాలువలో స్నానానికి వెళ్ళాడు. ఈత కొడుతూ ప్రవాహ ఉధృతికి గల్లంతైన అతడు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు



మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాయుడు రాము తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ఏరియా ఆసుపత్రిలో తరలించారు.

## జనసేన లో భగ్గుమన్న విభేదాలు రెండు వర్గాల దాడులు,కేసులు

**అమలాపురం , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :**

అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గ జనసేనలో వర్గవిభేదాలు సాక్షాత్తూ స్థానిక శాసనసభ్యుడు సమక్షంలో బగ్గుమన్నాయి. అంబాజీ పేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి సంబంధించి ఆదివారం ఎంఎల్ఏ అయినవిల్లి క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య వివాదం రేగింది. ఒకరిపై ఒకరు ఎంఎల్ఏ సమక్షంలోనే వాదోపవాదాలు, ఓ దశలో ఘర్షణలకు తల పడ్డారు. ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ సర్ధి చెప్పారు.ఆదే ఆక్రోశం తో జనసైనికుడు తోలేటి ఉమ ఇంటీపై మండల పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి రాజేష్ అనుచరులు దాడి చేశారు. ఉమ దంపతులు ఈదాడిలో



తీవ్రంగా గాయపడ్డారు. అలగే రాజేష్ కారును ఉమ అనుచరులు ధ్వసం చేశారు.ఈ సంఘటనపై ఇరు వర్గాల పై పోలీసులు కేసులు నమోదు చేశారు. విషయం తెలిసి అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తోలేటి ఉమా అతని భార్యను ఎమ్మెల్యే గడ్డి సత్యనారాయణ పరామర్శించారు.ఈ సందర్భంలో ఆసుపత్రి వద్ద విజువల్స్ తీయొద్దంటూ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అడ్డుకున్నారు. అలాగే దీనిపై విచారణ జరిపించి పార్టీ తరఫున క్రమ శిక్షణాచర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు .కాగా పోలిశెట్టి రాజేష్ పై చర్యలు తీసుకోకపోతే పార్టీకి దూరంగా ఉంటామని జనసైనికులు ప్రకటించారు. అలాగే తక్షణ చర్యలు తీసుకోవాలని ఏరియా ఆసుపత్రి వద్ద ఎమ్మెల్యే సత్యనారాయణను కొందరు జనసైనికులు డిమాండ్ చేశారు. అదేవింగా జనసేన ఇరు వర్గాల మధ్య ఘర్షణ కి తలపడగా ఇరువర్గాల ను వారించే ప్రయత్నం ఎమ్మెల్యే చేశారు.ఈ సంఘటన జనసేన పార్టీలో కలకలం రేపుతోంది.ఇప్పటికే కొంతమంది ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

దేవదాయ ధర్మదాయశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.



శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం
వాడపల్లి, ఆత్రేయపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, +918855 271888 +91 94910 00085

" ఏడు వారముల వాడపల్లి వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం "
కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్నను దర్శించండి శుభ ఫలితాలు పొందండి.
వాడపల్లి, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం Online టిక్కెట్లు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, దేవదాయ శాఖ అధికారిక Website : aptemples.ap.gov.in ద్వారా అష్టోత్తరం టిక్కెట్లు, విశిష్ట దర్శనం టిక్కెట్లు Online ద్వారా పొందవలెను.
మరిన్ని వివరములకు WhatsApp : +91 9491000085 కు మెసేజ్ మాత్రమే పంపవలసినదిగా మనవి.
సదా శ్రీ స్వామివారి సేవలో... నల్లం సూర్య చక్రధరరావు, డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి.
www.vsvstemple.com aptemples.ap.gov.in eovdpl@gmail.com Konaseema Tirumala Vadapalli


# కనుల పండుగా వెంకన్న కళ్యాణం

## అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

**అమలాపురం , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :** అమలాపురం శ్రీదేవి,భూదేవి సహిత శ్రీవెంకటేశ్వర స్వామి వారి కల్యాణం శుక్రవారం భక్తుల గోవింద నామస్మరణ నడుమ అంగరంగ వైభవంగా సాగింది. ఉత్సవ కమిటీ చైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న ఆధ్వర్యంలో దేవస్థానం అధికారి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు.నూతన కల్యాణ మండపంలో స్వామివార్ల ను అమ్మవార్లను ఉత్సవమూర్తు లుగా అలంకరించి అర్చకస్వాము లు కల్యాణ వేదిక పై తీసుకువచ్చి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి మాంగల్య పూజ,మాంగల్య ధారణ కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు.



వేదపండితుల వేదమంత్రాలతో వెంకటేశ్వరుని కల్యాణాన్ని పట్టణ ప్రముఖులు ఇండిగెల శ్రీనివాస రావు, పద్మావతి దంపతుల చేతుల మీదుగా అర్చకులు సుదర్శన మురళీకృష్ణాచార్యులు, పెద్దింటి సత్యనారాయణా చార్యులు, పెద్దింటి వి.బిఎల్ఎన్ ఆచార్యులు అర్చకబృందం కనుల వైభవంగా కల్యాణం జరిపించారు.వెంకన్న కళ్యాణోత్సవంలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. వివిధ కళా రూపాలను ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులను మంత్రి అభినందించా రు. పట్టణ ప్రముఖులు, అధికారులు హాజరయ్యారు. కళ్యాణానికి విశేష సంఖ్యలో హాజరైన భక్తులు కల్యాణాన్ని కనులారా తిలకించి పులకించారు. గోవిందనామ సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం లో కల్యా ణం కార్యక్రమం తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. భక్తులకోసం దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఎల్సీడీలో కల్యాణ కార్యక్రమాన్ని తిలకించారు.

# వాడపల్లి 'వెంకన్న 'కళ్యాణోత్సవాలకు అంకురార్పణ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :**



కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా సోమవారం సాయంత్రం అంకురార్పణ కార్యక్రమం కనుల పండుగ జరిగింది

పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రాసాదాచార్యులు పర్యవేక్షణలో కార్యక్రమం అత్యంతం రమణీయంగా జరిగింది. ఊరేగింపుగా పుట్టమన్ను తెచ్చి అంకురార్పణ గావిం చారు. ధ్వజస్తంభం వద్ద గరుడ పటం ఎగురవేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు కార్యక్రమాన్ని ఆర్డిఓ పి శ్రీకర్,ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్య నిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం రాజగోపురం ఎదురుగా ఎదుర్కోలు ఉత్సవం ,మూడు గంటలకు రథోత్సవం, రాత్రి 7.గంటలకు కళ్యాణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాటు చేసినట్లు





చెప్పారు.ఆలయ పరిసర ప్రాంతాలన్నీ విద్యుత్తు దీపాల అలంకరణతో సోబిల్లాయి.



# వేమగిరిలో "తిరుమల విద్యాసంస్థ"ల నూతన ప్రాంగణానికి భూమిపూజ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :** రాజమహేంద్రవరం రూరల్ వేమగిరి వద్ద తిరుమల విద్యాసంస్థల నూతనప్రాంగణానికి భూమిపూజ చేయడం ఎంతో ఆనందంగా ఉందని సంస్థ చైర్మన్ సున్న తిరుమల రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమగిరి చుట్టుప్రక్కల ప్రాంతాల విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరిక మేరకు తమ స్కాలర్ క్యాంపు వేసగిరిలో ప్రారంభిస్తున్నామని, వేమగిరి క్యాంపస్లో ఎల్ కేజి నుండి ఇంటర్ వరకు క్లాసులు జరుగుతాయని అన్నారు. 2026 -27 నుండి అడ్మిషన్లు జరుగుతాయని ఆయన తెలియజేశారు.





ముందుగా తిరుమల రావు - సరోజిని దేవి దంపతులు భూమిపూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థల డైరక్టర్ సున్న సరోజినీ దేవి, అకడమిక్ డైరెక్టర్ జి. సతీష్ బాబు, ప్రిన్సిపల్ వి. శ్రీహరి, తిరుమల అధ్యాపక మరియు ఆధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలి

## - సర్వసభ్య సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం





**కాకినాడ రూరల్ , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :** కాకినాడ రూరల్ మండలంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాలు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే నానాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే నానాజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వేసవి లో తాగునీటి ఎద్దడి లేకుండా ఫిల్టర్ బెడ్లు మార్చి ప్రజలకు మంచినీరు ఇవ్వాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. కల్లుగీత కార్మికులపై దాడులు చేయవద్దని, బెల్ట్ షాపులపై చర్యలు చేపట్టాలన్నారు. మండలంలోని ప్రజా అవసరాలను గుర్తించి సకాలంలో పనులు పూర్తి చేయ డానికి అధికారులు సహకరించాలని కోరారు. విద్యా , వైద్యం ప్రజల కు అందుబాటులో ఉండేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి పసుపులేటి సతీష్, ఎమ్మార్వో ఎస్ ఎల్ ఎన్ కుమారి, వైస్ ఎంపీపీ వీరిషా, గుత్తుల సత్తిబాబు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఈఓపిఆర్ ఆర్డి రామాంజనేయులు, ఏవో గుత్తుల భీమశంకరం, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అధునాతన ఫీచర్లతో అర్బన్ క్రూయిజర్ హైరైడర్

**రాజమహేంద్రవరం,ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :** టొయోటా కిర్లోస్కర్ మోటార్ అర్బన్ క్రూయిజర్ హైరైడర్లో భద్రత, సౌకర్యం సౌలభ్యాన్ని పునర్నిర్వచించే ఫీచర్ అప్గ్రేడ్లను ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. భారతదేశపు మొట్టమొదటి సెల్ఫ్-ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ ఎస్ యూ వీ గా గుర్తింపు పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఇప్పటికే లక్ష వాహనాల అమ్మకాల మైలురాయిని దాటింది. ఇది దాని వినూత్న సాంకేతికత, అసాధారణమైన ఇంధన సామర్థ్యం, శక్తివంతమైన పనితీరు, ప్రీమియం డ్రైవింగ్ అనుభవంతో హృదయాలను గెలుచుకుంటూనే ఉంది. అర్బన్ క్రూయిజర్ హైరైడర్ లో ఇప్పుడు ప్రధానంగా మెరుగైన భద్రత ఫీచర్లు జోడించబడ్డాయి. ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తూ 6 ఎయిర్బ్యాగ్లు ఇప్పుడు అన్ని వేరియంట్లలో ప్రామాణికంగా ఉన్నాయి. ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ కు ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్ జోడించబడింది. సౌకర్యం కోసం 8-వే అడ్జస్టబుల్ పవర్ డ్రైవర్ సీట్, యాంబియంట్ లైటింగ్, క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత పర్యవేక్షణను నిర్ధారిస్తూ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ డిస్ప్లే జోడించబడింది. అర్బన్ క్రూయిజర్ హైరైడర్ పరిచయం గురించి సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ ఎస్ యూ వీ సెగ్మెంట్ అభివృద్ధి చెందుతున్న కొద్దీ, తమ శ్రేణిని మెరుగు పరుస్తూనే ఉన్నామన్నారు.

# క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి..భీమ్ సేన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**అంబాజీపేట , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :** క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమేనని, ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని పుల్లేటికుర్రు, ఇరుసుమండ గ్రామ సర్పంచ్ లు జల్లి బాలరాజు,అక్కిశెట్టి నాగమణి లు అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని పుల్లేటికుర్రు సర్పంచ్ బాలరాజు ఆధ్వర్యంలో భీమ్ సేన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను జగ్గన్నతోట ప్రభల తీర్థం జరిగే ప్రాంతం సమీపంలోని ఖాళీ స్థలంలో సోమవారం ప్రారంభించారు. అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో అవిడి నీటి సంఘం వైస్ చైర్మన్ అక్కిశెట్టి ప్రసాద్,ఎంపీటీసీలు బుడితి సత్యనారాయణమ్మ, వడలి కృష్ణమూర్తి, కుసుమ వెంకటేష్, నాయకులు గిడ్డి ఆనంద్, అక్కిశెట్టి సత్యనారాయణమూర్తి, కాండ్రేగుల గోపాలకృష్ణ, అందే మూర్తి, ఆకుల సూరిబాబు,గంటి బాలయోగి,భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బధిర విద్యార్థులకు ఉచితంగా మొబైల్ ఫోన్లు అందజేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :** జిల్లావిభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహకార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరుగుతున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఆరుగురు బధిర విద్యార్థులకు రూ.15 వేలు విలువైన మొబైల్ ఫోన్లు ఉచితంగా జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్ అందజేసారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహకార సంస్థ ఇన్చార్జి ఏడీ లక్ష్మణరావు, సూపరింటెండెంట్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ వినతులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి : కలెక్టర్ సన్మోహన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నిర్ణిత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారించే లక్ష్యంతో ప్రతి సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకా నంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ,జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాస రావు, కెఎస్ఈజెడ్ ఎస్డీసీ కేవీ.రామలక్ష్మి ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూ లల ప్రజల నుంచివచ్చిన వినతులు, అర్జీలను స్వీకరిం చారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచి స్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశిం చారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్



మంజూరు వంటి అంశాలకు 478 అర్జీలు అందా యన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతుల పరిస్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టి నందునఈ అర్జీలను నాణ్యతతో సకాలంలో పరిష్కరిం చాలన్నారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారంచూపడంతో పాటు సంతృప్తి స్థాయిని పెంచేలా కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ చెరువులు తవ్వకాలపై పిర్యాదు

**కాట్రేనికోన , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :** కాట్రేనికోన మండల పరిధిలో కందికుప్ప పంచాయతీలో మిలటరీ పేటలో అక్రమ రొయ్యల చెరువులు తవ్వకాలపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో పిర్యాదు చేసారు. చెరువులు వల్ల నీరు కాలుష్యం



అయ్యి చర్మవ్యాధులు వస్తున్నాయని స్థానికులు కాశి ఆనంద్ కుమార్ అధర్వంలో పిర్యాదులో పలువురు వాపోయారు.పిర్యాదు చేసిన వారిలో పలువురు యువకులున్నారు.

# సహజ సేంద్రియ వ్యవసాయం మానవాళి మనుగడకు భరోసా : జాయింట్ కలెక్టర్ నిశాంతి

**కోనసీమ బ్యూరో , ఏప్రిల్ 07, ( ప్రభాతవార్త ) :** సహజ సేంద్రియ వ్యవసాయం తోనే భూసార సంరక్షణ, ఆరోగ్య భద్రత తో పాటుగా మానవాళి మనుగడకు భరోసా ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు వ్యవసాయ ఉద్యాన మార్కెటింగ్ రైతు సాధికారత, మున్సి పల్, స్వచ్ఛంద సంస్థలు, డ్వాక్రా మెప్మా రిసోర్స్ పర్సన్లు, రైతు బజార్ ఎస్టేట్ అధికారులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో సేంద్రీయ ఉత్పత్తుల సాగు మార్కెటింగ్ వినియో గంపై ఆమె సమీక్షించారు.పెరుగు తున్న ఆరోగ్య సమస్య లకు పరిష్కారం సహజ వ్యవ సాయ పద్ధతుల ద్వారా పంటలను పండించడమే ఏకైక మార్గమని భవిష్యత్తులో పెట్టుబడి రహిత ప్రకృతి సేంద్రియ పద్ధతి లో సాగును అవలంబించాల న్నారు. ప్రకృతి సేద్య విధానాలు ద్వారా సాగు క్షేత్రాలు చిన్న చిన్న కుటుంబాలలో టెర్రస్ గార్డెన్స్ పెంపకంపై స్వయంగా కంపోస్టును ఇంటిలోని తడి చెత్త తో తయారు చేసుకునే విధంగా ప్రోత్సహిస్తూ టెర్రస్ గార్డెన్లు పెంచడం ద్వారా ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేసే కూరగాయల



ను పండిం చుకుని ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని ఆమె ఆకాంక్షించారు. పట్టణ ప్రాంతాలలో తడి చెత్త వ్యర్థాలను కంపోస్టుగా రూపొందించుకొని ఆ కంపోస్టుతో టెర్రస్ గార్డెన్స్ పెంచుకునే గుడ్ ప్రాక్టీసెస్ అవలంబించే దిశగా రిసోర్స్ పర్సన్లు కృషి చేయాలని ఆదేశిం చారు. స్వచ్ఛంద సంస్థలు వీటి పెంపకానికి అనువైన సాంకేతికతను మెన్యూర్ తయారీ విధి విదానాల పై తగిన సహకారం అంది స్తారన్నారు.తద్వారా పట్టణాలలో వ్యర్థ పదార్థాలు తగ్గటమే కాకుండా ప్రజలకు నాణ్యమైన ప్రకృతి కూర గాయలు లభిస్తా యన్నారు. ప్రకృతి సహజ ఉత్పత్తులైన పంటలను రైతు బజార్లలో విక్రయించాలని సూచించారు. దేవాలయాలను ప్రసాదాలు ఉచిత భోజన ఏర్పాట్లలో పురుగు మందు అవశేషాలు రహిత సహజ ఉత్పత్తులను తప్పనిసరిగా వినియోగిం చాలని ఆదేశించారు. అయితే సాధారణ ఉత్పత్తుల కనీసం మద్దతు ధరల కంటే వీటిని 10 శాతం అదనంగా ధర చెల్లించి కొనుగోలు చేయా లన్నారు. ప్రజలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలన్నింటికీ సహజ వ్యవసాయమే దివ్యౌషధం అనే సందేశాన్ని విశ్వవ్యాప్తం చేయాలని సూచించారు. కంపోస్టింగ్ మరియు పంట మార్పిడి వంటి పద్ధతుల ద్వారా నేల ఆరోగ్యంగా ఉండి సేంద్రీ య పండ్లు, కూరగాయలు ధాన్యాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు వంటి అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. పోష కాలతో కూడిన ఈ ఉత్ప త్తులలో ఆరోగ్య ప్రయోజ నాలు మెండుగా ఉండ దంతోపాటు ఆరోగ్యం పర్యావరణం వంటి బహుళ ప్రయోజనాలు ఓనగూరడం తో పాటుగా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయన్నారు. ప్రభు త్వ శాఖలైన ఉద్యాన ఆత్మ, వ్యవసాయ రైతు సాధికార సంస్త ఈ ఉత్పత్తులను విరి విగా ప్రోత్సహించి మానవ శ్రేయస్సుకు దోహదపడాల న్నారు.మున్సిపల్ అధికారు లు టెర్రస్ గార్డెన్స్ యొక్క ప్రాముఖ్యత పై విస్తృతంగా అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, మార్కెటింగ్ అధికారిణి కే విశాలాక్షి, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి సత్యనారా యణ, రైతు సాధికార సంస్థ ప్రతినిధి శ్రీనివాస్,కృషివల సంస్థ ప్రతినిధి అడ్డాల గోపాల కృష్ణ, మున్సిపల్ కమిషనర్ కే వి వి ఆర్ రాజు రిసోర్స్ పర్సన్ పూర్ణిమ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps